

ఆంధ్రసచిత్రవారపత్రిక

29-6-79
75 పైసలు




ఇప్పుడు! హాయిగా సేవించండి సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ!
లిప్టన్ టాప్ స్టార్ టీ
చిక్కని కమ్మని టీ కోసం నిజంగా మీరు ఎదురు చూస్తున్నారు. అదే క్రొత్త లిప్టన్ టాప్ స్టార్. అత్యుత్తమమైన మంచి ఎగుమతి రకం డస్ట్ టీ రకాలను మేళవించి చిక్కటి కమ్మని టీ కోసం చూచే మీలాంటి వారి కోసమే యీ టీ.
నేడే లిప్టన్ టాప్ స్టార్ కావాలని అడగండి.
పూర్తిగా ఫాయిల్‌లోనే ప్యాక్ చేసారు గనుక తాజాగా, చిక్కగా, కమ్మగా మీరు కోరినట్లు వుంటుంది.
LIPTON
TOP STAR
FINEST EXPORT QUALITY DUST TEA
LIPTON
TOP STAR
FINEST EXPORT QUALITY DUST TEA
LT/CAS-1/77R TEL
సంతృప్తి నిచ్చే
స్ట్రాంగ్ టీ

"ఈగిల్ ప్రిన్సెస్ గురించి వేరే చెప్పాలా?"




"ఇది అందమైనది..."

అతిథ్యం ఇచ్చే మోహనాంగి.



"ఇది అద్వితీయమైనది..."

దుమ్మును ఏమాత్రం లోనికి పోనివ్వదు...24 గంటలకు పైగా
వేడిని ఏమాత్రం బయటికి రానివ్వదు.



"మరేమిటనుకున్నారు, ఇది ఈగిల్ వాక్యూమ్ ఫ్లాస్కు."

EAGLE
MADE IN INDIA

ఈగిల్ శ్రేణిలో 123 వేర్వేరు నమూనాలు.

CASE-118-244-TEL

వారఫలం

విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి.

29-6-1979 శుక్రవారం మొదలు 5-7-1979 గురువారం వరకు

మేషం:— సాంఘిక కార్యక్రమాలు చక్కగా జరుగుతాయి. సంఘం అధికంగా మీ సలహాలను పొందుతుంది. గృహవిస్తరణ కార్యక్రమంలో శ్రద్ధ వహిస్తారు. సుఖ ప్రస్తావన ఉంటుంది. శక్తి సామర్థ్యాలు ప్రదర్శింపబడుతాయి. స్త్రీలకు: ఆరోగ్య భాగ్యం, నూతన అవకాశాల వలన భాగ్యం సమకూరుతుంది.

వృషభం:— కార్యక్రమాలు సాఫీగా నెరవేరవు. అంతరాయాలుంటాయి. అడుగడుగునా అనుమానాలుంటాయి. స్థిరచరాస్తులు, బాగా దెబ్బతిన్నాయని ఆందోళన కలుగుతుంది. వృత్తిలో సమర్థత గణనీయమైన లాభం అంతగా చేకూరే మార్గం లేదు. స్త్రీలకు: అన్ని విషయాల్లో, అన్ని రంగాల్లో తాత్కాలికంగా లాభదాయకమైన వారం.

మిథునం:— గత రెండు వారాలుగా, సతమతం చేస్తున్న పనులు నెరవేరే సూచన ఉన్నది. ఆర్థిక స్థోమతగల వారి సహాయం లభిస్తుంది. భూగృహ వసతి విస్తరణయందు నిమగ్నులవుతారు. ప్రేమ వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు: ఉద్యోగ రీత్యా ఆదాయాభివృద్ధి, ప్రమోషనులు కొందరు ఆశించవచ్చును.

కర్కాటకం:— అధికంగా ఆలోచనానిమగ్నులై ఉంటారు. పనులు క్రమంగా నెరవేరే సూచన కనిపించడంతో, ఆనందం కలుగుతుంది. ఆర్థికలాభం చేకూరుతుందనే సంతోషం కలుగుతుంది. మిత్ర సహాయం పైవారి మన్నన లభిస్తుంది. దూర ప్రయాణం చేసే అనుకూలంకూడా కలదు. స్త్రీలకు: గృహ సంబంధంగా ఉన్న చిక్కులు తీరే సమయం. కొత్త విషయాలు తెలుసుకొని మనసు పెట్టి పని చేసి లాభం పొందగలుగుతారు.

సింహం:— ఆరోగ్య విషయంలో హెచ్చరిక. వయసు మీరిన వారు మరీ జాగరూకత వహించాలి. భూ సంపదను గూర్చి విచారం పీడిస్తూ ఉంటుంది. ఇంకా ఒక పరిష్కార మార్గం కుదరదు. ఆదాయం సామాన్యం. వృత్తిలో వెనుకాడరు. స్త్రీలకు: ఆరోగ్యం కుంటు పడే వారం. హాయి, ఆనందం, ఉత్సాహం సామాన్యం.

కన్య: వ్యాపారస్తులకు లాభదాయకం. ఉద్యోగ రీత్యా వ్యవహరించేవారికి అనుకోని రీతిగా ధన ప్రాప్తి. ఉత్సాహపూరితులుగా వ్యవహరించి, పలు విధాలా మేలు పొందుతారు. ప్రయాణానుకూలత. స్త్రీలకు: ఇరుగుపొరుగు వారి శుభ కార్యాలలో ఐక్యం, మాట చెలామణి అయ్యేవారం.

తుల:— వార ప్రథమభాగం లాభదాయకం. వ్యాపార విస్తరణ సంభవం. కంట్రాక్టరులకు, కమిషన్ వ్యాపారం చేసే వారికి అనుకూలమైన వారం. గౌరవం లభ్యమయ్యే వారం. చాల మందికి వృత్తిలో అనుకూల వార్తలు వింటారు. స్త్రీలకు: ఆరోగ్యం బాగుండదు. శుభ కార్యానుకూలతగలదు. లాభదాయకమైన వారం.

వృశ్చికం:— అనుకున్నదొకటి, జరిగేదొకటి. ఆస్థి విషయమైన ఆలోచనలు. వాగ్వాదానికి కూడా దిగే అవకాశాలున్నాయి. కాని, ఉద్రేకం తగదు. ఆరోగ్యం బాగుండదు. గురుగ్రహానుకూలత ఎంతో కాపాడుచున్నట్లు గ్రహించే అవకాశం ఉంటుంది. వ్యాపారానుకూలత ఉన్నది. స్త్రీలకు: ఆరోగ్య విషయములో శ్రద్ధ అవసరం. పుణ్య కార్యాలు యథావిధి నెరవేరుతాయి.

ధనుస్సు:— జారిపోయిన అవకాశాలు చేజిక్కుతాయి. అనవసర ప్రస్తావనలలో తల దూర్చనంత వరకు క్షేమం. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధిని సాధించుకోగలుగుతారు. గౌరవానికి లోటు లేదు. స్త్రీలకు: వినోద కాలక్షేపాల్లో పాల్గొనడం, కొందరు సభా రంగంలో ప్రకాశించడం ఈ వారం సంభవం.

మకరం:— అధికారులవలన జరుగవలసిన పనులు నెరవేరుతాయి. ఆశాభంగానికి ఆస్కారం లేదు. అనుకున్నంత లబ్ధి ఉంటుంది. అందరిలో గౌరవం లభ్యం. ఆలస్య భోజనాన్ని సూచించే వారం. స్త్రీలకు: ఉద్యోగం చేసే వారలకు చికాకులు కలుగుతాయి. లాభదాయకమైన వారంగా గుర్తిస్తారు.

కుంభం:— ఆలస్యమైనా కార్యానుకూలత కలిగిందని సంతోషిస్తారు. ఆనందదాయకమైన అనుకూల వార్తలు వింటారు. లాభసాటి బేరాలుంటాయి. వ్యాపార రీత్యా అనుకూల దినాలు. మిత్ర సహాయం, తద్వారా అనుకూలంగా పనులు సానుకూల పరచుకోవటం జరుగుతుంది. స్త్రీలకు: ధనాదాయం, ఆరోగ్యం ఆనందోత్సాహాలు సామాన్యం.

మీనం:— మంచితనం అన్ని సమయాల్లో అనుకూలంగాదు. ఉద్రేకంతో పనులు కావు. మీ కార్య కలాపాలకు అంతరాయాలొస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగంలో ప్రగతి చేకూరుతుంది. స్త్రీలకు: సర్వానుకూలమైన వారం. ఆదాయం కలదు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం: 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు:
[1938 1972]

శుక్రవారం 29 6 '79
సిద్ధార్థినామ సం. ఆషాఢ శు. పంచమి
సంపుటము 72: సంచిక 42

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ:
నటి వి. అరసి
[ఫోటో: ఎస్. ఆర్. డి. మూర్తి]

కథలు:

సీరియల్ కథలు:

వ్యాసాలు, శీర్షికలు:


never say no
to
Nova*
Nova
Enjoy
Nova
ORANGE
& LIME
*Artificially flavoured

అంతరిక్షంలో భారత 'భాస్కర'

ఆరుకోట్ల రూపాయలు ఖర్చుచేసి, భారతదేశంలో తయారుచేసిన 444 కిలోగ్రాముల బరువున్న కృత్రిమ ఉపగ్రహాన్ని జూన్ 7 సాయంకాలం నాలుగు గంటలకు, సోవియట్ యూనియన్‌లోని ఒకానొక కాస్మోడోం నుంచి అంతరిక్ష కక్ష్యలో ప్రవేశబెట్టారు. ఆరవ శతాబ్దపు భారతీయ ఖగోళ శాస్త్రవేత్త పేర "భాస్కర"ని పిలువబడుతున్న యీ కృత్రిమ ఉపగ్రహం భారతదేశం తయారుచేసి "ప్రయోగించిన" రెండవది. మొదటి కృత్రిమ ఉపగ్రహం 'ఆర్యభట' ఏప్రియల్ 19, 1975 నుంచి అంతరిక్షంలో భూప్రదక్షిణలు చేస్తూనేవున్నది.

'భాస్కర' భూమికి 557 నుంచి 512 కిలోమీటర్ల యెత్తున పరిభ్రమిస్తున్నది. 92 నిమిషాల 12 సెకనల కోసారి యిది భూమిని చుట్టివస్తున్నది. నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోట భూ సంకేత గ్రాహక రోదసీ కేంద్రానికి యిది సమాచారాన్ని చక్కగా అందజేస్తున్నది. ఆదేశాలను కూడా తీసుకోడంలో సరిగా పని చేస్తున్నది. రోదసీ శాస్త్రరంగంలో 1962 లో అడుగుపెట్టిన భారతదేశం 17 సంవత్సరాల కాలంలోనే చెప్పుకోతగ్గస్థాయిని చేరుకున్నది. మున్ముందు శ్రీహరికోట (భారతదేశపు కేప్ కెనెడీ) కృత్రిమ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుంచి మనవాళ్ళు – భూమి, దాని వాతావరణం ఉపరితల స్వభావం యిత్యాదులు తెలుసుకొనే కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించగలరని యిప్పటి తీరునుబట్టి నమ్మకంగా చెప్పవచ్చును – భారతీయ నైపుణ్యంతో సోవియట్ సాంకేతిక సహకారంతో రోదసీ రంగంలో గొప్పకోదగిన ప్రయత్నాలను చేస్తూ విజయాలను సాధిస్తున్న భారతీయ శాస్త్రవేత్తలకు దేశం నలుమూలల నుంచి జేజేలు అందుతున్నాయి.

ఉత్తరాలు

ముఖచిత్రం

1–6–79 ప్రతికపై నటి రూప ముఖచిత్రం పత్రికకే హైలైట్. ఒంపుసొంపులు బైట పెట్టే కొంతమంది నటీమణులకి కనువిప్పు కలిగించే విధంగా వున్నది. ఇకనుంచి ఇలాంటివే 'పీ[మా]' ఆంధ్ర సచిత్రవార పత్రికలో వేస్తారని ఆశిస్తాను.

దడ్డ నాగేశ్వరరావు మాచర్ల జ్యోతి, బొంబాయి

* * *

8.6.79 నాడు ప్రభ ముఖచిత్రంలో వెలువడిన ఆంధ్రసచిత్రవారపత్రిక చూడముచ్చటగా వున్నది. రాగరేఖలు సీరియల్ చాలా ఇంట్రెస్టుగా సాగుతుంది. ఆర్. నరసింహాచారి, కోస్గి

* * *

8.6.79 తేది వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రం ప్రభ అత్యంత ఆకర్షణీయంగా వుండి మమ్మల్ని ఆనందపరచింది.

ఇది ఒకపాంథశాల సీరియల్ చాలా బాగుంది.

మాదవపెద్దిగారి రాగరేఖలు సీరియల్ కూడా మంచిపట్టులో వుంది.

ఎ. శ్రీనివాసులురెడ్డి, బి. రవికుమార్ రెడ్డి
గుంటూరు

8.6.79న విడుదలైన పత్రికయొక్క ప్రభ ముఖచిత్రము సుందర రమణీయముగా వున్నది. పులికగాతురు చాలా బాగుంది. ఇకపోతే సీరియల్స్ రాగరేఖలు ఇదిఒకపాంథశాల రెండూ రెండే. సీరియల్స్ చాల రసపట్టులో ఉన్నాయి.

కె. మాధురీ శేషు. తెనాలి.

* * *

15–6–79 ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖచిత్రం చూడ ముచ్చటగాలేదు. రాజహంసలు చాలా బాగుంది. సీరియల్ కథలలో రాగరేఖలు, ఇది ఒక పాంథశాల చాలా బాగున్నాయి. తరువాత సంచికకోసం ఎదురు చూస్తున్నాము.

నడపల్లి వేణుగోపాలరావు విడదవోలు

* * *

15–6–79 పత్రికలో కలర్‌లో ప్రింటయిన రాజహంసలు కథ చాలా బాగుంది. మిగిలిన రెండు కథలూ బాగానే వున్నాయి.

సినిమా విశేషాలు ఈ వారం మాకు తృప్తి నివ్వలేదు. న్యూస్ చాలా తక్కువగావుంది.

డబ్బీరు ఉదయకుమార్, అశోక్, కె. ప్రమీలా, డి. భవాని కుర్నూలు రోడ్

(50 వ పేజీ చూడండి)

(గత సంచిక తరువాయి)

ఆరోజు తమ్ముడితో కబుర్లు చెప్తూనే నిద్రలో కూరుకుపోయిన వైదేహి – అక్కడే పడుకుని నిద్రపోయింది. అరుణ్ అక్క చెప్తున్న మాటలు వింటూనే శిల్ప గురించి ఆలోచిస్తూ పడుకున్నాడు వైదేహి నిద్రపోయినా అరుణ్ ఆలోచనలతో నిద్ర పోలేదు. అతడికా సమయంలో హఠాత్తుగా శిల్పని చూడాలనిపించింది! ఇంకానయం! ఇదేం ఆలోచనా? ఇప్పుడా అమ్మాయి గదిలోకి వెళ్తే ఇంకేమయినా వుందా? అది అనేకమైన అపోహలకి దారి తీయవచ్చు. అదీగాక అక్కడ– ఆ గదిలో అర్చన కూడా పడుకొని వుంది.

శిల్ప తన గురించి ఏమనుకుంటుంది? ఒకవేళ ఈ గోలలో అక్క లేచినా ప్రమాదమే! అక్క తనతో పెళ్లి కబుర్లన్నీ చెప్తూ వుంది తను కొన్న సామానంతా చూపించింది. ఆవిడ ఉత్సాహం చూస్తూ వుంటే శిల్ప మాటలు గుర్తుకొచ్చాయి.

నిజమే శిల్ప చెప్పింది. 'నిజం తెలిస్తే ఈవిడ తట్టుకోగలదా?' అనిపిస్తోంది తనకే. కానీ తనకేమో ఎక్కువ లీవ్ లేదు. తను తొందరగా వెళ్ళిపోవాలి. వెళ్ళే ముందు అక్కతో చెప్పి... శిల్ప బాబాయితో గూడా మాట్లాడి అన్నీ సెటిల్ చేసుకునే వెళ్ళాలి.

కాసేపు ఆలోచనలు చాలించి ఏదన్నా పుస్తకం చదువుదామని లేచాడు. లైటు వేస్తే అక్కకి నిద్రాభంగమవుతుందేమో? ఇప్పుడు మెలకువ వచ్చిందంటే మళ్ళీ పెళ్ళి కబుర్లు మొదలుపెడుతుంది!

చప్పుడు చెయ్యకుండా వరండాలోకి వచ్చాడు. లైటు వేదామని చెయ్యెత్తబోయాడు అప్పుడు చూశాడు శిల్పని! కుర్చీలో కూర్చునివున్నది శిల్ప, అని గుర్తించగానే అతడి కానంద మేసింది! తనూ ఇంకో కుర్చీ జరుపుకుని కూర్చున్నాడు.

"ఇక్కడ కూర్చున్నారేం? నిద్ర పట్టలేదా?" తెలుగులో అడిగాడు నెమ్మదిగా.

శిల్పకి కూడా సంతోషమేసింది. తను అనుకున్నది అతడికి చెప్పొచ్చుగదా అని!

'అవును' అన్నది మెల్లిగా. అరుణ్‌కి శిల్పనట్లా చూస్తుంటే ఏవేవో ఊహలు కలిగాయి. ఏన్నో మాట్లాడాలనిపించింది. కానీ ఏమీ మాట్లాడలేక పోయాడు.

సీరియల్



రాగరేఖలు

మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్

“నేను మీతో ఒక సంగతి చెప్పాలి” అంది శిల్ప.

సంభాషణ ఆమె ప్రారంభించే సరికి అతడికి ఉత్సాహం వచ్చింది. “ఏమిటది?” అడిగాడు ముందుకి వంగి.

“నేను రేపు హైద్రాబాద్ వెళి పోతాను. మీరు... మీరు... ఇంట్లో... ఆ తరువాత చెప్పండి!” అన్నది గబగబా. అది చెప్పేశాక ఆమె గుండెలు తేలికయ్యాయి.

“సరే అట్లాగే మీ ఇష్టం. కానీ... మీరెళ్ళిపోతారంటే నాకు ఏదోగా వుంది.” వన్నాడు.

“... ... ...”

“ఆల్ రైట్! మీ అడ్రసివ్వండి నేను మా అక్కా వాళ్ళతో మాట్లాడి ఆ తరువాత హైద్రాబాద్ వచ్చి మీ బాబాయి గారితో మాట్లాడతాను...”

తలుపూసి తనగదిలోకివెళ్ళి టేబిల్లైటు వేసి— ఒక కాగితం మీద అడ్రసు రాసి తెచ్చి యిచ్చింది.

కాగితం అందుకుంటూ ఆమె రెండు చేతులూ పట్టుకుని “శిల్పా...” అన్నాడు ఆర్తిగా అరుణ్! ఒక్క క్షణం అచేతన అయిన శిల్ప తేరుకుని—

“ప్లీజ్... ఎవరన్నా లేచి వస్తే... బావుండదు...” అంది! విడిపించుకుని గబగబా వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళిన దిక్కే చూస్తూ నిట్టూర్చాడు అరుణ్. ఆ తరువాత లైటువేసి పుస్తకం చదువుతూ వుండిపోయాడు.

* * *

ఆ రోజు పొద్దున మామూలుగానే బ్యాంక్‌కి వెళ్ళింది శిల్ప. సాయంత్రం వచ్చేసేముందు మేనేజర్ గదిలోకి వెళ్ళింది. తనకి ఒక వారం లీవు కావాలని అడిగింది.

ఆయన “ట్రెయినింగ్ పీరియడ్‌లో లీవు ఇవ్వరు సామాన్యంగా. కానీ నీది ‘స్పెషల్ కేస్’గా భావిస్తూ ఇస్తున్నాను” అంటూ, “ఇంకో పదిహేను ఇరవై రోజుల్లో నీ ట్రెయినింగ్ పీరియడ్ పూర్తవుతుంది. నీకు వేరే వూళ్ళో పోస్టింగ్ వెయ్యాలని చూస్తున్నాం. నీకు ఏ వూరయితే వీలుగా వుంటుంది?” అనడిగాడు.

దానికి శిల్ప — “నాకు హైద్రాబాద్ బ్రాంచ్‌లో అయితే వీలుగా వుంటుంది. మాకు కొన్ని కుటుంబ సమస్యలు వున్నాయండీ! నేను ఇంకో వూళ్ళో వుండి వుద్యోగం చెయ్యలేను. ఏ మాత్రం వీలున్నా నాకు హైద్రాబాద్ బ్రాంచ్‌లో వచ్చేటట్లుగా చూడండి ప్లీజ్” అంది! “అట్లాగేనమ్మా ప్రయత్నిస్తాను. నిన్ను హైద్రాబాద్ బ్రాంచ్‌కి వెయ్యడానికి రికమెండ్ చేస్తాను”

“థాంక్యూ సర్! థాంక్యూ వెరీమచ్...” అంటూ బయటికి వచ్చేసింది శిల్ప.

ఇంటికి రాంగానే అర్చన ఎదురువచ్చింది. ఆమె ప్రఫుల్ల వదనంతో వుంది! అమాంతం శిల్పని కౌగిలించుకుంది.

“థాంక్స్ అక్కా- థాంక్స్ వెరీమచ్. నువ్వు నాకు చాలా సహాయం చేశావు సో నైస్ ఆఫ్ యూ. మామయ్య నాకంతా

స్తాడు" అంది గదిలోకి వెళ్ళాక అర్చన.

ఉలిక్కి పడింది శిల్ప.

ఏం చెప్పి వుంటాడు, అరుణ్ ?

'తను' సంగతి కూడా చెప్పివుంటాడా? పరిశీలనగా అర్చన ముఖంవంక చూసింది శిల్ప.

అర్చన ముఖంలో వికతాళి లేదు..

అర్చన కళ్ళు కొంటెగా నవ్వడం లేదు. ఆ కళ్ళల్లో కృతజ్ఞత ఆ మొహంలో నిష్కల్మషమైన నవ్వు—! తన విషయం, అరుణ్ విషయం తెలిసినట్టు లేదు. తెలిస్తే అట్లా నవ్వగలదా ?

కళ్ళల్లో ఆ కృతజ్ఞత వుంటుందా ? ఏం ఏందుకుండదు ? ఆమె ఏట్లాగూ అరుణ్‌ని పెళ్ళాడబోవడం లేదు. ఇంకెందు కుంటుంది ఈర్ష్య ? ఇంకెందుకు సహించ లేదు ? అంతా తన భ్రమ! అర్చన తమ విషయం విని సంతోషిస్తుంది. అసలు సంతోషించే వాళ్ళల్లో ఆమె మొదటిది అనవచ్చు. ఆమె హృదయం అమృతం, ఆమెతో స్నేహం ఎంత తియ్యనిది? ఇంక ఈ అర్చనని విడిచి వెళ్ళాలి. తమ విషయం తెలిసిన కొన్నాళ్ళ వరకూ అర్చన తల్లి దండ్రులు అర్చనని తనతో కలవనీయరు. ఉత్తరాలు కూడా రాయనీయకపోవచ్చు.

"అర్చనని మళ్ళీ కలుసుకోలేను" అనుకుంటేనే బాధగా వుంది శిల్పకి. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కళ్ళనీళ్ళు చూసి కంగారు పడింది అర్చన.

"అక్కా ?" అంది ఆదుర్దాగా.

"అర్చూ" అంటూ ఆమెని గాఢంగా హృదయానికి హత్తుకుంది శిల్ప.

"నేను రేపు వూరు వెళ్తున్నాను అర్చూ!" అంది శిల్ప కొంచెంసేపయ్యాక.

"ఏం బాబాయిని చూడాలనా ?"

"అవును. వారం రోజులు సెలవు పెట్టాను. ఆ తరువాత నా ట్రెయినింగ్ పీరియడ్ అయిపోతుంది. నన్ను బహుశా— హైదరాబాద్ కే వేస్తారు" అంది నెమ్మదిగా.

"ఏం ఏందుకు లీవు పెట్టావు ? అప్పుడే మేమంటే విసుగేసిందా? ఈ వారం రోజులూ పోనీ— ఇక్కడే వుండి ఆ తరువాత వూరు పోవచ్చులే..."

"లేదు అర్చూ! బాబాయికి ఆరోగ్యం సరిగా లేదుట. అదీగాక చాలా లోన్లీగా ఫీలవుతున్నారు. నేనింక బాబాయిని వదిలి వుండదల్చుకోలేదు."

"పెళ్ళయితే వదిలి వుండవా ఏం ?" నవ్వింది.

"ఉహూ! బాబాయ్ — మాతోనే వుంటారు." తనూ నవ్వింది శిల్ప.

'అర్చనతో విషయం చెప్తేనో...' అను కుంది. కానీ- తను చెప్పడం కంటే అరుణ్ చెప్పడమే మంచిదేమో ననిపించింది మళ్ళీ.

ఆ తరువాత నవ్వుతూనే మాట్లాడు కున్నా ఇద్దరి ముఖాల్లోనూ దిగులు గూడు కట్టుంది. మనసులు బరువుగా వున్నాయి!

జరిగినకథ 5 : శిల్పకి బెంగుళూరు లోని కెనరా బాంక్‌లో ఉద్యోగం రాగా, కృష్ణ అక్కడ చేర్పించటానికి వెళ్తుంటే రైలుకోసం పరుగెడుతున్న చిత్రను చూచి అతని మనస్సు గతంలోకి పరుగెడు తుంది. తల్లి ప్రసవ వేదనతో మరణిం చగా, తన తండ్రి అయిన వెంకట్రావ్‌ను చిత్ర ద్వేషించటం కృష్ణకు చిత్రంగా తోస్తుంది. అవివాహితుడైన తనతో శిల్ప ఉంటున్న కారణంగా ఆమెకు వివాహం జరగదేమోనని బాధపడ్తాడు కృష్ణ. అరుణ్‌తో అర్చనకి పెళ్ళి నిశ్చయమయిం దని శిల్పకి చెప్తుంది వైదేహి. అర్చనని పెళ్ళి చేసుకోవటం అరుణ్‌కి గాని, అరుణ్‌ని పెళ్ళి చేసుకోవటం అర్చనకి కాని యిష్టముండదు. అరుణ్, శిల్ప ఒకరి నొకరు ప్రేమించుకుంటారు.

వైదేహితో సరిగా మాట్లాడ లేక పోయింది శిల్ప. ఆ రాత్రల్లా అర్చన శిల్పల కబుర్లకి అంతులేదు. తాము కలిసి గడిపిన రోజులన్నీ నెమరు వేసుకున్నారు.

అందరి దగ్గిరా సెలవు తీసుకుని ప్రయాణ మయింది శిల్ప.

శిల్ప వెళ్ళిపోతుంటే ఇంటిల్లిపాదీ బాధ పడ్డారు. వదల్లేకపోయారు.

ఆరోజు భోజనం వాళ్ళింట్లోనే. విస్తృతోపచారాలు చేశారు. విందు భోజనమే! శిల్పకి ఏదో తప్పు చేస్తున్న భావన కలుగు తోంది. ఇబ్బందిగా ఫీలవుతోంది. అన్నం సరిగా తినలేకపోయింది.

"శిల్పా కనీసం నువ్వు, అర్చన పెళ్ళి వరకన్నా వుంటే బావుండేది." పదే పదే వైదేహి అంటున్న ఈ మాట శిల్ప గుండెల్లో శూలంలా పొడుచుకుంటోంది.

"అదేంటమ్మా అన్నం కూడా సరిగ్గా తినడంలేదు." ఈ ఆప్యాయత భరించలేక పోతోంది. బొట్టుపెట్టి చీర, జాకెట్ గుడ్డా పెట్టింది వైదేహి శిల్పకి.

"మా ఇంట్లో పిల్లలా గా కలిసి పోయావు. నిన్ను మేము ఎక్కడున్నా తల్చు కుంటాము. బెంగుళూరు వచ్చినప్పుడల్లా మా ఇంట్లోనే వుండాలి! నువ్వులేకపోతే ఇంక మాకేమీ తోచదు. మా అర్చన సంగతి చెప్పక్కర్లేదు..." అంటూనే కన్నీళ్ళు పెట్టుకుందామె.

"ఆంటీ..." తెలియని బాధతో శిల్పకి కన్నీళ్ళు వచ్చాయి.

వంగి ఆ దంపతులిద్దరికీ నమస్కారం చేసింది. "నేను మిమ్మల్ని ఆజన్మాంతం గుర్తుంచుకుంటాను. మీకెప్పుడూ కృతజ్ఞు రాలినై వుంటాను. అమ్మా, నాన్నా లేని నాకు, మిమ్మల్ని చూస్తుంటే మా అమ్మా నాన్నా ఇట్లాగే వుండే వారేమోననిపించేది. నా బెంగుళూరి స్టే—ఒక తీయని జ్ఞాపకం. నావలన ఎప్పుడైనా మీ మనసుకి బాధ కలిగితే, దయచేసి, దయచేసి, నన్ను ... క్షమించండి..." ఆపైన మాట్లాడలేక పోయింది.

కన్నీళ్ళు జలజలా రాలాయి. "ఊరు కోమ్మా...నీవల్ల మాకేం బాధ కలిగింది ? పిచ్చిపిల్లా" దగ్గరికి తీసుకుంది వైదేహి శిల్పని ఆప్యాయంగా, తన కొంగుతో కన్నీరు వత్తింది.

12

వంట్లో బాగాలేదని ఏక్షణాన చెప్పిందో కాని, నిజంగానే కృష్ణకి వంట్లో బాగా లేదు.

శిల్ప వచ్చేటప్పటికి పడుకుని వున్నాడు. "బాబాయ్..." అంటూ సంతోషంగా వచ్చిన శిల్ప కృష్ణని చూసి దిగాలు పడి పోయింది. "ఏమిటి బాబాయ్ ఎప్పట్నించీ జ్వరం ?" అడిగింది అతడి వళ్ళు పట్టు కుని చూస్తూ. "నిన్నటినించే లేమ్మా. పెద్ద ఏమ్మీ లేదులే... కంగారుపడకు. ను వ్వెళ్ళి — కాళ్ళూ — చేతులూ కడుక్కొని కాఫీ తాగు" అన్నాడు లేచి కూర్చుంటూ!

కాళ్ళూ చేతులూ కడుక్కుని కాఫీ

రా గ రే ఖ లు

తనకూ, కృష్ణకీ కూడా తెచ్చింది. కృష్ణ ఎదురుగా కూర్చుని కబుర్లు చెప్ప సాగింది.

శిల్పలో కొత్త ఉత్సాహం కనబడుతోంది కృష్ణకి. బెంగుళూరులో ఉన్నంతసేపూ బందిఖానాలో వున్నట్టు నలిగిపోయిన మనసు— ఇక్కడికి రాగానే పురి విప్పి నెమలిలాగా స్వేచ్ఛగా ఆనంద నాట్యమాడుతోంది!

ప్రేమలో వున్న మహత్యం అదేనేమో! మనసు పదే పదే అరుణ్ వైపు పరుగు తీస్తోంది. అతడి మధురమైన మాటలే గుర్తొస్తున్నాయి! ఆశ్చర్యంగా వుంది శిల్పకి! ప్రేమించబడడం ఎంత హాయిని ప్రసాదిస్తుంది? అదొక వరం! బాబాయికి చెప్పాలి. ఎట్లా చెప్పడం? అరుణ్ వచ్చేలోగా చెప్పాలి. అనుకుందామె.

* * *

రెండు రోజులు గడిచాక నార్మల్‌కి వచ్చింది జ్వరం కృష్ణకి. శిల్ప హాయిగా నిట్టూర్చింది.

ఈ రెండు రోజులూ కృష్ణని కంటికి రెప్పలాగా చూసుకుంది. తను రావడం మంచిదైంది అనుకుంది.

"లేకపోతే తనకంటూ ఒత్తరంలో కూడా వంట్లో బాగుండలేదని తెలియపరిచేవాడు కాదు బాబాయి."

వేళకి మందులు, హార్లిక్సూ, బోర్నవిటా, కాఫీ, పళ్ళరసం, సాలూ, మార్చి మార్చి ఇస్తూ, కబుర్లు చెబుతూ నవ్విస్తూ జ్వరం వున్నా లేనట్టే ఫీలయ్యేలా చేసింది కృష్ణకి.

శిల్ప ఇచ్చినవి తీసుకుంటూ, కబుర్లు వింటూ, నవ్వుతూ వున్న కృష్ణకి అసలు తనకు జ్వరం వచ్చినట్టు గుర్తు కూడా వుండేది కాదు!

జ్వరం పూర్తిగా నార్మల్‌కి వచ్చి — నిల్చాక 'పథ్యం' పెట్టింది శిల్ప.

కారప్పొడీ, చారూ, చింతకాయ పచ్చడీ వేసి అన్నం పెట్టింది.

"అబ్బ అమృతం లాగా వుందమ్మా ... ఇన్నాళ్ళూ ఏంతిన్నానో ... ఎట్లా తిన్నానో అనిపిస్తోంది" ఆప్యాయంగా తింటూ అన్నాడు కృష్ణ.

"ఇంక నువ్వొచ్చేశావుగా, నాకేంలోటు?" అన్నాడు!

నవ్వింది శిల్ప.

ఆరోజు సాయంత్రం — పల్లగా వీకి గార్డెన్‌లో కూర్చున్నారు కృష్ణ. శిల్ప కూడా వచ్చి కూర్చుంది. ఆ మాటా — ఈ మాటా అయ్యాక నెమ్మదిగా "బాబాయ్ మీకో విషయం చెప్పాలి." అంది శిల్ప.

"చెప్పమ్మా..." అన్నాడు కృష్ణ అనాలోచితంగా.

"నేను... నేను..." ఎట్లా మొదలు పెట్టాలో తెలియక ఆగిపోయింది శిల్ప.

"ఏమిటమ్మా...?" అన్నాడు ఆమె ఎర్రబడ్డ ముఖం వంక ఆశ్చర్యంగా చూస్తూ కృష్ణ.

"మీకు అర్చన తెలుసుగా బాబాయ్. బెంగుళూరులో నేనున్న ఇంటివాళ్ళమ్మాయి. ఆ అమ్మాయికి వాళ్ళ మామయ్యతో పెళ్ళి నిశ్చయమైంది ముందు... కానీ ఆ తరువాత... ఆ పెళ్ళి... అర్చనకీ... వాళ్ళ మామయ్యకీ కూడా ఇష్టంలేక పోయింది. ఆ సంగతి ఇంట్లో చెప్పలేని అర్చన ముందు నాతో చెప్పింది. అంతలో వాళ్ళ మామయ్య కూడా వూర్నుంచి వచ్చాడు. ఆ తరువాత... ఆ తరువాత..." అని మొదలు పెట్టి తల ఎత్తకుండానే అంతా చెప్పేసింది శిల్ప.

అరుణ్ తనతో మాట్లాడిన మాటలన్నీ తు. చ. తప్పకుండా చెప్పేసింది.

అంతా చెప్పాక... "మీరేమంటారు బాబాయ్? ఇందులో నా తప్పు ఏమన్నా వుందా? నేను చేసింది అన్యాయమా? మీరు చెప్పండి. అరుణ్ నన్ను పెళ్ళి చేసుకుంటానన్నాడు. నేను... నేను ఆమ్మనిస్తే అడగాలన్నాను... ఇప్పుడు మీరేం చెబితే అదే చేస్తాను" అంది శిల్ప.

అంతా విన్నాడు కృష్ణ.

ఆ తరువాత పరిశీలనగా శిల్ప ముఖం వంక చూశాడు.

శిల్ప కళ్ళల్లో కొత్త కాంతులున్నాయి. ముఖంలోకి కొత్త కళ వచ్చింది. అరుణ్ గురించి మాట్లాడుతున్నప్పుడు సిగ్గులు దోబూచులాడుతున్నాయి. అరుణ్‌ని శిల్ప ప్రేమిస్తోంది! ఆమె మనసు రాగరంజితమైంది. ఆమె హృదయాన రాగరేఖలు ఉదయించాయి. తెలుసుకున్నాడు కృష్ణ.

"నువ్వు చేసిన దాంట్లో తప్పేమీ లేదమ్మా - అరుణ్ వస్తాడంటున్నావుగా? నేను మాట్లాడతానులే... నీ మనసు నాకర్థమయింది తల్లీ" ఆప్యాయంగా శిల్ప తల మీద చెయ్యేశాడు.


"బాబాయ్" అంది అర్ధ్రంగా శిల్ప. ఆమె కళ్ళల్లోకి నీళ్ళు వచ్చాయి.


"నీ తప్పు లేదని" కృష్ణ అవడంతో ఆమెకి చాలా సంతోషం వేసింది.

"తల్లీ ఒక్కమాట చెప్పు — అరుణ్ అంటే నీకు మనస్ఫూర్తిగా ఇష్టమేనా?"

మాట్లాడలేదు శిల్ప.

"చెప్పమ్మా... అరుణ్ అడిగాడని కాదుగా. నీక్కూడా ఇష్టమేగా?..."





ధర్మపథం

బులుసు వెంకట రమణయ్య

అపత్యత - అనపత్యత

అపత్యత బిడ్డలు ఉండడం. అనపత్యత సంతానం లేకపోవడం. జనుల్లో కొందరికి సంతానం కలగదు. కొందరికి బిడ్డలు అధికంగా వుంటారు. అయితే — రెండు తెగలవారికీ మనశ్శాంతి ఉండదు. బిడ్డలు లేనివారు సంతానం కలగలేదని పరితపిస్తూ ఉంటారు. బిడ్డలు ఉన్నవారు — వారి పోషణ, విద్య, ఆరోగ్యం మున్నగు వాటిని గురించి ఆందోళన పడుతూ ఉండడంవల్ల వారికీ మనశ్శాంతి ఉండదు. ఇద్దరికీ వైరాగ్యం కలుగుతుంది. దీన్ని గురించిన పురాణగాథ ఒకటి ఉన్నది.

పూర్వం ఖనిత్రుడనే రాజుండేవాడు. అతనికి సంతానం లేదు. పుత్రుని కోసం అతడు పితురులను గూర్చి యాగం చెయ్యదలచుకున్నాడు. అతడు మేలైన మాంసం కోసం అడవికి వేటకు పోయాడు. ఒక లేడి కనబడింది. దానిని వెంట తరమగా అదే అతనికి ఎదురుగా వచ్చి తన్ను చంపమని కోరింది. రాజాశ్చర్యపడి వైరాగ్యానికి కారణం అడిగాడు. అది "నాకు పుత్రులు లేరు. అపుత్రుని జన్మ దుర్భరమైనది. దుర్భరంగా జీవించడంకంటే చావు మేలు. చావుతో వేదన తీరుతుంది" అన్నది.

ఇంతలో మరొక జింక అక్కడికి వచ్చి "దీన్ని చంపకు. నన్నే చంపు. నాకు చాలామంది పుత్రులు, పుత్రికలు ఉన్నారు. వాళ్ళు ఏమి బాధ పడినా అది నా బాధ. వాళ్ళు నా శరీరాలేకదా! వాళ్ళు మేతకు వెళ్తే తిరిగి వచ్చేదాకా బెంగ. ఏ పులో, సింహమో చంపుతుందని. ఆరోగ్యం సరిగా లేక మేత మెయ్యలేకపోతే బాధ. ప్రొద్దున అడవిలోకి పోతే సాయంత్రం నివాసం చేరుకునేదాకా ఆందోళన. రాత్రంతా, ఏ క్రూరమృగమయినా వాటిపై పడుతుందేమో అని దిగులు. ఇలా రాత్రింబగళ్ళు నా జీవితం వేదనతోనే గడుస్తున్నది. పుత్రులు లేకపోతే ఒక్క శరీరానికే బాధ. సంతాన వంతుల బాధలు ఎన్ని శరీరాలకో ? ఈ జీవితాన్ని భరించలేకున్నాను. మరణం వస్తే బాధలు తీరిపోతాయి. ఆత్మహత్య చేసుకుంటే నరకం తప్పదు. నీ యాగానికి నా మాంసం ఉపయోగపడితే నాకు ఉత్తమ గతి కలుగుతుంది. నన్ను చంపి నీ కోరిక నెరవేర్చుకో. మరొక సంగతి సంతానం లేని యీ లేడిని చంపితే, సంతానం కోరిన నీకు దీనిమాంసం వల్ల ప్రయోజనం ఉండదు. నన్ను చంపడమే నీకు ఉత్తమం" అని చెప్పింది.

మొదటి జింక సంతానవంతులదృష్టవంతులనీ, సంతతి లేనివారు నిర్భాగ్యులనీ, నిర్భాగ్యుల జీవితం అంతముందించడమే నీ, తన్నే చంపవలెననీ కోరింది.

రాజు ఆశ్చర్యపడి—ఆ రెండింటిలోనూ దేనినీ చంపక, తపస్సు వల్లనే తన కోరిక తీర్చుకోదలచాడు.

సంతానం ఉన్నవారికి గాని, లేనివారికి గాని మనోవేదనకు కారణం ఏమిటి? అని బాగా ఆలోచిస్తే తీరని మమత్వమే అని తెలియక మానదు.

మానవులై పుట్టినవారికి—మానవులకే కాదు, ప్రతి ప్రాణికిని మమత్వం ఉండక తప్పదు. అయినా, ఆత్మ పరిశీలన చేసుకుని కొంత మమత్వం తగ్గించుకుంటే కొంత వరకయినా మనోవేదనను తగ్గించుకొని, కొంత మనశ్శాంతిని పొందడానికి వీలుంటుంది. అనపత్యతనుగాని, అపత్యతనుగాని వేదనాకారణంగా తీసుకోకూడదు.

రాగరేఖలు

13

ఆమె నోటివెంట వినాలనే అన్నాను కృష్ణా.

తల వంచుకునే తల వూపింది శిల్ప.

"సిగ్గెందుకు తల్లీ! రాగరేఖలు ఎప్పుడు ఎట్లా ఉదయిస్తాయో మనకే తెలియదు. తెలుసుకున్నాక ఆశ్చర్యపోతాం. గాఢమాత్రంగా ఉదయించిన ఆ రాగమనే వెలుగు హృదయమంతా నింపుకుని జీవితాన్ని వెన్నెలమయం చేసుకోగలగడమే మన అదృష్టం. ఆ అదృష్టమే గనక కలుగుతే ఇంక మనకేం కావాలి తల్లీ?" అంటున్న కృష్ణకి చప్పున చిత్ర గుర్తుకి వచ్చింది. గతంలోకి వెళ్ళిపోయింది అతడి మనసు.

శిల్ప ఆశ్చర్యంగా చూస్తుండిపోయింది.

ఒకరోజు చిత్రని అడిగాడు కృష్ణ.

"చిత్రా...నేనంటే నీ అభిప్రాయం ఏమిటని?" అని.

"అంటే?..." చిరునవ్వులొల్కిస్తూ అంది చిత్ర.

"అదేనా?... ఈ చిత్రాదేవికి వల్లభుడుగా... ఈ దీనుడు తగుతాడా... అని!"

ఆశ్చర్యంగా చూసింది చిత్ర.

అంతలో నేసుకున్న తల అల్లుకుండా వదిలేసింది బన్ని. రోజు రోజుకీ వింత అందంతో కనబడుతోంది చిత్ర కృష్ణ కళ్ళకి.

"అవును—చిత్రా— నీకు ఇష్టమైతే... నిన్ను నేను పెళ్ళిచేసుకోవాలను కుంటున్నాను ముందు నిన్నడిగి... ఆ తరువాత మీ నాన్నగారితో మాట్లాడుదామని..."

కృష్ణ మాటలు పూర్తి గాకుండానే చిత్ర మాయమైంది అక్కడినుంచి !


ఆ సాయంత్రం వెంకట్రావు గారింటికి వెళ్ళాడు కృష్ణ.

విషయం విన్న రావుగారు ఆనందంతో ఉబ్బి—తబ్బిబ్బయిపోయారు.

"నిజంగా ... ... కంత



NEW!
NON-SOGGY
BLUE DETERGENT CAKE
AVIX
WASHES DIRT OUT, PUTS WHITENESS IN
ఎవిక్స్
మురికిని లాగి పారేస్తుంది.
అదనంగా తెల్లదనాన్ని అందిస్తుంది
ఎవిక్స్ బట్టలకు తెల్లదనాన్ని, తళతళను
కలిగించేందుకు సరిక్రొత్త మార్గం.
ఎవిక్స్‌తో మురికి వదిలి పోతుంది.
ఎవిక్స్ లో తెల్లదనాన్ని అందజేసే శక్తి
వంతమైన పదార్థం ఉంది. అది మీ
బట్టలకు ఇంతకు ముందెన్నడూ లేనంత
తెల్లదనాన్ని, తళతళను సమకూరుస్తుంది.
ఎవిక్స్ ప్రత్యేకంగా సూత్రీకరింపబడింది.
ఇది ముద్దగా కాదు, గరుకుగా అయిపోదు.
ఎవిక్స్ ఒకే ముక్కలా ఉంటుంది గనక
పూర్తిగా అరిగిపోయేదాకా వాడేవీలు.
ఎవిక్స్‌తో మీరు ఎక్కువ బట్టలను ఉతికే
సదుపాయం. పొదుపుచేసే అనువు. నిజానికి
డిటర్జెంట్ సబ్బు బిళ్ళలు అలా ఉండాలనేగా
మీరు కోరుకునేది — అందుకే నేడే కొనండి.
ముద్దగా అయిపోని
ఎవిక్స్
నీలిరంగు డిటర్జెంట్ కేక్
చాలాకాలం ఆటీవచ్చేది
CHAITRA-G-97 TEL



రా గ రే ఖ లు

అదృష్టమా? ఎన్నాళ్ళనించో నా మనసులో మెదులుతూనే వుంది విషయం. కానీ అడగడానికి సాహసించ లేకపోయాను. దాన్ని నువ్వు బాగా అర్థం చేసుకున్నావు. నీ చేతిలో గనక దాన్ని పెడితినా ... నాకు విశ్రాంతి... ఇంక! అదీ సుఖపడుతుంది..." అంటూ మాట్లాడుతున్న ఆయన్ని ఆపి —

"మరి నాకు నా అన్న వాళ్ళెవరూ లేరు. నేను ఏకాకిని. నాకున్న ఆస్తి-పాస్తులు..." అన్నాడు కృష్ణ.

"అవన్నీ మా కనవసరం నాయనా — నీ మనసు వెన్న - అదీ మాకు ముఖ్యం — పెళ్ళవుతే మేమంతా నీ వాళ్ళమే గదా ?... ఇంకేం ఆలోచించడానికి లేదు ... నాకు! త్వరలోనే ముహూర్తం గూడా పెట్టుకుందాం."

"ఒకసారి మీ అమ్మాయినిగూడా...అడిగి చూస్తారా...?" అన్నాడు కృష్ణ.

"ఇంకా నీకు సందేహమెందుకు బాబూ? అమ్మాయికి నువ్వంటే వున్న అభిప్రాయం నువ్వెరగనిదా?"

"అయినా అడగడం మంచిదేమో? నేను లేనప్పుడు అడిగి చూడండి..."

లేచి వచ్చేశాడు కృష్ణ.

ఆ మర్నాడు వెంకట్రావుగారు స్వయంగా కృష్ణ ఇంటికి వచ్చారు.

"అమ్మాయికి మనస్ఫూర్తిగా ఇష్టమే బాబూ. దానికి నీలాంటి భర్త లభించడం నిజంగా పూర్వజన్మ సుకృతమే. రేపు మంచి రోజు. సిద్ధాంతిగారితో సంప్రదించి ముహూర్తం పెట్టిద్దాం..." అన్నారు.

కృష్ణ హాయిగా నిట్టూర్చాడు. తన జీవితంలో మధురమైన మార్పు రాబోతోంది. భవిష్యత్తు పూలరథంలా కనబడుతోంది. చిత్రతో కలిసి తను గడపబోయే జీవితాన్ని గూర్చి సౌందర్య సౌధాలు నిర్మించుకుంటున్నాడు.

ఆ తరువాతి రోజే కృష్ణ మామగారితో వెళ్ళి, సిద్ధాంతిగారిని కలిసి అన్నివిషయాలూ విపులంగా చర్చించి వచ్చాడు.

మరో మూడు నెలలు గడిచాక ముహూర్తం మంచిది వుందన్నారు సిద్ధాంతిగారు.

దానినే నిర్ణయించారు.

ఇద్దరి జాతకాలకీ ఆ ముహూర్తం చాలా బాగా కుదిరిందన్నారు.

మూడు నెలలు ఇంతలో గడుస్తాయి అనుకున్నారు చిత్ర, కృష్ణ కూడా!

(ఇంకా వుంది)

డాక్టరు సలహాలు

వి. వి. ఆర్. — కుర్రా రోడ్

నాకు హైపోథైరాయిడిజం అనే వ్యాధివుందని వైద్యులు పరీక్షించి చెప్పారు. మందులు వాడుతున్నాను. ఈ వ్యాధి ఎందువల్ల వస్తుంది? నివారణ ఏమిటి?

మెడమీద ముందు భాగంలో థైరాయిడ్ గ్రంధి వుంటుంది. ఈ గ్రంధి వుత్పత్తి చేసే 'థైరాక్సిన్' పెరుగుదలకు కొన్ని ఇతర మార్పులకు అవసరం. ఈ గ్రంధి యొక్క పనితనం మెదడు కింది భాగంలో వున్న పిట్యుటరీ గ్రంధిపైన ఆధారపడి వుంటుంది.

పిట్యుటరీలో నుండి వచ్చే థైరాయిడ్ స్టిమ్యులేటింగ్, హార్మోను లోపించినపుడు థైరాయిడ్ గ్రంధి సరిగా పనిచేయనప్పుడు ఈ జబ్బువస్తుంది.

ఈ జబ్బు వున్నప్పుడు మందకొడితనం, శరీరం వాయటం, గొంతు బొంగురుపోవటం, వెంట్రుకల పెరుగుదల సక్రమంగా లేకపోవటం మరికొన్ని లక్షణాలు వుంటాయి. ఈరోగం నిర్ధారణ అయినపుడు థైరాక్సిన్స్ హార్మోను గల మాత్రలు వైద్యుల సలహాపై వాడాలి.

వి. సి — కావలి

నాకు జీర్ణశక్తి తక్కువగా వున్నది. దుంపకూరలు, పప్పుకూరలు తిన్నప్పుడు కడుపులో ఇదోరకంగా వుంటుంది. త్రేనుపు వచ్చినపుడు రిలీఫ్‌గా వుంటుంది.

జీర్ణశక్తి, ప్రతివ్యక్తి పనిచేయుటనుబట్టి, వ్యాయామమును బట్టి, జీర్ణాశయములోని గ్రంధుల పనితనాన్నిబట్టి వుంటుంది. దుంపకూరలు, ఎక్కువగా పిండిపదార్థములు తీసుకోవటం వల్ల, జీర్ణాశయములో రసాయనిక మార్పుల ద్వారా వాయువు వుత్పత్తి అవుతుంది.

ఆకుకూరలు, పండ్లు (రసముకలవి) టమోటా అన్నముతో పాటు క్రమపద్ధతిలో అంటే నిర్ణీత సమయాలలో తీసుకుంటే జీర్ణమవకపోవటం జరగదు.

యూనీయెంజైమ్ మల్టీవిటమిన్ మాత్రలు మూడు పూటలా పూటకు ఒకటి చొప్పున తీసుకుంటే ఫలితం కనిపిస్తుంది.

ఎం. ఎన్. — పెదవేగి

నా వయస్సు 25 సం.లు. ఒక సంవత్సరముక్రితం నాకు జ్వరంవచ్చి 4 రోజులు తర్వాత తగ్గిపోయినది. ఆ నాలుగు రోజులూ ఏమీ తినని కారణాన నాకు విరోచనము అవటం కష్టం అయిరక్తం కూడా పోవటం మొదలయింది. అప్పటి నుండి అప్పుడప్పుడూ మలం పోవటం కష్టంగా వుండటం మలంతో పాటు రక్తం గూడా పోవటం జరుగుతోంది. కడుపులో నొప్పికూడా రోజూ ఉంటున్నది.

మలంతోపాటు తగినంత నీరులేని సమయంలో మీరు వ్రాసిన లక్షణాలు ఏర్పడతాయి. అంటే, మలం మామూలుగాగాక గట్టిపడి ఉండటంవల్ల, విసర్జింపబడటం కష్టమవటం దానివల్ల తెరలు తెరలుగా కడుపునొప్పి రావటం సహజం. ఇదే కారణం వలననే మలం మల విసర్జన జరిపే చివర గొట్టపు గోడలకు అడుగడుగునా తాకిడి కలిగించటంవల్ల, అక్కడి మ్యూకస్ పొర దెబ్బతిని అటుతర్వాత దాని క్రింద ఉన్న రక్తనాళాలు కూడా ఆ ఒరిపిడివల్ల పగిలి మలంతో పాటుగానే రక్తాన్ని విసర్జింప జేస్తుంది. మల విసర్జన సమయంలోనొప్పి, మంట వుంటుంది. ఇలా ఉన్నవారు ప్రతి నిత్యం 'లిక్విడ్ పారఫిన్' ఒక అవున్సుమోతాదు రాత్రి పడుకోబోయే ముందు తీసుకోవటం, ఆహారంతోపాటుగా లేక విడిగా మంచి నీరు ఎక్కువగా లోనికి తీసుకోవటం అన్ని వైద్యాల కన్నా శ్రేష్టం. ఈ లక్షణాలు ఉన్నరోగాన్ని ఫిషర్ ఇన్ఏనో అంటారు. దీనికి ప్రత్యేకంగా ఏ మందులూ అవసరంలేదు. ఇంకా పరిస్థితిలో మార్పులేనప్పుడు వైద్యపరీక్ష చేయించుకోవటం అవసరం.

టి. ఎస్. ఎల్. — ఒంగోలు

నావయస్సు 32 సంవత్సరములు. నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలనుకుంటున్నాను. ఈ ఆపరేషన్ చేయించుకుంటే లావెక్కుతారని అంటున్నారు.

ఆపరేషన్ చేయించుకుంటే లావెక్కుతారని అనటం నిజంకాదు. ఆపరేషన్ చేయించుకొన్నాము అనే ఆలోచన ఎప్పుడూ మనసులో వుంచుకొని ఎక్కువగా పని చెయ్యక, వ్యాయామము లేక కొందరికి శరీరం లావెక్కి వుండవచ్చును. ఇలా మానసిక ఆందోళన వలన ఇతరత్రా కారణాల వలన లావెక్కినట్లు ఎవరైనా చెప్పినా మీరు భయపడవలసిన అవసరంలేదు.

కె. డి. ఆర్. — బుచ్చిరాజు పాలెం

మా పాపకి 7 నెలలు. పాపకి కోరింత దగ్గువచ్చినది. దీనికి నివారణ ఏమిటి?

మరి చిన్నపిల్లలకు కోరింతదగ్గు వచ్చినపుడు ఆహార విషయంలోనూ, మందుల విషయములోనూ తగు జాగ్రత్త చూపించాలి. ఆహారం ఎక్కువగా ద్రవరూపంలో ఇవ్వటం, కొంచము, కొంచెముగా ఎక్కువ తడవలు ఇవ్వటం చాలా ముఖ్యము.

వూపిరి పీల్చటం కష్టంగా ఉన్నప్పుడు ఆస్పత్రులలో చేర్చాలి. ఈ జబ్బుకి క్లోరోమైసిటిన్, టెర్రామైసిన్ వంటి మందులు బాగా పని చేస్తాయి. దగ్గు పూర్తిగా తగ్గటానికి రెండు వారాలు పట్టవచ్చును. దగ్గు పూర్తిగా తగ్గిన తర్వాత మాంటోటెస్ట్ చేయించాలి. దగ్గు తగ్గిన రెండునెలల తరువాత ట్రిపిల్ ఆంటిజన్ వేయించవచ్చును. దగ్గు ఉన్నప్పుడు వేయకూడదు.

మామూలుగా ఉన్న పిల్లలకు మూడవ నెలలో ప్రారంభించి నెలకొకసారిగా రెండుసార్లు వేయించి రెండవసారి వేసిన 6 నెలలకు మూడవసారి ఈ ట్రిపిల్ ఆంటిజన్ ఇంజక్షన్ వేయించాలి.


కె. పి. — తెనాలి

నా వయస్సు 23 సం.లు షుగర్‌వ్యాధివచ్చి 2 సంవత్సరములు అయినది. పూర్తిగా నయమవుతుందా ఏ ఆహార పదార్థాలను తీసుకోవాలి?

డయాబెటిస్ చిన్నవయస్సులోనే మీకు, మొదలయినందువల్ల ఆహార విషయంలో తగుజాగ్రత్తలు తీసుకోవాలి. నెత్తురులోను, మూత్రములోను షుగర్ పరిమాణాన్నిబట్టి మందులు వైద్యులు నిర్ణయిస్తారు.

ఆహారంలో ఎక్కువ పిండి పదార్థములు —దుంపలు, బియ్యము, పంచదార, మున్నగునవివాడకూడదు చాలామంది గోధుమ తీసుకోవాలి అని చెప్పటం వినే వుంటారు. మనప్రాంతాలలో ఎక్కువగా వరిఅన్నము తీసుకొనే అలవాటు, ఉన్నది గనుక గోధుమ తీసుకోమని చెబితే — ఎక్కువ తినలేరు గనుక తీసుకోమని చెబుతారు. గోధుమ వరి ఒకే తెగకు చెందినవి. అలాగే ఉత్తర ప్రాంతంలో వరితీసుకోమని చెబుతారు. ఈ రెండూ కూడా కొద్దిగా తీసుకోవాలి.

—డా॥ కె. వెంకటేశ్వరరావు



దెయ్యాలు లేవు జాగ్రత్త!

జ్యేష్ఠ



వీడితో నడవడం అందుకే నాకు భయం.

ఇంట్లోంచి వీధిలోకి రావడం బాణంలా వస్తాడు. ఓ పది గజాలదాకా 'ఎవరూ అంత స్పీడుగా నడవలేరు. ఇంక ఆ తర్వాత రోడ్డు రోలర్ లాంటి మందగొడి నడక మా గోపాల్ ది.

నేనూ, గోపాలూ కొండ్రగుంట అగ్రహారం వెళ్ళాలి. రైలూ, బస్సూ అయ్యాక పొలం గట్టుమీంచీ, మట్టి రోడ్డు మీంచీ వెళ్ళాలి. లేదా పక్కల కాలవ మీద నావలో వెళ్ళొచ్చు. "నావ పంపిస్తారు ఆగరా నాయినా" అంటే "అయ్యో వచ్చేదాకా అమావాస్య ఆగుతుందా" అన్నట్టు వీడు నడక మొదలెట్టాడు. మొదట మూడు మైళ్ళూ ఉధృతంగా నడిచాం. అంతే సంగతులు. గోపాల్ నడక ముప్పైఆరో నెల గర్భిణీతో ఉన్న స్త్రీకి తగిన స్థాయికి వచ్చేసింది. నాకు ఒకటే తొందర.

ఈ ప్రయాణంలో నాతప్పూ కొంత వుంది. కొండ్రగుంట అగ్రహారీకుడూ, ఊరి కల్లా పెద్ద మనిషీ అయిన మా పెదనాన్న వ్రాసిన ఉత్తరం ఈ గోపాలానికి చూపించడమే నా తప్పు. గోపాల్ ఆధునిక భావాలు బోలెడున్న నా బాల్య స్నేహితుడు. స్నేహానికీ, భావాలకీ సంబంధం వుండక్కర్లేదు అనడానికి మా స్నేహమే తార్కాణం. నాకు భావాలున్నాయి, గోపాలానికి అభ్యుదయ భావాలున్నాయి. అయినా నేం జత విడని జంట, లారెల్ హార్డీ, కరటక దమనక అని ముద్దు పేర్లు తెచ్చుకునేంత ఇంటిమేట్ గా వుంటాం. ముళ్ళపూడి ఓ కథలో వ్రాసినట్టు బాపు బాపే స్నేను స్నేనే!

మా పెదనాన్న కష్టం సుఖం ఏది ఏదో నాకు ఎలాగా తెలీదుకదా అనే నిర్లక్ష్యంతో మామూలుగానే నాకర్థంగాని విధంగా అన్ని విషయాలూ వివరంగా (మూడు రూళ్ళ కాగితాల నిండా) వ్రాసి చివర 'బురి నాయుడుగారి పెద్ద పాలేరు పెళ్ళాం ఆదెమ్మకి దెయ్యం పట్టిన కారణంగా పొలం పనులు కొంచెం మందగించి నాయుడు బెంగెట్టుకున్నాడని' కొస మెరుపొకటి తగిలించాడు. ఆ ఉత్తరంలో వున్న దెయ్యం ప్రస్తావన గోపాల్ కి చాలా ముఖ్యమని గుర్తులేక "ఉత్తరం చదవ్వోయ్. చాలా సార్లు మా పెదనాన్న దస్తూరీని సరిగ్గా చదివి అర్థం చెప్పినందుకే మల్లంపల్లి వారికి పాత శాసనాలు చదవడం అంత సులువై పోయిందట. నీకేమైనా తెలుస్తుందా? సరిగ్గా చదివితే నోబెల్ ప్రైజ్ కొట్టొచ్చు" అని అందించాను.

గోపాలం ఉత్తరం చదివి దెయ్యం తనకే పట్టినంత ఉత్సాహంగా ఆడి పోయాడు. గోపాల్ "మూఢవిశ్వాస ఖండన" అనే పత్రిక నడుపుతున్నాడు. ఎందుకంటే వాళ్ళ నాన్న పేరుపొందిన కార్మిక నాయకుడూ, పేరు పొందిన వడ్డీ వ్యాపారస్థుడూనూ. ఉపాధికారి. అభ్యుదయ కాముకుడు. గోపాల్ పుట్టేసరికి ఆయనకి అన్నీ అభావాలే. అంచేత వాడికి ఉన్నవ మార్క్స్ స్టాలిన్ గోరా రాయ్ హరీంద్రనాథ్ రజనీ పామిదత్తు అనే పేరు మాత్రం ఆయన ఇవ్వగలిగాడు.

ఇప్పుడు నిడం చేతో, ఐదు లక్షలు ఇవ్వ గలడు గోపాల్ వాటాగా. అంచేత గోపాల్ పత్రిక నడుపుతానంటే ఆయన మురిసి పోయాడు.

గోపాల్ మనుష్యుల "నమ్మని" మూఢ నమ్మకాలని ఖండించడంలోనూ, కొన ఊపిరితో వున్న దురాచారాలను గొప్ప ప్రమాదాలుగా చూపడంలోనూ చాలా నేర్పరి.

మా పెదనాన్న ఉత్తరం పదే పదే చదివి మురిసిపోయాడు గోపాల్. "రాజా, ఈ దెయ్యాలవల్ల ఎంత నష్టమో చూశావా. శ్రీమతి ఆదెమ్మ అమాయకురాలు. పల్లెటూరి అజ్ఞాన వంతురాలు. శ్రమజీవి. దెయ్యాలు అసలు లేవు. కాని తరతరాలుగా పాలకవర్గాలు, పురోహిత బృందం కలిసి ప్రజలని తమ అదుపు ఉంచుకోడానికి కల్పించిన నమ్మకాలివి. బుల్లి నాయుడు చాలీ చాలని పొలంతో కష్టాలు పడుతున్న పేదరైతు. అతనికి శ్రీమతి ఆదెమ్మ భర్తయైనా — పేరుంటే లేదు. మీ పెద నాన్నకి శ్రమజీవులంటే ఎంత చులకన! అతని పేరు మాటవరసకైనా రాశాడా — అతని సహచరుడు తన భార్యకు దెయ్యం పట్టిందనే భయంతో కుమిలిపోతూ పొలానికి రావడానికి కూడా జవసత్వాలు లేనంత క్షీణించి పోతుంటే ఈ పూజారులూ, స్వామీజీలు ఏం చేస్తున్నారు? బుల్లి నాయుడు ఏమైతే వాళ్ళకేం? శ్రీమతి ఆదెమ్మ భర్త ఎంత బాధపడితే వాళ్ళకేం. ఈ సంఘానికి హృదయం లేదు. అది మంచి స్త్రీని అణిచి ఉంచడమే ఈ క్రూర సామాజిక వ్యవస్థ లక్షణం. కాని ప్రజలు తిరగబడతారు" అంటూ రకరకాలుగా (మొసలి కన్నీరు కార్చడానికి ప్రయత్నిస్తూ) లెక్చరిస్తుంటే కూడా నాకు రాబోతున్న ప్రమాదం తెలీలేదు.

మధ్యలో సిగరెట్ వెలిగించడానికి ఆగి "కొండగుంట అగ్రహారం వెళ్ళాలి మనం. ఈ ఘోరకలిని నిశితంగా అధ్యయనం చెయ్యాలి. వీలైతే ఈ ఫ్యూడల్ కేపిటలిస్టు వలసదారీ కుట్రని వమ్ము చెయ్యాలి. వ్యాసం రాసి ప్రకటించాలి. నువ్వు ఇంగ్లీషులో రాద్దుగాని — ఈ దెయ్యాల సాంఘిక పీడ ఇంకానా ఇకపై సాగదు" అంటూ ఉద్రేక పడిపోయాడు. నాకు అదేం బలహీనతతో కాని గోపాల్ మాటకి ఎదురు చెప్పలేను. వాడంటే నాకెందుకిష్టమో నాకే తెలీదు. అయినా నిరాశతో "నాకు సెలవు లేదురా, నీలా కాదురా. మా బాస్ సెలవు లేదంటే జీతం నష్టం మీద వెళ్ళాలి. నేనూ నా కుటుంబం మలమల మాడిపోతాం" అని వాడి భాషలోనే అని చూశాను.

"రాజా! నువ్వు నా స్నేహితుడివేనా?"

"ఊఁ కాని—"

"కానీ లేదూ పైసా లేదు. మనం కలిసి ఒకటో క్లాసు నుంచీ చదువు కున్నామా?"

"అది నా తప్పు కాదు, మా నాన్నది."

"కాపీ జోకులు తర్వాత వింటాగాని, ఎప్పుడు వెళ్దాం?"

"రాత్రి రైలుంది. ఉదయం మూల పాలెం చేరతాం. అక్కణ్ణుంచి నాలుగు మైళ్ళు నడవాలి" జడిపిద్దామని ఓ మైలు ఎక్కువ చెప్పాను.

"నాలుగు మైళ్ళు నడవాలా." కొంచెం తటపటాయించాడు కాని రానన లేదు. సగర్వంగా తప్పు చెప్పి, "దీనర్థం తెలుసా. ఒక వీరుడు అంటే నాలాటివాడు ఈ మూఢనమ్మకాల పోరాటంలో చనిపోయినా వేలకొలదీ వస్తారని."


రాత్రి రైల్లో మాకు ప్రయాణం చాలా సుఖంగా గడిచింది. మొదట రైలు పెట్టె ఇరుగ్గానే వుంది గాని గోపాల్ మూఢ విశ్వాస ఖండన అంటూ లెక్చర్ మొదలెట్టి ఊదరగొట్టేసరికి నిలుచున్న వాళ్ళు, సీట్ల మీద దున్నా పరమ కోని "ఇంక బజ్జుందామా" అనుకుంటున్న వాళ్ళూ కూడా నెమ్మదిగా పక్క పెట్టెకి జారుకోడంతో మా ఇద్దరికీ పడుకునే వీలు కలిగింది. రాత్రంతా కొడ్డు కూశాడు గోపాల్.


తొమ్మిదింటికి గుడివాడ స్టేషన్లో టీ తాగుతూ 'హాయిగా' అని ఆవులిస్తూ "సైన పడుకున్నావా రాజా. మనుష్యులకి ఎడ్యుకేటెడ్ అయినోళ్ళకి సైంటిఫిక్ ఔట్ లుక్ వున్నోళ్ళకి. పల్లెటూళ్ళలో, పాపం, చదువు లేకనే ఈ మూఢ నమ్మకాలు. మన దేశానికి గ్రామాలే వెన్నెముక. ఆస్తి బెల్లం తీసెయ్యాలి ఈ దెయ్యాల భయం. పూర్వకాలం కళ్ళు తెరుచు. ఈ మూఢ విశ్వాసాలు పోవాలంటే ఆధునిక విజ్ఞానమే మందు" అని ఒళ్ళు విరిచి వెడగొట్టుకుంటూ వాగుతుంటే,

"ఒరేయ్ ఆగరా నోరు మూసుకుని పడుకో. లేపోతే నేను కూడా మరో పెట్టెకి వెళ్ళిపోను. ఖాళీగా వుంది కదా అని నాలుగు దెయ్యాలొచ్చి నా బుర్ర మీద కూర్చుంటాయి. నాటితో చెప్పే నీ థియరీలు ... గుర్రుపెట్టు దెయ్యాలకి ప్రసిద్ధి" అన్నాను దుప్పటి ముసుగు తీసి.

దెబ్బకి దెయ్యం దడుసుకుంది. నా బెదిరింపుతో గోపాల్ దుప్పటి పక్కకు పడుకుని రెండు నిమిషాల్లో గుర్రుపెట్టడం మొదలెట్టాడు.

విడదవోలు స్టేషన్ వచ్చేస్తుంటే పంచీలు పర్దేసి గోపాల్ని లేపటం అనే





పాక్ ప్రధానిగా శ్రీమతి భుట్టో ?

పాకిస్తాన్ పీపుల్ పార్టీ కోరినట్లయితే నవంబరు 17 న జరిగే ప్రధాని ఎన్నికలో పోటీ చెయ్యడానికి తాను సిద్ధమని తాము భుట్టో సతీమణి బేగమ్ నస్రత్ యిటీవల అన్నారు.

గృహనిర్బంధం నుంచి విడుదలైన 36 గంటల లోపే జరిగిన ఒక యింటర్వ్యూలో మాట్లాడుతూ "పార్టీ కార్యకర్తలు కోరితే ప్రధాని పదవీ బాధ్యతలను స్వీకరించడానికి నేను తయారుగా ఉన్నాను. కీ. శే భుట్టో అంకురార్పణ చేసిన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తాను. ఛైర్మన్ (భుట్టో) కూడా అలా కొనసాగించమనే నన్ను కోరారు" అన్నారు బేగమ్ నస్రత్ భుట్టో. భుట్టో అనంతరం పి. పి. పి అధ్యక్షురాలిగా ఆమె ఈ మధ్యనే ఎన్నికైనారు.

జైల్లో భుట్టోని చిత్రహింసలకి గురి చేశారని వెలువడుతున్న వార్తలపై వ్యాఖ్యానిస్తూ "అవి నిజమేనని నా భయం. ఉరి తీయడానికి ముందు 21 నెలలు భుట్టోపై వారి అమానుషమైన, ఆటవికమైన చర్యలు నాకు తెలుసు. అంత కంటే యిప్పుడు వస్తున్న వార్తలు ఎక్కువేమీ కాదు" అన్నారు బేగమ్ నస్రత్.

మధ్యలో భుట్టో కుమార్తె బేనజీర్ కల్పించుకుంటూ "మా కుటుంబానికి అందుతున్న వార్తలని బట్టి మా తండ్రిని ఉరి తీసే ముందు రాత్రి ఆయన ఏదో పత్రంపై సంతకం చెయ్య నిరాకరించిన కారణంగా ఆయన తల వెనక భాగంలో పిస్టల్‌తో మోదారని దాంతో ఆయన ఆ రాత్రంతా స్పృహ లేకుండా పడిఉన్నారని తెలిసింది" అని చెప్పింది.

"ఉరి తీయబడిన నాయకుడు పార్టీ వారికీ, పాక్ ప్రజలకూ యిచ్చిన అంతిమ సందేశాన్ని నవంబరు ఎన్నికలలోగా జరిగే బహిరంగ సభలో వెల్లడి చేస్తాము" అన్నారు భుట్టో (రాజకీయ ఉద్యమ) వారసులైన ఆ యిద్దరు మహిళలు.

ఉద్యమం మొదలెట్టాను. పావుగంట అయినా లేవటంలేదు వాడు ఓసారి కళ్ళు తెరిచి "కలకత్తా ఇంకా అప్పుడే రాదురా— సాయంత్రమవుతుంది" అని నాకు ధైర్యం చెప్పి సర్దుకు పడుకున్నాడు. నేను వీపు మీద చరిస్తే ఎంతో ఓర్పుగా "కలకత్తా కాళీ నాలుక సితాలు అందం లావిక కావాలోయ్ వన కవనానికి" అని అనునయించాడు నన్ను అప్పుడు వాడి మొహంమీద చన్నీళ్ళు పోయక తప్పలేదు నాకు.

వెంటనే కంగారుగా లేచాడు గోపాల్. "పద ఊరొచ్చేసింది. అలా మొద్దులా కూర్చుంటావేం" అని నన్ను తొందర పెడుతూ ఒక్క నిడం కాలికే చెప్పు తొడుక్కుని దిగబోయాడు రైల్లోంచి నేను వాడి కుడికాలి చెప్పుతోనే వాడిని కొట్టి "ఆగవోయ్ స్టేషనింకా రాలేదు" అని కూర్చోపెట్టాను.

తరువాత నిడదవోల్లో రైలు దిగడం, నరసాపురం బస్సెక్కడం సులువుగానే జరిగాయి. బస్సు దిగి రిక్షా మీద నక్కల కాలవ ఒడ్డుకి చేరాం. సూర్యోదయమవుతోంది.

దెయ్యాలు లేవు జాగ్రత్త

"నావ వస్తుందేమో ఎక్కి వెడదాం గోపాల్" అన్నాను, ఉత్సాహంగా తోక తిప్పుకుంటూ పరుగెడుతున్న కుక్క కాలవని చూస్తూ.

"నావ! నావెందుకు? నావతో మనకేం పని? ఇలా కాస్సేగట్టునే నాలుగడుగులు వేస్తే ఏనిమిదింటికల్లా కొండగుట్ట చేరతాం. నాలుగడుగులేగా." అని కొండ గుంట వేపు నడవసాగడు గోపాల్.

"ఏనిమిదింటికి అంటే రాత్రి ఏనిమిదింటికేనా?"

క్షణాల్లో నాకంటే పదిగజాలు ముందుకు పోయిన గోపాల్ నా మాటలు వినకపోయినా ఆగిపోయాడు. కాళ్ళల్లో పెట్రోల్ అయిపోయింది! నేను వాణ్ణి అందుకున్నాను పది సెకన్లలో. గోపాల్‌తో కలిసి నడిచే దుస్థితి ప్రారంభమైంది. నేను కార్స్ జటోపెక్‌ని కాదు కాని, కాస్త యోగాసనాలు టి. ఎం. చేస్తున్నానేమో గంటకి నాలుగు మైళ్ళు సులువుగా నడవగలను. కాని గోపాల్‌కి అలాంటి ఫ్యూడల్ ప్రక్రియలేమీ నచ్చవు. తిన్నది అరగదు; అరిగేది తినడు. రాత్రి నిద్ర పట్టదు; పగలు చక్కగా పడుతుంది అది పుస్తకాలూ, సిద్ధాంతాలూ చూస్తే మారేది కాదుగా. అంచేత గోపాల్ నేను నాలుగడుగులు వేస్తే తను ఒకటి వేస్తూ నన్ను తిడుతూ వెనకాలే వస్తున్నాడు నేను రెండు నిముషాల కొకసారి ఆగవలసి వస్తోంది.

అలా ఒక గంటలో మైలున్నర నడిచాం. అక్కడ్నుంచి షేం నక్కల కాలవ మీంచి పోతున్న రోడ్డెక్కాలి. నాకు నూరడుగుల (అంటే, పది నిమిషాల) దూరంలో వున్న గోపాల్‌ని చూస్తూ వంతెన గోడమీద కూర్చున్నాను.

"మాంగారో, ఇదేనేంటి రాక! ఇటూ— తుమ్మచెట్టు పొలం దిమ్మమీద. యిలా రావయ్యా మాంగోరూ!" అని కేక వినపడింది. కేకవేపు చూశాను. ఫర్లాంగు దూరంలో దిమ్మమీదున్న పాక పక్కని నించుని చేతులూపుతున్నాడు సుబ్బిరెడ్డి. సుబ్బిరెడ్డి మా నాన్నకి ఒకటోకాసలో క్లాస్‌మేట్. ఊళ్ళో పెద్ద రైతుల్లో ఒకడు. నాకు అండ వరస. నన్ను చిన్నప్పుడు ఎత్తుకుని ఆడిస్తున్నరోజుల్లోనే పెద్దయ్యాకా నకు పుట్టే కూతుర్ని తనకిచ్చి పెళ్ళి చేయాలని మొదలెట్టినా అంగీకారంకూడా పొందాడు. "బావమర్ది" తో సంబంధం అతనికి తప్పనని కొండవాడు చెప్పాడట. ఒస్తున్నా నన్నట్టు సైగలు చేసి గోపాల్ నా మాట వినే దూరానికి చేరాక "గోపాల్, సుబ్బిరెడ్డి అని — నా కాబోయే అల్లుడేలే — పిలుస్తున్నాడు. కాస్త స్పీడు పెంచు" అన్నాను.

"ఎవరు సుబ్బిరెడ్డా? అయితే ఫరవా లేదు. మనకి కాఫీ ఇస్తాడా?" అని వేగంగా వచ్చేశాడు గోపాల్.

"కాఫీ ఏంఖర్మ తింటే తేగలూ, కొబ్బరి బొండాలూ, అచ్చయ్య హోటేల్‌లో చేసిన ఇడ్లీలూ అన్నీ పెడతారు మనకి."

"అయితే పద. హర్రీ అప్" అంటూ మళ్ళీ మామూలు (పెళ్ళి) నడకలో కొచ్చేశాడు గోపాల్.

నేను వాచీ చూసి "ఒరే ఇంతసేపూ — తొంభైతొమ్మిది నిమిషాలు నీ నడక భరించాను. నూరో నిమిషం పది సెకన్లుంది.


ఎందు కంత
నాకోసం శ్రమ తీసికొని
యిప్పుడు ఫిల్టర్ కాఫీ
తయారుచేశావు?
అదేంకాదు...
ఇది రికొరి
ఇన్‌స్టెంట్
రికొరి®
ఇన్‌స్టెంట్
RICORY
STORAGE JAR OFFER
A COFFEE CHICORY BLEND
RICORY
A COFFEE CHICORY BLEND
ఇది ఫిల్టర్
కాఫీ వలెనే యెంతో
రుచిగా ఉంటుంది కాబట్టి
తేడాచెప్పడం చాలాకష్టం.
నెస్ కఫే ఉత్పత్తిదార్లనుండి-ప్రపంచమంతటా కాఫీ శ్రేష్టత తెలిసినవారు
SAA/FSL/R/1136

నాతో సమంగా నడిచావో పర్వాలేదు, లేక పోతే నీ అసలు పేర సుబ్బిరెడ్డికి చెప్పేస్తాను.'' అని బెదిరించాను. తప్పు లేదు మరి. మనిషి ఓర్పుకీ ఓ హద్దుంది.

వాడి పేరు (ఉన్నవ లక్ష్మీ వగైరా ఏటూ జెడ్ పామీదత్తు) గొప్పదేకాని ఆ గొప్పదనాన్ని గుర్తించే స్థాయి రాలేదు తెలుగు దేశంలో ఎవరికీ. స్కూల్లోనూ, కాలేజీలోనూ, ఏ టీచరేనా నంబర్‌కి బదులు పేరుపెట్టి అటెండెన్స్ పిలిస్తే మనవాడి పేరొచ్చేసరికి టీచర్‌కే ఏడుపూ, నవ్వూ వచ్చేసేవి. విద్యార్థుల సంగతి సరేసరి.

"నా అసలు పేరు చెప్తావా? నీకు నేనేం ద్రోహం చేశ్శానా? అయినా అది మానాన్న పెట్టిన పేరు నా పూచీ లేదు నా అసలు పేరు హృదయనాథ్ అని పరిచయం చెయ్యి సుబ్బిరెడ్డిగారికి హృదయం ఉన్న మనిషిలా ఉన్నాడు చూస్తే.'' అన్నాడు గోపాల్ నేను మిత్రద్రోహం ఎలాగూ చేయలేనన్న ధీమాతో.

మేం పొలం గట్లమీంచి నడిచిఅక్కడకు చేరగానే సాదరంగా ఆహ్వానించాడు సుబ్బిరెడ్డి. కుశల ప్రశ్నలూ, తన కాబోయే ఇంకా జన్మించని రెండో భార్య గురించి చర్చ జరుపుతూ మాకు రకరకాల దాణా అందజేస్తున్నాడు అతను. ఓ పావుగంట పోయాక మేం ఇక్కడికి ఎందికొచ్చిందీ క్లుప్తంగా సూటిగా తొంభై వాక్యాల్లో చెప్పాడు హృదయనాథ్

దెయ్యాలు లేవనీ, అలాగని శ్రీమతి ఆదెమ్మ కేసుద్వారా ప్రత్యక్షంగా ఋజువు చేస్తాననీ హృదయనాథ్ చెప్పేసరికి సుబ్బిరెడ్డికి వాడంటే అంతదాకా వున్న గౌరవం దెబ్బతిన్న దెయ్యంలా మాయమైంది. వేర్పుగా నన్నుదూరంగా పిలిచి "మాంగారూ, ఇయానకి పెళ్లైందా'' అన్నాడు గొంతు తగ్గించి.

"లేదు.''

"అద్దదీ సంగతి! పెళ్ళైతేకాని తెలివి బైట పడదు ఎంత సదూకున్నోడికైనా. అందుకే దెయ్యాల లేవంటున్నాడు.''

"ఉన్నాయా అల్లుడుగరూ?''

"అదేం ప్రశ్నయ్యా మాంగోరూ. కంటికి కనిపించన్లా లేదనేయడమేనా పుసుక్కుమని. ఇక్కడ గాలెస్తోంది కదా.

దెయ్యాలు లేవు జాగ్రత్త

అది నీ కంటికి కనిపిస్తోందా అంట.''

"లేదనుకో.''

"అలాగే దెయ్యాలూను. అందుకేనన్న మాట గాలి అంటూ రాటిని. సదూకుంటే ఉజ్జోగాలు సేయమను, ఊళ్లేలమను, కసీ బిసీ ఇంగ్లీషు మాట్లాడమను. అంతేగాని ఇలా ఊళ్లలోకొచ్చి పెద్దమణుసుల్ని విన్సల్ట్ చేయడం తగదు. గట్టిగా అన్నానని తప్పట్టి రేపు పిల వియ్యనవపుగదా. రావాంగోరూ అంతా చెప్తాను.'' అంటూ నన్ను మళ్లీ పాక దగ్గిరకి తీసుకెళ్లి తాటి దుంగ మీద కూర్చోపెట్టి, "వృదైనాదంగారూ దెయ్యాలంటే గాల్లాంటిదండి. మనసుల

రోడ్డుమీద పెళ్ళి

"నిన్ను ప్రేమించాను
మనసెప్పుడో ఇచ్చాను
పెళ్ళి చేసుకుంటాను
కట్నం తీసుకోను''
అని వెంటపడ్డాను.
"వెధవ వేషాలు మాను
పళ్ళురాలగొడతాను
నలుగుర్నిపిలుస్తాను
నీ పెళ్ళి చేయిస్తాను''
అని నిలబడ్డదామె
అది నడిరోడ్డన్నమాట మరిచి,
నత్తనడక కొద్దీ పరుగు తీశాను నేను

– కొరిమిల్లి సూర్య శంకర్

ఎదవ చావు చస్తే బమ తీరక దెయ్యాలై మనుషుల్ని, చెట్లనీ పట్టుకుక్కూకుంటారు. అయిపీడ దెయ్యాలంట. కొన్ని మంచింగా ఉంటాయి. ఆటినీ నేను చూశాను లెక్కలేదు. ఓపాలి ఇక్కడే ఆ కొబ్బరి చెట్టు మీద, మట్టుమీదన్నమాట పడుకుని యిందీ పాటలు పాడింది. ఆ పాటల్నచ్చక 'ఏంటే బాడఖావు లంజా' అని తిట్టాను. కుస్ కుస్మని నవ్వుతూ ఓ ఆడమనిసిలా వచ్చింది. ధర్మం చెయ్ బాబూ అంటూ. పావలా యిచ్చాను. నాకు రత్నాల అరం కావాలంది. మళ్ళీ కసిరితే పిల్లిగా మారి పోయి ఆ చింతచెట్టెక్కేసింది. అప్పట్నుంచీ అక్కడే దాని బతుకు. కిందకు దిగదు. కొత్తవాళ్లని అల్లరి పెడుతుంది అదెల్తే.''

"వృదానాదం'' కొంచెం కంగారుపడి నట్టు చేతిలోంచి జారిపడిన సిగరెట్టే చెప్తోంది. కాని క్షణంలో తేరుకున్నట్టు కనిపించాడు. "రెడ్డిగారూ మాకో కేస్ స్టడీ ఇచ్చినందుకు థాంక్స్ మీ దెయ్యం మట్టుమీద పడుకుందన్నారు. మట్టుచెట్టు మీదుందా, నేలమీదుందా.'' ఇలా క్రాస్ ఎగ్జామిన్ చేసి సుబ్బిరెడ్డిని బోల్తా కొట్టించి "నిప్పులాంటి నిజాన్ని'' బయటకు లాగడానికి పూనుకున్నాడు వాడు.

"అదే. మీరు అనుకున్న చెట్టే. అప్పటికింకా దానికి కాపందుకోలేదు ఆ దెయ్యం ఒక్కసారి ఆకుమీద పడుకుందో లేదో ఆ యేట్నుంచీ ఒకటే కాపు. గోతం దిగగా గోతం. అందుకే నన్నమాట. దెయ్యాల్లో కొన్ని మంచివీ వుంటాయి. మంచోళ్లు సచ్చిపోయినా ప్రబమొదలక ఇలా బూవినే పట్టుక్కూకుంటారు.''

"ఆ స్త్రీ బతికుండగా మిమ్మల్ని ప్రేమించిందా?'' గంభీరంగా అడిగాడు హృదయనాథ్.

సుబ్బిరెడ్డి నావేపు చూడసాగాడు – "ఏడికేమైనా పిచ్చా?'' అన్నట్టు. తరువాత ఏంరగడ జరిగేదో కాని రోడ్డు మీద చిన్న కలకలం వినిపించి అటు చూశాం.

ఐదారుగురు పేద వాళ్ళు వంతెన వేపు వస్తున్నారు ఊళ్లోంచి. ఒక ఆడ మనిషిని తన్నుకుంటు, తోసుకుంటూ ఏడుస్తూ ముగ్గురు స్త్రీలు నడిపిస్తుంటే ఇద్దరు వయసు మళ్ళిన మొగాళ్ళు నిశబ్దంగా వెనకే వస్తున్నారు. వాళ్ళకి మరో పదడుగుల దూరాన ఓ మాసిన గూడ కట్టు పంచె ధరించిన నడి వయస్కుడు నడుస్తూ ఏదో పిచ్చిగా మాట్లాడుతున్నాడు.

సుబ్బిరెడ్డి వాళ్ళని నిదానంగా చూసి మావేపు తిరిగ "ఆదెమ్మే. బూతవయిద్దుడి కాడికి తోలకెళ్తున్నారు. అయ్యోవరాల మనిసున్నాడే అగు దానిమొగుడు పద్దిగాడు. తాగుబోతెదవ. దెయ్యమే కాకుండా ఈడవా దానికి పీడే. రోజూ నాలుగు సీసాలుపట్టించి పెళ్ళాన్నితక్కొడ్తాడు. రామ రామ! అని'' వాళ్ళని పరిచయం చేశాడు.

నిగిరి గంతేశాడు హృదయనాథ్ "మేం వచ్చింది అందుకే. ఆదెమ్మ దెయ్యం కేసుని స్టడీ చేయడానికే. ఈ ట్యూంటియత్

(36 వ పేజీ చూడండి)

బొమ్మల మహాభారతం — కౌరవుల ఘోష యాత్ర — మండపాక సీతారామాంజనేయులు



[ఇంకా వుంది]

సీరియల్

ఇది ఒక పాంథశాల

శ్యామల

9

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ - 8 : అక్క నిర్మల, బావ రవిల సంరక్షణలో ఉంటున్న సంధ్యకు 'అట్టావా'లో ఉద్యోగం రాగా విజయ్‌కి తనకు జరిగిన వివాహ పూర్వాపరాలు గుర్తుకువస్తాయి. నిర్మలను చూడటానికి వచ్చినపుడే మనసులు కలిసి రిజిష్టరు మేరేజి చేసుకున్న విజయ్, సంధ్యల జీవితం సాఫీగా సాగుతుండగా, విజయ్ మిలటరీలో ఉద్యోగానికి లోగడే దరఖాస్తు చేసాడని తెలుసుకొని విస్తుపోతుంది సంధ్య. విజయ్ స్నేహితుడు రవితో నిర్మలకు పరిచయమౌతుంది. విజయ్‌కి ఎయిర్‌ఫోర్స్‌లో ఇంటర్‌వ్యూకి వెళ్ళి తిరిగివచ్చిన తరువాత, జాబ్ వస్తే జేరటానికి సంధ్య తన సంతోషాన్ని వ్యక్తపరుస్తుంది. విజయ్, సంధ్యలు కూతురుకు రాధా అని పేరు పెట్టుకుంటారు. తను ప్రేమించిన మీనా ముఖం మశూచికంవల్ల వికృతంగా మారటంతో సునీల్ సంధ్య సలహా తీసుకుంటాడు. 'ఆమ్‌స్టర్ డామ్' నగరంలో ట్రైనింగ్‌కు వెళ్ళిన విజయ్‌కి, రీనాతో ఆమె ప్రియుడు రాల్ఫ్‌తో పరిచయమవుతుంది. 'జిమ్' అనే యువకుని ప్రేమించి మోసపోయి వేశ్యా వృత్తిలో చేరిన 'సిల్వియా'ని విజయ్ ఆకర్షిస్తాడు.

విమానం క్రిందికి దిగి, రన్‌వే పైన పయనించి ఆగింది. విజయ్ దిగాడు. తెల్లని షర్ట్ పైన నేవీ బ్లూ టై రెపరెపలాడుతున్నది.

ఆరోగ్యం కుదుటబడగానే ట్రెయినింగ్ పూర్తిచేసుకొని స్వదేశానికి వచ్చాడు.

తల్లితండ్రులు, అత్తమామలు, స్నేహితులు అంతా కనిపిస్తున్నారు, గాంగ్‌వేలో నిలబడి. అదిగో సంధ్య! కాస్త ఎడంగా నిలబడి తననే చూస్తున్నది. విజయ్ దగ్గరవుతూనే అప్రయత్నంగా రెండడుగులు వేసింది. అంతే! ఇక నిగ్రహించుకోలేక అతని చేతుల్లో వాలిపోయి, అతని వక్షానికి తల ఆన్చి వెక్కి వెక్కి ఏడవసాగింది. తమ చుట్టూ అందరూ వున్నారన్న విషయంకూడా మరిచిపోయింది. ఎంత ప్రమాదంనించి బయట పడ్డాడు! ఇదే ఆలోచన!

విజయ్‌కీ గొంతు నిండుకొచ్చింది. ఆమె తల నిమురుతూ వుండిపోయాడు. "ఊరుకో సంధ్యా, ఊరుకో! నేను వచ్చేశానుగా..." అన్నాడు ఎట్లాగో గొంతు పెగల్చుకొని.

ఆ దృశ్యం చూస్తుంటే చుట్టూ వున్నవారికీ కళ్ళనీళ్ళు తిరిగాయి.

ఎలాగో తమాయించుకొని సంధ్య అతని చేతుల్లోనించి విడివడింది. తల్లితండ్రుల వద్దకు వెళ్ళి పాదాభివందనం చేశాడు.

రాధ తండ్రిని మరిచిపోలేదు. అతనిచేతుల్లోకి ఉరికింది నవ్వుతూ.

రెండు రోజులు మామగారి ఇంట్లో గడిపాక, భార్యని, పాపని తీసుకొని విజయవాడ వెళ్ళాడు విజయ్. అక్కడ కొద్దిరోజులు గడిపాక, తిరిగి బెంగుళూరులో డ్యూటీలో జాయిన్ అవవలసి ఉంది. ఇంకొక రెండు నెలల్లో బెంగుళూరులో ట్రెయినింగ్ పూర్తవుతుంది. ఆ తర్వాత ఎక్కడయినా పోస్టింగ్ వేస్తారు. అప్పుడు ఫామిలీని తీసుకు వెళ్ళవచ్చును.

సంధ్య ఒక్కర్తె ఉన్నపుడు సిల్వియా గురించి అంతా చెప్పాడు. కథ పూర్తయేసరికి ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"నేను మనసా, వాచా, కర్మా కూడా నీకు ఏ అపచారమూ చేయలేదు సంధ్యా. సిల్వియా నన్ను రూపంతో ఆకట్టుకుంది మొదట; మనో సౌందర్యంతో నా అభిమానం పొందింది; ఇక నిష్కామ సేవతో నా కృతజ్ఞతనూ గెలుచుకుంది.. బాధపడుతున్నావా ?"

"నా కోసం కాదండీ బాధ. ఆమెపట్ల సానుభూతి ఫీలవుతున్నాను. మిమ్మల్ని నాకు తిరిగి ఇచ్చింది. ఆ దేవతకు ఏమిస్తే ఋణం తీరుతుంది కనక ?" గాద్గదికంగా అంది.

"వచ్చే ముందు, 'నీ గుర్తుగా ఏదయినా ఇవ్వు'" అని అడిగాను.

'ఇవ్వకపోతే గుర్తుండనా ? ' అంది.

'అలాగని కాదు. రీనా, రాల్ఫ్ ఏమిచ్చారో చూడు' అని వాళ్ళిచ్చిన 'రెంబ్రాంట్' (సుప్రసిద్ధ డచ్ పెయింటర్) పెయింటింగ్ చూపించాను.

చటుక్కున దగ్గరకు వచ్చి, నా పెదవులకు తన పెదవులు కలిపి గట్టిగా ముద్దుపెట్టుకుంది. అదే మొదలు, చివర కూడా అంత సన్నిహితంగా రావటం ... 'ఎప్పుడయినా జీవితం నిస్పృహగా తోస్తే గుర్తు తెచ్చుకోవటానికి ఈ తీయని ముద్దు' అంది.

సంధ్యకి ఎక్కడో చదివిన మాటలు గుర్తు వచ్చాయి. "అతనడిగింది అత్యల్పం; ఆమె ఇచ్చింది అనల్పం."

"ఇక్కడికి వచ్చాక ఆమెకు ఉత్తరం రాశారా?" సంధ్యకి సిల్వియా పట్ల సానుభూతి, అభిమానం కలుగుతున్నాయికాని అసూయ అనిపించటంలేదు.

"ఆమె ఎక్కడ వుందని ఉత్తరం రాయను? ఆక్సిడెంట్ అయిన సందర్భంలో నాకోసమని జాక్సన్‌ని వదిలి వచ్చేసింది. ఆమె ముందు ముందు ఎక్కడ వుండాలనుకుంటున్నది, ఏం చేయాలనుకుంటున్నది ఎంత అడిగినా చెప్పలేదు. 'మనమధ్య ఉత్తరాలు ఎందుకు ?' అంది. 'ఈ జ్ఞాపకాలు చాలు నాకు; సంధ్య వున్నది నీకు' ఇక్కడికి రాగానే రాల్ఫ్‌కి, రీనాకి చలువరాతి శిల్పం—రాధాకృష్ణులది— పంపించాను, గుర్తుందా? అప్పుడు లెటర్ కూడా రాశాను, సిల్వియా అడ్రస్ తెలియజేయమని. కాని ఆమె వాళ్ళకుకూడా సమాచారం తెలియనివ్వలేదు. ఆ ఊరినించి వెళ్ళిపోతానన్నట్లు మాట్లాడింది."

"సృష్టిలో ప్రేమ పలువిధాలు; అనురాగస్రవంతి అనంతం" అంది సంధ్య.

మనసువిప్పి సంధ్యకి చెప్పుకోవటం, ఆమె అర్థం చేసుకోవటం విజయ్‌కి చాలా రిలీఫ్ కలిగించింది.

ఆరాత్రే వాళ్ళ అమ్మ అతనికి ఓ శుభవార్త చెప్పారు.

"సంధ్యా! ఆరోగ్యం జాగ్రత్త" అని మరీ మరీ చెప్పి బెంగుళూరు రైలెక్కాడు విజయ్. తనకు మరొక పాప ... సుకుమారమైన సంధ్య ఈ స్ట్రెయిన్‌కి తట్టుకోగలదా? పాపలంటే ఇష్టం వున్నా, సంధ్య ఆరోగ్యం గురించిన భయంతో అతను ఆ వార్తను పూర్తిగా ఎంజాయ్ చేయలేకపోయాడు.

* * *

రవికి, నిర్మలకు పెళ్ళయింది. ఎంతో ముందువెనకలాడింది నిర్మల పెళ్ళి చేసుకోవాలనే నిర్ణయానికి రావటానికి. పెళ్ళయితే తను నాలుగుగోడల మధ్య కట్టేసినట్లు, ఇంటి పనులు, వంట పనులు చూసుకుంటూ గడపాలేమో! అది తన స్వభావానికి సరిపడదు. కాని రవికి నిర్మల పట్ల వున్న ఆరాధన ఆమెకు తెలియకుండానే ఆమెలోనూ అటువంటి ఆరాధనే కలిగేటట్లు చేసింది. అందుకే 'తెలివితేటలతో, ప్రేమాభిమానాలతో సమస్యలు సాధించుకోలేక పోతానా' అని ధైర్యం చెప్పుకొని పెళ్ళికి ఒప్పుకుంది. ఆ సమయంలోనే రవికి సెంట్రల్ గవర్నమెంట్‌లో జాబ్ రావటం, ఢిల్లీకి వేయటం జరిగింది. అతనితోపాటు ఢిల్లీ వెళ్ళింది పెళ్ళవుతూనే.

ఇంట్లో ఊరికే కూర్చోవలసిన అవసరం కలగలేదు నిర్మలకి. ఢిల్లీలోని ఒక పెద్ద న్యూస్ పేపర్ సంస్థలో త్వరగానే జాబ్ దొరికింది.

రవికి, నిర్మలకి ఆఫీసు టైములు వేర్వేరు. రవికి పదినించి ఐదు వరకు ఆఫీసయితే, నిర్మలకి షిఫ్ట్‌ల ప్రకారం డ్యూటీ. ఇంటి పని భార్యే చేయాలని భర్త సంపాదించుకురావాలని వాళ్ళ అభిప్రాయం కాదు. ఎవరికి వీలయితే వాళ్ళు ఇంటి పనులు చేస్తున్నారు. ఇద్దరికీ వీలుకానివాడు హోటల్స్ ఉండనే ఉన్నాయి. నిర్మల ఊహించినట్లు సమస్యలు అంతగా తలెత్తటంలేదు. చిన్న


సిరి సంపదలకు నెలవు సుఫల ఎరువు
ప్రిల్డ్ 20:20
सुफला
SUPHALA
20:20:0
N·P·K
భారతావనిలో రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ) వారు ప్రప్రథమముగా "ప్రిల్డ్" పద్ధతిలో సంకీర్ణ రసాయనిక ఎరువు సుఫల (ANP) 20 : 20 అను పేరుతో విడుదల చేసినారు. ఈ "ప్రిల్డ్" రసాయనిక 20 : 20 ఎరువు, వారిచే ట్రాంబేలో ఆధునిక పద్ధతిలో క్రొత్తగా నిర్మింపబడిన కర్మాగారములో తయారు చేయబడినది.
ఈ ఎరువు భారతదేశములో
మొట్ట మొదటిసారిగా ప్రిల్స్‌రూపములో
తయారుచేయబడుచున్నది.
మొక్కలకు అత్యధికముగాను, త్వరగాను పోషకపదార్థములు అన్ని దశలలోను అందించుటకు ఒకే పరిమాణముగల ప్రిల్స్ రూపములో యుండి, మంచి శక్తివంతముగా తయారుచేయబడుచున్నది, 20 : 20.
ఈ ఎరువు ఆహార పంటలకు, వరి, జొన్న, సజ్జ మరియు పొగాకు, ప్రత్తి, మిరప వాణిజ్య పైరులకు ఉత్తమమైనది. రైతుల ఉత్తమ ఎన్నిక ఆర్.సి.ఎఫ్. వారి ప్రిల్డ్ 20 : 20.
RCF
రాష్ట్రీయ కెమికల్స్
& ఫెర్టిలైజర్స్ లి.
5-10-173 ఫతేమైదాన్ రోడ్
హైద్రాబాద్ 500004



చిన్న సమస్యలు ఎదురయినా, తేలికగానే సమసి పోతున్నాయి.

రవికి ఎప్పుడూ నిర్మల సుఖం గురించి ఆరాటం. నిర్మలకీ ఎప్పుడూ రవి ఆనందం ముఖ్యం. 'నేనేం సంతోషం అనుభవిస్తున్నాను' అనే ప్రశ్నకి బదులు 'నేను అవతలి వ్యక్తికి ఏం సంతోషం ఇవ్వగలుగుతున్నాను' అని ప్రశ్నించుకో గలిగితే వివాహజీవితంలో సమస్యలు ఏముంటాయి?!

నిర్మలకు పాప కలిగినప్పుడు కూడా ఏమంత అవస్థపడలేదు. పురిటికి పుట్టింటికి వెళ్ళలేదు. అత్తగారు పురిటికి నెల ముందరే ఢిల్లీ వచ్చి సాయంగా ఉన్నారు. డెలివరీ రోజు వరకు ఆఫీసు పని చూసుకుంటూనే ఉంది నిర్మల. పాపకు మూడవ నెల రాగానే, అత్తగారు వెళ్ళిపోయారు, అక్కడ మామగారికి, పిల్లలకు ఇబ్బంది అవుతుందని. ఊరంతా తిరిగి 'వర్కింగ్ మదర్స్' పిల్లలను చూసుకోవటానికి ఉన్న సంస్థల గురించి వాకబుచేశాడు రవి. అన్నిట్లోకి మంచిదన్న దానిలో పాపని, నిర్మల దింపి వెళ్తుంది ఆఫీసుకి వెళ్ళేముందు. వర్క్ నించి ఎవరు ముందు తిరిగి వస్తే వాళ్ళు తీసుకువస్తారు పాపని యింటికి. షిఫ్ట్ సిస్టమ్ వలన నిర్మల లేని సమయాల్లో రవి యింట్లో ఉండే టైం చాలానే ఉంటుంది. ఆ సమయం పాపతో గడపటం అతనికీ తృప్తిగా ఉంది.

రెండు జీతాలు ఉండటం వలన వాళ్ళు హాయిగా ఉంటున్నారు. మామగారిది పెద్ద సంసారం, వాళ్ళకీ బాగా సాయం చేయగలుగుతున్నారు

వాళ్ళ వైవాహిక జీవితం ఆధునికంగా, నిండుగా, సాఫీగా సాగిపోతున్నది.

* * *

విజయ్ తిరిగి రొటీన్‌లో పడిపోయాడు. రోజంతా ఊపిరి సలపని ప్రోగ్రామ్ - ఎక్సర్‌సైజులు, కోర్స్‌వర్క్, ప్రాక్టికల్ వర్క్.

'సిమ్యులేటర్ ప్లేన్' (మామూలి విమానం వలెనే ఉంటుంది కాని, ఇంజన్స్ ఉండవు. పైకి లేవకుండా నేలపైనే ఉంటుంది. ట్రెయినింగ్‌కి వాడ్తారు దానిని)లో కూర్చొని శత్రువులను ఎదుర్కొంటున్నట్లు అభినయించటం, వారినించి రక్షించు కుంటున్నట్లు ప్రవర్తించటం – అంతా చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంది.

ట్రెయినింగ్ పూర్తయింది. విజయ్‌కి ఉద్యోగం ఢిల్లీలో వేశారు.

అక్క ఉన్న ఊరికే తాను వెళ్ళవలసి రావటం ఆనందం కలిగించింది సంధ్యకి.

క్వార్టర్ కోసం ఎదురు చూస్తూ రవి యింట్లోనే ఉన్నారు విజయ్, సంధ్య, రాధ.

చాలా రోజుల తర్వాత తిరిగి విజయ్‌తో కలిసి ఉండటం! సంధ్యకు రోజులు నిమిషాల్లాగా దొర్లి పోతున్నాయి. రోజూ ఉదయమే ఏడున్నరకి వెళ్ళి, మధ్యాహ్నం ఒకటిన్నరకు వచ్చేస్తాడు విజయ్. చాలా రోజులు భార్యాభర్తలు విడిపోయిఉన్నారేమో, ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ గడిపేస్తున్నారు సమయమంతా. నిర్మల కూతురు సుధ, సంధ్యకు బాగా చేరిక అయింది. రాధ, సుధల ఆటపాటలతో ఇల్లు కళకళ లాడుతున్నది.

కాని కాలవాహిని ఎప్పుడూ ఒకే రీతిగా ప్రవహించదు. ఒక్కోమారు ఉధృతంగా, ఒక్కోమారు నిదానంగా ప్రవహించటం దాని స్వభావం. చల్లని నీటిని త్రాగటానికి యిస్తుంది జనానికి. ఆ నీటితోనే పొంగి వచ్చి ఊళ్ళనే ముంచేస్తుంది మరోసారి.

తూర్పు పాకిస్తాన్ 'బాంగ్లాదేశ్' గా మారింది. పాకిస్తాన్ సైన్యం అక్కడ కావిస్తున్న హింసాకాండకు తట్టుకోలేక ప్రతిరోజు వేలాది ప్రజలు సరిహద్దు దాటి భారతదేశంలోకి వస్తున్నారు. పరిస్థితి అల్లకల్లోలంగా వుంది.

ఏ నిమిషాన్నయినా ఇండియా యుద్ధంలోకి ప్రవేశించవలసిరావచ్చును. ఆర్మీ అంతా సంసిద్ధులయి వున్నారు. వాతావరణం 'టెన్స్'గ వుంది.

'సిమ్యులేటర్ ప్లేన్స్'లో వెళ్తున్నట్లు, బాంబ్స్ వేస్తున్నట్లు – ఇటువంటి ట్రెయినింగ్ పైలట్స్‌కి ముమ్మరంగా యిస్తున్నారు. విజయ్ ట్రెయినింగ్ ఎక్కువ 'టెలికమ్యూనికేషన్స్'లో. ఎయిర్‌పోర్ట్‌లో వుండి, పైన వెళ్తున్న ఫైటర్ ప్లేన్స్‌లోని పైలట్స్‌కి సూచనలు యివ్వాలి ఒక్కోమారు. విమానాల్లో పైలట్స్‌తో కలిసి వెళ్ళి పని చేయవలసివుంటుంది ఒక్కోమారు.

లంచ్ తీసుకున్నాక తిరిగి ఎయిర్‌పోర్ట్‌కి వెళ్తున్నాడు విజయ్ ఇప్పుడు. అక్కడ తోటివారితో చర్చలు, లేటెస్ట్ పొజిషన్ గురించి సమాచారం ఇవన్నీ తెలుసుకొని యింటికివస్తాడు. సాధారణంగా సాయంత్రాలు క్లబ్‌లో గడపటం ఎయిర్‌ఫోర్స్ వాళ్ళ అలవాటు. చీట్లపేక, టెన్నిస్ వగైరా ఆటలతోపాటు డ్రింక్స్ కూడా సప్లై అవుతాయి అక్కడ : ఒంటరిగా వచ్చేవాళ్ళు, జంటలుగా వచ్చే వాళ్ళు – అంతా ఉన్నారక్కడ :

విజయ్‌కి క్లబ్‌కి రెగ్యులర్‌గా వెళ్ళే అలవాటు లేదు. ఒకమారు సంధ్యని తీసుకువెళ్ళాడు.

సంధ్యకి అటువంటి సొసైటీ చూడటం అదే మొదలు.

స్త్రీలు, పురుషులు చాలా మంది బల్లల వద్ద కూర్చొని ఉన్నారు. చాలా వరకు స్టైలిష్‌గా ఉన్నారు. ప్రతి టేబుల్ పైన సీసాలు, గ్లాసులు, వాటిలో రంగు రంగుల ద్రవాలు ఉన్నాయి. బేరర్స్ అటు, ఇటు తిరుగుతున్నారు.

ఆ హాలంతా సిగరెట్ పొగ అలుముకొని ఉంది. కాంతివంతమైన లైట్లు వెలుగుతున్నా, పొగ వలన డిమ్‌గా ఉంది.

రికార్డ్‌ప్లేయర్‌లో 'జాజ్' సంగీతం విన వస్తున్నది.

కొన్ని టేబుల్స్ పైన కరెన్సీ నోట్లు ఉన్నాయి. అక్కడ పేకాట జోరుగా సాగుతున్నది.

గోడలకు ఆనించిన పొడుగాటి సోఫాల ముందు చిన్న బల్లలు, వాటి పైన మాగజైన్స్ వున్నాయి.

లోనికి వస్తూనే విజయ్‌ని పలకరించాడు ఒక మిత్రుడు.

"సంధ్యా, మీట్ స్క్వాడ్రన్ లీడర్ అరుణ్ అరోరా – అరుణ్, మై వైఫ్ సంధ్య" అని పరిచయం చేశాడు.

"నమస్తే" అంది సంధ్య.

"నమస్తే మిసెస్ విజయ్! మీకు ఓ డ్రింక్ తీసుకువస్తాను. ఏం తీసుకుంటారు ?"

"నో, థాంక్స్. అలవాటులేదు."

"కనీసం టీ తీసుకోవాలి" అని బేరర్‌ని పిలిచి చెప్పాడు. విజయ్‌కి, తనకు రెండు గ్లాసులలో విస్కీ, సోడా కలిపి తెచ్చాడు.

విజయ్ కంపెనీకోసం ఎప్పుడయినా డ్రింకింగ్, స్మోకింగ్ చేస్తాడని తెలుసు సంధ్యకి. ఆమెకి అదీ ఇష్టంలేకపోయినా, దానికికూడా అడ్డుపెడితే చాదస్తంగా వుంటుందేమోనని ఊరుకుంటుంది.

బేరర్ తీసుకువచ్చిన టీ సంధ్యకి అందించాడు

ఇది ఒక పాంథశాల

అరుణ్. ముగ్గురూ మూలగా వున్న ఓ సోఫాలో కూర్చున్నారు. ఇంకా కొందరు పరిచయస్థులు వాళ్ళను జాయిన్ అయినారు. అందరికీ భార్యను పరిచయం చేశాడు విజయ్. ఇద్దరు ఆర్మీవాళ్ళు కలిస్తే మాట్లాడేది ఒకటే టాపిక్ — 'యుద్ధం వస్తుందా ? రాదా?' అంతా ప్రస్తుత పరిస్థితి గురించి డిస్కషన్‌లో పడ్డారు. సంధ్య వింటూ, చుట్టూ చూస్తూ కూర్చుంది.

దూరంగా ఓ టేబుల్ వద్ద —

డ్రింక్ వలన కాబోలు, కళ్ళు ఎర్రబడ్డాయి ఒకతనికి. తీవ్రంగా మరొకతనితో ఏదో అంటున్నాడు అతనూ తాగినట్లే ఉన్నాడు. ఘాటుగా మాట్లాడుతున్నాడు ఇద్దరూ ఒకరి మీదికి ఒకరు రాబోయారు ఆవేశంలో. చుట్టు ప్రక్కలున్న వాళ్ళు ఇద్దరినీ చెరో వైపుకీ తీసుకు వెళ్ళారు. అంతటితో ఆ పోట్లాట ముగిసింది.

సంధ్య విస్మయంగా చూసింది ఇదంతా. వాళ్ళిద్దరూ విద్యావంతులే! బాధ్యతాయుతమైన ఉద్యోగాలలో ఉన్నవాళ్ళే! అయినా ఒళ్ళుమరచి పోట్లాడుకున్నారు; కొట్టుకోబోయారు. తాగుడు మైకంలో ఏం చేస్తున్నదీ వాళ్ళకే తెలియలేదు. ఆల్కహాల్‌కి మనిషి ప్రవర్తన పైన ఇంతటి ప్రభావం ఉందా ? విచక్షణా జ్ఞానం నశింపజేసే ఆ ద్రవాలంటే ఎందుకో అంత మక్కువ ? విజయ్‌కి లిక్కర్స్ అలవాటులేదు. కాని నలుగురిలో కాదనడు. ఈ సొసైటీలో, డబ్బు విస్తారంగా సంపాదించే ఈ మనుష్యుల మధ్య మసులుతున్నపుడు సోషల్ డ్రింకింగ్ క్రమంగా అలవాటుగా మారటం కష్టం కాదేమో ! ?

సాలోచనగా విజయ్ వైపు చూసింది. అతని చేతిలోని గ్లాసులో డ్రింక్ దాదాపు పూర్తిగా ఉంది. విజయ్ అందరివంటి సామాన్యమైన వ్యక్తి కాదు — నిగ్రహం ఉంది; వివేకం ఉంది — అతన్ని గురించి తను ఆందోళన చెందవలసిన అవసరం లేదు... సగర్వంగా అనుకుంది.

విజయ్‌వైపు సంధ్య ఆరాధనగా చూడటం గమనించాడు అరుణ్ ఆరోరా.

"ఏమండీ, మీ ఆయన ఎంత అందంగా కనబడుతున్నాడేమిటి? అలా రెప్ప వాల్చకుండా చూస్తున్నారు!" కొంటెగా అడిగాడు.

సిగ్గుతో ముఖం కందిపోయింది సంధ్యకి. విజయ్, ఇతరులు అరుణ్ మాటలకు నవ్వారు. సంధ్య సిగ్గుపడి ముఖం దించుకోవటంతో ఇంకా నవ్వారు.

'ఊరుకోమన్న'ట్లు విజయ్ చేయిపైన గట్టిగా గిల్లింది సంధ్య.

"అబ్బా!" అన్నాడు విజయ్.

"ఏమయింది ?" అడిగాడు ఒక మిత్రుడు.

"చీమ కుట్టిందికాబోలు" అని సర్దుకోబోయాడు విజయ్.

"అందమైన మీ వేళ్ళు గిల్లితే అపురూపంగా ఫీలవక బాధపడతాడేమిటి విజయ్ ?" అన్నాడు అరుణ్.

"ఆ గిల్లినవి వేళ్ళు, పెదిమలు కావు — అని బాధ కాబోలు." మరొకతను అన్నాడు. అంతా మళ్ళీ నవ్వారు.

ఇంత చనువుగా దగ్గర స్నేహితులయిన రవి, సునీల్ కూడా మాట్లాడరు. వీళ్ళు ఇదేమిటి ?! ఇక్కడి వాతావరణమే వేరు !

బిలియర్డ్స్ ఆడటానికి ప్రక్క గదిలోకి పిలిచారు విజయ్‌ని ఎవరో. సంధ్య మాగజైన్స్ చూస్తూ అక్కడే కూర్చుంది.

ఒక్కర్తే కూర్చోనవసరంలేకుండా ఎవరో ఒకరు — స్త్రీలు, పురుషులు కూడా — వచ్చి పలకరిస్తూనేవున్నారు. అందరూ ఇన్‌ఫార్మల్‌గా, స్నేహంగా మాట్లాడుతున్నారు. అంతలో విజయ్ వచ్చాడు. ఇద్దరూ యింటికి వెళ్ళిపోయారు.

"క్లబ్ ఎలా వుంది ?" అని నిర్మల అడిగితే ఏమీ చెప్పలేకపోయింది అక్కడి స్నేహపూరిత వాతావరణం ఆమెకు నచ్చింది. కాని స్త్రీ, పురుషుల మధ్య నున్న అతి చనువు, డబ్బుతో పేకాట, తాగుడు ఇవన్నీ నచ్చలేదు.

* * *

అమర్నాడే భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం మొదలయింది.

వార్త విన్న సంధ్య గుండె దడదడలాడింది.

యుద్ధం ఎప్పుడూ ఆనందదాయకంకాదు. ఈ రోజుల్లో యుద్ధమంటే అపారమైన ప్రాణనష్టం; ధననష్టం.

విజయ్ ... తన ప్రాణంలో ప్రాణం, ఇంకా చెప్పాలంటే ప్రాణాధికం ... ఈ యుద్ధంలో పాల్గొంటాడు.

వేలాదిగా వచ్చిపడుతున్న బాంగ్లాదేశ్ 'రెఫ్యూజీ'ల కథలు వింటుంటే, ఇటువంటి అమానుషాలు సాధ్యమా అని హృదయం చలించే మాట వాస్తవం. ప్రక్క యిల్లు తగలబడి పోతుంటే, 'మన యిల్లు కాదుగా' అని ఊరుకోలేం కదా! బంగ్లాదేశ్ విముక్తికి చేతనయినది చేయటం భారతదేశపు కర్తవ్యం. ఆ కర్తవ్యాన్ని నెరవేర్చే బాధ్యత సైన్యానిది.

దేశ సరిహద్దుల రక్షణ భారమూ సైన్యందే.

ఆ సైన్యంలో మూడు దళాలు — భూ, జల, వైమానిక దళాలు.

వైమానిక దళంలో ఒకడు విజయ్.

ఈ రోజుల్లో యుద్ధాల్లో ఎయిర్‌ఫోర్స్‌కి వెనకటికంటె ఎక్కువ ప్రాముఖ్యం ఉంటున్నది. శాస్త్రవిజ్ఞానం అధికమవుతున్నకొద్దీ, యుద్ధాలు మరీ భయంకరంగా అవుతున్నాయి.

విజయ్ — తన రాధకు తండ్రి — ఈ యుద్ధంలోకి వెళ్తున్నాడు.

తల్లితండ్రులను కనిపెట్టుకొని ఉండవలసిన పెద్దకొడుకు విజయ్, మృత్యువుతో చెలగాటమాడటానికి సిద్ధమవుతున్నాడు.

తనకింత దిగులుగా ఉందా, అతను మాత్రం ఎంతో ఉత్సాహంగా ఉన్నాడు! అతనేకాదు, అతని కొలీగ్స్ అందరిలోనూ యుద్ధోత్సాహం ప్రబలింది!

దేశం కోసం ఉత్సాహంగా ముందుకి ఉరుకుతున్న ఈ సేనావాహిని రాబోయే రోజుల్లో ఏం కానున్నదో ?! బతికి బయటపడేదెందరో ? వికలాంగులుగా మిగిలేదెందరో ? ప్రాణాలు కోల్పోయేదెందరో ? ఎందరు తల్లితండ్రులకు పుత్రశోకం మిగులుతుందో ? ఎందరు బిడ్డలకు తండ్రులు లేకుండా అవుతారో ? చిట్టితల్లి రాధ, ఇంకా ఈ ప్రపంచంలోనికి రాని మరో చిన్నారి - వాళ్ళ జీవితాలు ఎలా ఉంటాయో ?

కన్నీరు కారుస్తూ కూర్చుండిపోయిన సంధ్యను నిర్మల కోప్పడింది. "నీవు ఇలా అధైర్యంగా ఉంటే విజయ్ ఎంత బాధపడ్తాడో ఆలోచించావా ? పసిపిల్ల రాధ చూడు, ఎట్లా భయంగా చూస్తున్నదో ? నీ ఆరోగ్యం విషయం ఏమిటి? రిస్క్ లేదని నేననను. కాని రిస్క్‌కి సిద్ధపడి ఈ కెరీర్ ఎన్నుకున్నాడు విజయ్. ఇప్పుడతన్ని నవ్వుతూ పంపించాలి కాని, ఇట్లా ఏడవటం ఫూలిష్ ! సంధ్యా, ఏమీ అవనిదే ఈ బాధ ఏమిటి ? యుద్ధం అయిపోతూనే నీ విజయ్ నీ దగ్గరకు వస్తాడు, చూస్తూ ఉండు !" ఎంత ధైర్యం చెప్పినా ఏడుస్తూనే ఉంది.

విజయ్ సాయంత్రం వచ్చే వేళకి లేచి ముఖం కడుక్కొని చీర మార్చుకుంది. అతనికి తన భయం, దిగులు తెలియకూడదు అని గట్టిగా నిశ్చయించుకొని చిరునవ్వుతో ఎదురు వెళ్ళింది.

"సంధ్యా, రేపే ఫ్రంట్‌కి వెళ్ళమని ఆర్డర్స్ వచ్చాయి!" వస్తూనే అన్నాడు.

ఏదో అనాలనుకుంది కాని, గొంతులో ఇనప వేళ్ళు గుచ్చుకుంటున్న భావన.

"దేశంకోసం ఏదయినా చేయగలిగే అవకాశం నాకు వచ్చింది సంధ్యా! ఈ లైన్‌లోకి రావటం అదృష్టం కదూ ?"

ఇక నిగ్రహించుకోలేకపోయింది సంధ్య. చేతుల్లో ముఖం దాచుకొని వెక్కి వెక్కి ఏడవ సాగింది.

తెల్లబోయాడు విజయ్. "సంధ్యా! సంధ్యా!" ప్రక్కనే కూర్చొని అనునయంగా పిలుస్తూ, బలవంతాన ముఖంపై నుంచి చేతులు తీసేసి ఒళ్ళోకి లాక్కున్నాడు.

కమ్మని కావ్యం

చూపులు విరితూపులుగా
నవ్వులు రాగమ్ములుగా
పదములు తాళమ్ములుగా
రూపులు గానమ్ములుగా
సంగీత సుందరి స్వర కుసుమ మంజరి.

శబ్దం ఒక సుందర సోయగంగా
అర్థం ఒక అమృతపు సోనగా
భావం నవరస మధురిమగా
శైలోక శైలూషి విన్యాసంగా
సాహిత్యం ఒక వీణాధరి సరస్వతి.

ఈ రెండూ కలిసి కవిమదిలో కమలాడితే
కమనీయ కావ్యం ఇల విలసిల్లు
శిలలనే కరిగించు శివునే మెప్పించు
ఆ కావ్యమే ఆ చంద్రతారార్కమై వెలుగు.

— "సుచంద్ర"

సినిమా విశేషాలు -జి. వి. జి.



'ముత్తయిదువ'లో పద్మనాభం, రమాప్రభ

ముడి ఫిలిమ్ కొరతవల్ల పరిశ్రమకు ఇబ్బంది

నలుపు – తెలుపు, కలర్ పాజిటివ్, సౌండ్ నెగిటివ్ ఫిల్మ్స్ కొరతవల్ల దక్షిణ భారతంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 651 చిత్రాలు ఎన్నో ఇబ్బందులకు గురి కావలసి వచ్చింది. 229 తమిళం, 139 తెలుగు, 138 మలయాళం, 126 కన్నడం, 11 హిందీ, 8 ఒరియాచిత్రాలు పనులు చాలా వరకు స్తంభించి పోయాయి. ఈ ఫిల్మ్‌లను సరఫరా చేసే ఏకైక సంస్థ ప్రభుత్వాధీనంలో ఉన్న హిందూస్థాన్ ఫోటో ఫిల్మ్స్ ఫాక్టరీ. ఆ మధ్య కార్మికుల సమ్మె కారణంగా ఈ ఫాక్టరీ లాకౌట్ ప్రకటించింది. అసలీ ఫాక్టరీ నెలకు 40 వేల రోల్సే ఉత్పత్తి చేయగలుగుతోంది. కాని, ప్రతి నెలా 55 వేల రోల్స్ తెలుపు – నలుపు, సౌండ్ ఫిల్మ్స్ అవసరం ఉంది.

పెట్రోలుబంకులో 'బన్ను'

మీనంబాకం విమానాశ్రయం సమీపంలో ఊరికి చివరగా ఉన్న ఓ పెట్రోల్‌బంక్ వద్ద వరుసగా ఎన్నో కార్లు ఆగి ఉన్నాయి. ఉద్యోగం కోసం పొట్ట చేతిలో పట్టుకొని పట్టణం వచ్చిన హరి (చంద్రమోహన్) అటుగా వెళ్తూ, ఆ బంక్‌లో బారులు తీరినట్లున్న కార్లవంక చూసి విస్తుపోయాడు. ఓ డ్రయివర్‌ని, "సార్, ఊళ్ళో ఇంకెక్కడా పెట్రోల్ దొరకడం లేదా? ఈ బంక్ దగ్గర ఇన్ని కారులు ఆగి ఉన్నాయేమిటి ?" అని అడిగాడు.

"ఊర్నిండా బంక్‌లూ ఉన్నాయ్. ఆ బంక్‌ల నిండా పెట్రోలూ ఉందయ్యా. కాని, అన్ని బంకుల్లోనూ 'బన్ను' ఉండదే !" అని జవాబిచ్చాడా డ్రయివర్.

హరికేం అర్థంకాలేదు. "అంటే – ఈ బంకులో బన్నులూ, బిస్కెట్లూ కూడా అమ్ముతారా, సార్ ?"

"బన్నులమ్మడం కాదయ్యా. వెన్న – బిస్కెట్టు లాంటి 'బన్ను' మాకు పెట్రోలు అమ్ముతోంది. అటు చూసుకో ... చెదిరిపోతుంది నీ కన్ను !"

అటు చూసి హరి అదిరి పడ్డాడు. ఓ అందమైన అమ్మాయి పెట్రోల్ పోస్తోంది! ఆమె మాధవి.

"నాయికకు నాయకుడు పరిచయమయ్యే గమ్మత్తు సన్నివేశం," అన్నారు డైరెక్టర్ కొమ్మినేని. "ఇటీవలే బెంగళూరులో మూడు పాటలు, పతాక సన్నివేశాలు చిత్రీకరించాం," అని తెలియజేశారు శ్రీ సీతారామా ఆర్ట్ పిక్చర్స్ అధినేత యు.ఎస్.ఆర్. మోహన్‌రావు. జంధ్యాల సంభాషణలు, జె.వి. రాఘవులు సంగీతం, మోహన్‌కృష్ణ ఛాయగ్రహణం ఇతర ఆకర్షణలు. ఈ వర్ణచిత్రం పేరు "బొమ్మా బొరుసే జీవితం."

"డార్లింగ్, భయపడుతున్నావా ? ఇలా చూడు ... నా పేరేమిటి ? విజయ్ – పేరుకి తగ్గట్లే విజయంతో తిరిగి వస్తాను. నామాట నమ్మవూ ? ప్లీజ్, ఊరుకో, భయపడకు సంధ్యా ! నాకేం కాదు ... నువ్విలా ఏడుస్తూవుంటే లోపలున్న పాపాయికి కోపం రాదూ ? 'మా అమ్మని ఎందుకు ఏడిపిస్తున్నావు ?' అంటోంది చూడు." తను వింటున్నట్లే అన్నాడు.

నవ్వేసింది సంధ్య. కళ్ళలో నీళ్ళు ... పెదవులపైన నవ్వు ... చిత్రమైన సౌందర్యం విరిసింది ఆమె ముఖంలో. ముగ్ధుడయి చూశాడు విజయ్. "అదీ, అలా నవ్వుతూవుండాలి ! దట్స్ ఎ స్వీట్ గర్ల్" అంటూ సుతారంగా ముద్దు పెట్టుకున్నాడు.

* * *

వైమానిక దళం యుద్ధంలో నిర్వహించవలసిన పాత్ర చాలా వుంది. శత్రురాజ్యం లోనికి వెళ్ళి వాళ్ళ విమానాలు పడగొట్టటం ఒకటి; మన దేశంలోకి వచ్చిన వాటిని పడగొట్టటం ఒకటి; గ్రౌండ్ ఆర్మీకి సపోర్ట్‌గా వుండి వాళ్ళ ఎటాక్స్‌లో సాయం చేయటం మరొకటి.

ఎయిర్‌పోర్టులో గ్రౌండ్ కంట్రోల్ వద్ద ఒక పెద్ద స్క్రీన్ వుంటుంది. ఆకాశంలో తిరిగే విమానాలన్నీ చిన్న చుక్కలవలె ఆ స్క్రీన్ మీద కనిపిస్తాయి. గ్రౌండ్ కంట్రోలర్స్ ఆ స్క్రీన్‌ని చూస్తూ, పైన వెళ్తున్నవాళ్ళకి వైర్‌లెస్‌లో

ఇది ఒక పాంధశాల

సూచనలు ఇస్తారు. ఆ స్క్రీన్ వద్ద కూర్చొని పని చేస్తున్నాడు విజయ్.

లాహోర్ వద్దనున్న ఒకచోట పాకిస్తాన్ టాంక్స్ సిద్ధంగా ఉన్నాయని తెలిసింది. మన ఆర్మీ తమ వద్దనున్న టాంక్స్‌తో వాటిని ఎదుర్కొవటానికి సిద్ధపడింది. ఎయిర్‌ఫోర్స్‌వి 'ఫైటర్ ప్లేన్స్' కూడా పైనించి వచ్చి టాంక్స్‌ను నాశనం చేయటానికి తోడ్పడాలని నిశ్చయమయింది.

నాలుగు ప్లేన్స్ సిద్ధమయినాయి. ఒక్కో విమానంలో ఒక్కొక్క పైలట్ ఉన్నాడు. స్క్వాడన్ లీడర్ కపూర్ మొదటి విమానంలో ఉన్నాడు. తక్కిన ముగ్గురు పైలట్స్‌కి అతను లీడర్.

మొదటి విమానం సడెన్‌గా, పాకిస్తాన్‌లోకి ప్రవేశించింది. వాళ్ళు తమ విమానాన్ని సిద్ధపరచి దాన్ని వెంటాడేందుకు పంపించెలోపలే, టాంక్స్ ఉన్నచోట కాస్త క్రిందికి దిగి బాంబు డ్రాప్‌చేసి, క్షేమంగా భారతదేశంలోకి తిరిగి ప్రవేశించింది.

జరుగుతున్నది శత్రువులకు అర్థమయేలోపలే రెండవ విమానం – ఆ వెనువెంటనే మూడవది వచ్చి బాంబు చేసి, సురక్షితంగా తిరిగి వెళ్ళిపోయాయి.

అన్ని టాంక్స్ నాశనం చేయాలనేదికాదు వాళ్ళ ఉద్దేశం. కొన్నయినా పడగొడితే శత్రు సైన్యంలో అధైర్యం వ్యాపిస్తుందని, అప్పుడు గ్రౌండ్ ఆర్మీ ముందుకి వెళ్ళి వాళ్ళను జయించగలదని ఆశ.

నాలుగవ విమానం కూడా వచ్చి బాంబు చేసింది. వెనకగా శత్రు విమానం వెంటపడటం తెలుస్తూనేవున్నది. వైర్‌లెస్‌లో గ్రౌండ్ కంట్రోల్ వాళ్ళూ చెప్తూనేవున్నారు బాంబు డ్రాప్‌చేసి వెంటనే తిరిగి రాబోయాడు పైలట్. శత్రు విమానంనించి విసిరిన 'మిస్సైల్' వచ్చి తగలనే తగిలింది. అతనికి ఏమీ కాలేదుకాని, విమానం వెనక భాగంలో మంట లేచింది. అదృష్టవశాత్తూ మంటకు, విమానంలోని పెట్రోలుకూ చాలా దూరం వుంది.

"మంటలు ఎప్పుడయినా పెట్రోల్ టాంక్‌కి తగలవచ్చు, అప్పుడు విమానం మొత్తం క్షణంలో మండిపోయి కూలిపోతుంది. విమానం వదిలేసి నీ ప్రాణాన్నయినా రక్షించుకో. బయటకు వచ్చేయి" అన్నారు గ్రౌండ్ కంట్రోల్‌వాళ్ళు.

"మంటకి, ఇంధనానికి మధ్య దూరం వుంది. క్షణాలమీద తిరిగి తీసుకువస్తాను ... ఎయిర్‌క్రాఫ్ట్ వదిలేయటం అనవసరం" అని జవాబిచ్చాడు ఆ పైలట్.

"ఓకె. నీకు ఆ ధైర్యం వుంటే అలాగే చేయి" అన్నాడు కపూర్.

[ఇంకా వుంది]



యస్.కృష్ణమూర్తి సమర్పించు
వీనస్ కంబైన్స
అండమాన్ అమ్మాయి
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: వి.మధుసూదనరావు
నిర్మాతలు: టి.గోవిందరాజన్, టి.ఎమ్.కిట్టు
రచన: ఆచార్య ఆత్రేయ
సంగీతం: కె.వి.మహదేవన్
నవయుగ



'వేటగాడు'లో రామారావు, నాగేష్

తుఫాను బాధితులకు విరాళాలు

మే 12న మరోసారి ప్రకృతి వికటాట్టహాసం చేసింది. తుఫాను తాకిడికి కోస్తా ప్రాంతాలలో విపరీతమైన జననష్టం, ఆస్తినష్టం సంభవించాయి. బాధితులకు సహాయపడడానికి ఎప్పటిలాగే పలువురు ప్రముఖులు ముందుకు వచ్చారు. డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు, విజయచందర్ చెరి పదివేల రూపాయలు, దర్శక నిర్మాత వి. బి. రాజేంద్రప్రసాద్ కోస్తా తుఫాను బాధితులకు అయిదువేలు, తమిళనాడు తుఫాను బాధితులకు అయిదువేలు, డి. వి. ఎస్ రాజా అయిదువేలు, దుక్కిపాటి మధుసూదనరావు అయిదువేలు, దాసరి నారాయణరావు అయిదువేలు, సుబ్బరామిరెడ్డి పదివేల నూట పదహార్లు విరాళాన్ని ప్రకటించారు. జయచిత్ర తన బృందంతో హైదరాబాద్‌లో నృత్య ప్రదర్శన ఇచ్చి, వసూలైన మొత్తాన్ని ముఖ్యమంత్రి తుఫాను బాధితుల నిధికి సమర్పించనున్నట్లు తెలియజేశారు.

నటీనటుల వివాహం

మలయాళ నటీనటులు జయభారతి, సతార్ మే 16న తిరుచ్చూర్‌లో పరిణయమాడారు. "రత్తవిల్లాద మనిషి" అనే మలయాళ చిత్రంలో జయభారతి కామప్రకోపం గల యువతిగా నటిస్తోంది. ఎర్నాకుళం వద్ద ఔట్‌డోర్ షూటింగ్‌లో ఆమె బీడీ తాగే సన్నివేశంలో డోకు వచ్చి, కాస్సేపు స్పృహతప్పి పడిపోయింది.

సినిమా

"నరుడా ఏమి నీ కోరిక"లో ఓట్ల కోసం పాట్లు

చిరంజీవి (ఎ. ఎన్. ఆర్.), వినాయకం (రావు గోపాలరావు) ఎలెక్షన్‌లలో నిలబడడానికి నిర్ణయించుకున్నారు.

వినాయకం ప్రచార నిమిత్తం ప్రజలను సందర్శించి, ఇలా ఉపన్యాసం ఇవ్వడం ప్రారంభించాడు. "ఓటరు మహాశయులు యావన్మందికీ సవాలుచేసి, ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. నాయకుడనేవాడు పుడతాడుగాని, ఫ్యాక్టరీలో తయారయ్యే ముడిసరుకు కాదు. ఎలెక్షన్‌లలో పోటీ చేసిన ప్రతివాడూ నాయకుడు కాడు; కాలేడు. ఓటు యొక్క విలువేమిటో, ఈ మహాజనుల యొక్క మనస్తత్వమేమిటో కు రకుంకవి — నీకేం తెలుసు?" అని చిరంజీవిని ఉద్దేశించి వ్యాఖ్యానించాడు.

ఆ వ్యాఖ్యానాన్ని ఖండిస్తూ చిరంజీవి "మిస్టర్ పెద్దకుంకా! నోట్లతో ఓట్లు సంపాదించటం నీకు తెలుసని నాకు తెలుసు. నిజానికి నువ్వింత ఆస్తి ఎలా సంపాదించావో, నీ నిజస్వరూపం ఏమిటో ఈ జనానికి తెలిస్తే, బుల్లోడి బండారం బయటపడుతుంది. ఒకనాడు నువ్వు కొనగొగిన ఓటు—ఈనాడు నీ అధికారానికి, అహంకారానికి రోకటి పోటౌతుంది," అన్నాడు.

"మీ అదరాభిమానాలు ఉండబట్టి, నా రోజులు బాగుండబట్టి నేను కొంత ఆస్తి సంపాదించుకున్నాను. ఇప్పుడు నన్ను కాదని, కొత్తగా ఈ చిరంజీవిని ఎన్నుకుంటే — నాకున్నంత ఆస్తి సంపాదించుకుంటేనేగాని, మీ సంగతి పట్టించుకోడు. జాగ్రత్త! మళ్ళీ నన్నే ఎన్నుకుంటే, మీ సేవ చేసుకుని తరిస్తానని వాగ్దానం చేస్తున్నాను."

"ఖర్చులేని దానం వాగ్దానం ఒక్కటే. ఈ ఎలెక్షన్ల వాగ్దానాలు నమ్మకండి. గుర్తు కనబడుతూనే ఉండగా కుక్క? కుక్క తోక వంకర తీయటం, కుక్క బుద్ధిని మార్చటం మన తరం కాదు," అంటూ నిజాన్ని కుండ బద్దలు కొట్టినట్లు వివరించాడు చిరంజీవి.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ "నరుడా ఏమి నీ కోరిక" వన్నెల చిత్రాన్ని ప్రత్యగాత్మ దర్శకత్వంలో అనుమోలు వెంకట సుబ్బారావు నిర్మించారు. జయలలిత నాయిక. సి. ఎస్. రావ్ రచన, చలపతిరావు సంగీతం, సెల్వరాజ్ ఛాయ ఇతర ఆకర్షణలు.

డబ్బింగ్ ఆర్టిస్టులకు సన్మానాలు

టి. జి. కమలాదేవి, కొమ్మినేని అప్పారావు (సంగీత దర్శకుడు చక్రవర్తి)ను మే 27న మద్రాసు తెలుగు డబ్బింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు. సభకు డైరెక్టర్ శ్రీ పి. పుల్లయ్య అధ్యక్షత వహించారు. పి. శాంతకుమారి ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీశ్రీ, మోదుకూరి జాన్సన్, ఇంటూరి వెంకటేశ్వరరావు ఉపన్యసించారు. కస్వేసర్ రాళ్ళబండి కామేశ్వరరావు, బి. ఎ. (లిట్) స్వాగత వచనాలు పలికారు.

సినిమా టిక్కెట్ల ధరల పెంపుదల

ఢిల్లీ థియేటర్లలో టిక్కెట్ల ధరలు అదుపులో ఉంచడానికి ఢిల్లీ లెఫ్టనెంట్ గవర్నర్ జారీ చేసిన ఉత్తరువులు చెల్లనేరవని థియేటర్ యజమానులు హైకోర్టులో దాఖలు చేసిన 'రిట్' నెగ్గిన కారణంగా టిక్కెట్ల ధరలు పెంచడానికి ప్రదర్శనశాలల అధినేతలు నిశ్చయించారు. మే 18 నుంచి రూ. 1–60 పైసల టిక్కెట్టును రూ. 2–50కి, రూ.5–75 పైసల టిక్కెట్టును రూ. 6 కు పెంచారు.

మలయాళ చిత్రంలో శర్మిలాటాగూర్

"చువన్న చిరగుగళ్" అనే మలయాళ చిత్రంలో హిందీనటి శర్మిలాటాగూర్ నాయిక పాత్ర నిర్వహించబోతోంది.

'శ్రీరామ బంటు'లో గీత





'అల్లాఉద్దీన్ అద్భుత దీపం'లో హెలెన్



'క్రాంతి'లో బ్రహ్మాజీ

"ఐ లవ్ యు" లో 'ఐ కిల్ యు' - అన్న రమేష్

కిటికీ దగ్గర నిలుచొని శూన్యంలోకి చూస్తున్న గీతను పరికించి, "గీతా, జరిగినదానికి బాధపడుతున్నావా ? దేముడు చిన్నచూపు చూసిన ఈ బ్రతుకులో నీ ఒక్కదానికైనా నామీద ప్రేమ వుందనుకున్నాను," అన్నాడు రమేష్.

"వుందిగనుకనే బాధపడుతున్నాను."

"కాదు; బాధపెడుతున్నావు."

"అంత బాధపెడుతూ నేనీ ఇంట్లో వుండటం మంచిదికాదేమో! నేను మా ఊరికి వెళ్లిపోతాను."

"నిన్ను దీవించి పంపమంటావా ? గీతా, ఒకప్పుడు నువ్వు చెప్పావు గుర్తుందా ? మంచికో చెడుకో ఈ ఇంట్లో కట్టిపడేసే మంగళసూత్రాన్ని నేను కట్టాను. ఆ అధికారంతోనే చెప్తున్నాను. లోపలికెళ్లు."

"ఆడదానికి కావలసింది మంగళసూత్రం ఇచ్చే రక్షణే కాదండి. భార్యాభర్తలుగా కలిసి బ్రతికే అవకాశం. ఏం చూసుకు ఇక్కడ వుండమంటారండీ ? మొదట మీ రూపాన్ని చూసి మోసపోయాను. తర్వాత మీ మంచితనాన్ని చూసి మోసపోయాను... ఇప్పుడు... ఇప్పుడు... నేను వెళ్లితీరాలి. వెళ్లితీరాలి."

"వెళ్లనివ్వను."

"బెదిరిస్తున్నారా ?"

"కాదు; అవసరమైతే ఎదిరిస్తాను."

"హుం! ఆ గొప్పతనమే మీలో వుంటే, పరిస్థితి ఇంతవరకు వచ్చేదికాదు. మీ మంచితనం— మీ బలహీనతను కప్పిపుచ్చుకోడానికి ఆడిన నాటకం. మీ త్యాగం — మీ చేతకానితనానికి మీరు వేసిన బురఖా. మీ గొప్పతనం — మీ నిస్సహాయతకు మరో పేరు."

"ఆఁ! ఏమన్నావ్ ?" ఆవేశంతో రమేష్ చక్రాల కుర్చీలోంచి లేవబోయాడు.

"ఆగండి! పశుబలం చూపించే రోజులు మీ జీవితంలో ఏనాడో పోయాయి. ఇవ్వాళ మీరు ఆ కుర్చీలోంచి చెయ్యి అందిస్తే తప్ప — మీ కాళ్ళ మీద మీరు నిలబడలేని అవిటివారు. ఆ విషయం గుర్తుచేసుకుంటూ, చేసిన పాపాల్ని తలపోసుకుంటూ బతకడం మంచిది."

"ఏమన్నావ్ ? ఐ కిల్ యు !"

"అది కూడా మీకు చేతకాదు, మిస్టర్ రమేష్. అది మగవాడు చేసే పని. యు ఆర్ నాట్ ఈవెన్ ఎ మేన్ ... గుడ్‌బై !" అంటూ గీత వడివడిగా వెళ్లిపోయింది.

•సువర్ణ, చిరంజీవి నాయికా నాయకులుగా నటించిన శ్రీ గౌరీ కంబైన్స్ "ఐ లవ్ యు" రంగుల చిత్రాన్ని కె. వాయునందనరావు దర్శకత్వంలో సరిదె భావనారాయణ సమర్పిస్తున్నారు.

'రారా కృష్ణయ్య'లో బేబీ రాణి



మూకీలనాటి అందాలతార (86) పిక్‌ఫోర్డ్ మృతి



మేరీ పిక్‌ఫోర్డ్ పేరు మూకీ సినిమాలనాటి ప్రేక్షకులకు అమృతసోన లాంటిది. ''డగ్లస్ ఫెయిర్ బ్యాంక్సని 1920లో యీ అందాలతార పెళ్లి చేసుకున్నప్పుడు ప్రపంచ వార్తలన్నింటిని ప్రక్కకినెట్టి పత్రికలు, యీ 'పెళ్లి కబురు'ని పతాక శీర్షికకెక్కించాయి. – అమెరికన్ ప్రేక్షకుల 'హృదయ రాణి' మేరీ పిక్‌ఫోర్డు 86 సంవత్సరాల సుదీర్ఘ ప్రకాశమానమైన జీవితానంతరం – పక్షవాతానపడి మే 30న కాలిఫోర్నియా జిల్లా సాంటామోనికాలో అంతిమ శ్వాస తీసుకున్నది. ''హాలీవుడ్''కి ఆరంభదశలో ప్రత్యేకతను సంతరింప జేసిన పిక్‌ఫోర్డు 1919 లో ఛార్లీ చాప్లిన్, డగ్లస్ ఫెయిర్ బేంక్స్ సీనియర్., డి. డబ్ల్యూ. గ్రిఫిత్‌లతో యునైటెడ్ ఆర్టిస్ట్స్ కార్పొరేషన్ సంస్థను ప్రారంభించి పరిపోషించింది – హాలీవుడ్ చరిత్రలో సుదీర్ఘ సువర్ణాధ్యాయంలాంటిది వుంటే దానిలో కీలకపాత్ర వహించినది, ఈమే అంటారు పరిశీలకులు. ●

ముత్తయిదువ చిత్రంలో వితంతువు గురించి చర్చ

డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్న రవి (కృష్ణ) ఏదో ఆలోచిస్తూ, గ్లాసులో వున్న నీళ్ళలో వేలు ముంచి, టేబుల్‌పై నీటితో బొమ్మలు గీయసాగాడు. తినుబండారాలు ఒక్కొక్కటిగా తెచ్చి అక్కడ పెడుతున్న వంటవాడు ముద్దుకృష్ణ (పద్మనాభం) ''నీటితో గీచిన బొమ్మలు నిలబడుతాయా, సార్ !'' అన్నాడు.

''ఈ బొమ్మలెప్పుడూ మాసిపోయేవేరా ! మనసులో గీసుకున్న బొమ్మలే కలకాలం నిలచి పోతాయ్.''

''అబ్బా ! అయితే, ప్రేమ మాంచి పాకంలో పడిందన్నమాట ! సార్ ! మీ అన్నయ్య మీ పెళ్ళికి ఒప్పుకుంటాడా, లేదా అనేగా మీ సందేహం ? పసుపు కుంకుమ – పెడితే వస్తుంది. తుడిస్తే పోతుంది. పుడుతూనే ఆడవాళ్ళంతా బొట్టూ, కాటుకతో పుట్టారా, సార్ ?''

ఇంతలో సత్యం (బాలయ్య), విజయ (జయలక్ష్మి) డైనింగ్ టేబుల్ దగ్గరికి వచ్చి కూర్చున్నారు.

''ఏమిటి, ఆడవాళ్ళంటున్నారు ?'' అంది విజయ.

''అసలు పాయింటేంటంటే...'' అని చెప్పబోయిన ముద్దుకృష్ణను వారించి, రవి తన అన్నవంక తిరిగి, ''ఏం లేదన్నయ్యా ! నా స్నేహితుడొకడు ఒక అందమైన అమ్మాయిని చూసి ప్రేమించాడు,'' అన్నాడు.

''ఆ అమ్మాయి ప్రేమించలేదా? పెద్దవాళ్ళు కాదన్నారా ? పేదరాలా ?'' సత్యం అడిగాడు.

''అదేం కాదన్నయ్యా ! ఆస్తీ, అంతస్తూ, చదువూ, సంస్కారం -- అన్నీ వున్నాయి...ఆమె... ఆమె వితంతువు.''

ముద్దుకృష్ణ వడ్డిస్తూ, ''వితంతు వివాహం గురించి మీ అభిప్రాయం ఏమిటండీ ?'' అన్నాడు.

''ఆ అమ్మాయి నిజంగా మనసున్నదైతే, మొదట మాంగల్యం కట్టినవానిని అంత తేలిగ్గా మర్చిపోదు. మరో పెళ్ళికి తలవంచదు,'' అన్న సత్యం సమాధానానికి ''మనసే తెలియని వయసులో అన్యాయం జరిగుంటే ?'' అని ప్రశ్నించింది విజయ. ''అది ఆమె ఖర్మ అనుకోవాల్సిందే,'' అన్నాడు సత్యం. ''హుం ! ఈ కాలంలో కూడా జీవితాన్ని ఖర్మ కొదిలేసి కూచునే ఇలాంటి మనుషులుండడం నిజంగా మనం చేసుకున్న పాపమే !'' కోపంతో విజయ పళ్ళెంలో చెయ్యి కడుక్కొని విసురుగా వెళ్ళిపోయింది. ''విజయా!'' అంటూ సత్యం ఖంగారుగా ఆమె వెంటపడ్డాడు.

ముద్దుకృష్ణ రవి దగ్గరగా వచ్చి, ''సార్ ! మీకు కావల్సింది ఆ అమ్మాయేకదా ? వెళ్ళి, పెళ్ళి చేసుకుని, పూలదండలతో తిరిగొచ్చి, అన్నగారి కాళ్ళకు దండంపెట్టండి. వెన్నలా కరిగిపోయి దీవిస్తారు. నా మాట నమ్మండి. ముద్దుకృష్ణ మాట బంగారుమూట సార్ !'' అనేసరికి రవి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తల పంకించి, ఏకాయెకీన బయలుదేరాడు.

''రవి, సుధను కలుసుకోడానికన్నమాట వెళ్ళింది,'' అన్నారు నిర్మాత వెంకటరత్నం. ''ఆ సుధ పాత్రధారి ఎవరు ?'' అని అడిగితే, ''జయచిత్ర,'' అని సమాధానమిచ్చారు డైరెక్టర్ ఎ. సి. త్రిలోక్‌చందర్.

ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ ''ముత్తయిదువ'' రంగుల చిత్రానికి అప్పలాచార్య సంభాషణలకర్త. మహదేవన్ సంగీత దర్శకుడు. విశ్వనాథ్‌రాయ్ ఛాయాగ్రాహకుడు. పి. బ్రహ్మానందరావు సహ దర్శకుడు.

'నరుడా ఏమి నీ కోరిక'లో నాగేశ్వరరావు, జయలలిత





రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి
సినిమాస్కోప్ వర్ణచిత్రం
శ్రీమద్విరాటపర్వము
కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం: యన్.టి.రామారావు బి.ఏ
VIJAYA
విజయా



గడువు

పంతుల జోగారావు

సూర్యనారాయణ ఆఫీసు నుంచి యింటికి నడుచుకుంటూ వచ్చేసరికి ఆరు దాటింది. ఇంట్లోకి వస్తూనే చిరాగ్గా ఆఫీసు ఫైళ్ళను టేబిలుమీదకు గిరవాటువేసాడు. ఛీ! వెధవబతుకు. గానుగెద్దులా ఎప్పుడూ చాకిరీ చేస్తూండవలసిందే. ఉదయం నుంచి సాయంత్రం వరకు వంచిన తల ఎత్తకుండా చేసినా పని తరిగిందికాదు. ఆ కాగితాలను రేపు ఉదయం పదిన్నరకల్లా తయారుచేసి సిద్ధంగా వుంచాలని ఆఫీసరుగారు ఆర్డరు జారీ చేసారు. వారి మాటకు తిరుగులేదు. అది సుగ్రీవాజ్ఞ. అతనిచ్చిన గడువు పూర్తయేలోగా పని చేయకపోతే అతని కోపానికి అంతూపొంతూ వుండదు. నోటి కొచ్చినట్టల్లా చెడామడా తిడతాడు. తిట్టిన తిట్టు మళ్ళీ తిట్టకుండా అదేపనిగా తిట్టగలిగే విద్య ఎక్కడ నేర్చుకున్నాడో! అతనలా తిడుతూవుంటే — తనకి మాత్రం భూమి అట్టడుగు పొరల్లోకి కూరుకుపోతున్నట్టుంటుంది. అంత అర్జంటు కాగితాలయితే నాల్రోజులు ముందుగా తన ముఖాన తగలెయ్యకూడదూ? ఊహూఁ! ఆఖరి క్షణంలో తలమీదకెక్కి తైతక్కలాడతాడు.

'ఈ ఉద్యోగం నేను చెయ్యలేను' అనిపించింది సూర్యనారాయణకి. అతనలా అనుకోవడం ఎన్ని వందలసార్లో?

విసుగ్గా నిట్టూర్చి బట్టలు మార్చుకున్నాడు. పెరట్లోకి వెళ్ళి కాళ్ళు చేతులు కడుక్కుని గదిలోనికొచ్చేడు.

ఎంతసేపు చూసినా సీత వంటింట్లోంచి బయటకి రాలేదు. ఏం చేస్తోంది లోపల? 'సీతా! ఉత్తరాలేమయినా వచ్చేయా?' అని అరిచాడు. అంటే, 'కాఫీ చేసావా? తెచ్చివ్వవేం?' అని అర్థం.

'ఉత్తరాలేం లేవండీ' వంటింట్లోనుంచే సీత సమాధానమిచ్చింది. అంటే, కాఫీపొడి నిండుకుందని అర్థం. ఇవాళ యింక తనకి కాఫీ త్రాగే ప్రాప్తం లేదని తాత్పర్యం. తన బతుక్కి ఏదిమాత్రం సవ్యంగా జరిగింది!

సూర్యనారాయణ నిట్టూర్చి ఫైళ్ళు ముందు వేసుకుని కూచున్నాడు.

పనిమీద ధ్యాస నిలవటంలేదు. అతని మనసు మనసులో లేదు ఏవో ఆలోచనలు చుట్టుముడుతున్నాయి. చదువుతున్న విషయం తలకెక్కటం లేదు. ఆఫీసుకి శలవు పెట్టెయ్యాలి. నెల రోజులు సిక్ లీవు పెట్టేస్తేనో? శలవు పెట్టి మాత్రం ఏంచేస్తాడు! ఇంట్లో గోళ్ళు గిల్లుకుంటూ కూచోవాలి. వూరికే కూచుంటే సమస్యలు ఈగల్లా చుట్టుముట్టి మరింత బేజారెత్తిస్తాయి. పనిమీద దృష్టి నిలపలేక ఆఫీసులో తిట్లు తినేకన్నా అదే నయమేమో?

సూర్యనారాయణకి విసుగ్గా వుంది. కలం మూసి కుర్చీలో చేరబడి కళ్ళు మూసుకున్నాడు. తల నొప్పిగ వుంది. మెదడంతా భారంగా వుంది. లేచి, గదిలోకి వెళ్ళాడు. తన పాత రేకుపెట్టె దగ్గర కూచున్నాడు. జంధ్యానికి కట్టిన తాళం చెవితో పెట్టికి వేసిన కప్ప తెరిచాడు. పెట్టె మూత తీసి బట్టల అడుగున దాచిన ఉత్తరాన్ని బయటకి తీసాడు. ఓసారి మనసులో చదువుకున్నాడు. ఉత్తరం చదువుతూవుంటే అతనికి ఒంట్లో సన్నని వణుకు మొదలయింది. శరీరమంతా సన్నగా చెమట్లు పట్టాయి. గుండె దడదడలాడింది. మెదడు వేడెక్కిపోసాగింది ఉత్తరం మడిచి మళ్ళీ బట్టలక్రింద పెట్టి రేకుపెట్టె మూత మూసి తాళం వేసాడు.

బెంగుళూరు నుంచి వచ్చిన ఆ ఉత్తరం అందుకుని మూడు నెలలయింది. చదువుతూనే నీరు కారిపోయేడు. మళ్ళీ మళ్ళీ చదివి నీరసంతోనూ, భయంతోనూ నిస్సత్తువగా కూలబడిపోయేడు. ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ ఉత్తరం కోసం ఎదురుచూసేడు తను. తీరా ఆ ఉత్తరం వచ్చి తనమీద విద్యుద్ఘాతంలా పని చేస్తుందని ఊహించలేకపోయాడు. ఆ దెబ్బనుంచి చాలాసేపటి వరకూ తేరుకోలేకపోయాడు. వెంటనే మూడు వందలు పంపించమని అందులో వ్రాసివుంది! పంపించలేకపోతే జరుగబోయే పరిణామాన్ని ఊహించుకుంటే తనకు ఊపిరాడదు. అత్యవసరంగా ఆ డబ్బు పంపించితీరాలి.

తను ఆ డబ్బు పంపించకపోతే — సముద్రాలు తిరగబడకపోవచ్చు. కుల పర్వతాలు బ్రద్దలైపోకపోవచ్చు. నదీనదాలు అల్లకల్లోలం కాకపోవనూ వచ్చును... కాని... కాని... అంతే! తను డబ్బు పంపించితీరాలి! డబ్బు పంపించడానికి కేవలం పది రోజులు గడువుంది...

ఆ గడువుని తను వినియోగించుకోలేకపోయాడు... అంతకన్నా ఆ వ్యవధి తనకి చాలలేదనడం సబబేమో!

డబ్బు కోసం తిరగని చోటులేదు. అడగని పరిచయస్థుడు మిగల్లేదు. పెద్దమ్మాయి గౌరికి పెళ్ళి చేసి యింకా సంవత్సరం తిరగలేదు. దాని పెళ్ళి కోసం చేసిన అప్పులో యింకా పైసా చెల్లుబెట్టలేదు. ఆఫీసులో తెచ్చిన అడ్వాన్సులూ అవీ అలాగే వున్నాయి.

ఈ పరిస్థితుల్లో మూడొందలు ఎలా తేగలడు తను? భార్య మెడలో నల్లపూసలు తప్ప ఏం మిగల్లేదు. అనుకున్న గడువు పూర్తయేలోగా డబ్బు సంపాదించలేకపోయాడు తను. అందువల్ల జరిగే విపత్తును తలచుకుని నిలువునా కంపించిపోతూవుంటాడు. డిశంబరు పదిహేనవ తేదీ!... ఆ విషయం గుర్తొచ్చినప్పుడల్లా సూర్యనారాయణకి గొంతు తడారిపోతుంది.

అప్పటినుంచీ సూర్యనారాయణ అదోమాదిరిగా తయారయేడు. అతనలా యెందుకు మారిపోయేడో యింట్లోవాళ్ళకి కానీ, ఆఫీసులో తోటి ఉద్యోగస్తులకుకానీ ఎవరికీ అంతుబట్టడంలేదు.

'మన సూర్యనారాయణగారు వున్నట్టుండి యిలా మారిపోయారేం! హఠాత్తుగా ఏం వుపద్రవం వొచ్చిపడింది?' అని అంతా ముక్కుమీద వేలు వేసుకున్నారు.

'మునపటి మనిషి కాదీయన' అని సీత కళ్ళు ఒత్తుకుంటూ చాలాసార్లు బెంగగా అనుకుంది.

ఇక పిల్లల సంగతి సరేసరి. రెండోవాడు రవీంద్ర పదోతరగతిలోని కొచ్చేడు. లోగడ ఏది కావాలన్నా తండ్రిని ధైర్యంగా, చనువుగా అడగ్గలిగేవాడు. ఇప్పుడు పరీక్ష ఫీజుకి డబ్బు లడగడానికే బెదిరిపోతున్నాడు.

రవీంద్ర తరువాత ఆడపిల్ల. పేరు కాంతి. ఆడపిల్లకి సూర్యనారాయణ దగ్గర బాగా చేరిక. కాని ఈమధ్య తండ్రి వాలకం చూసి భయంతో తగ్గి వెనుకనే జంకుతూ తిరుగుతోంది. తననుకున్నదానిని ఏడ్చి గీపెట్టి సాధించుకునే తత్వంగల ఆ పిల్ల ఇప్పుడు కిక్కురుమనటంలేదు.

ఆఖరివాడి పేరు సత్యశ్రీనివాసు. వాడికి తండ్రి మూడ్స్ చూసి భయపడే వయసు రాలేదు కానీ, ఎప్పుడూ తండ్రి కోపంతో చిందులువేస్తూ



ప్రెస్టీజ్ వల్ల అమితలాభం పొందండి



Prestige

ప్రెస్టీజ్ వల్ల అమితలాభం పొందండి

ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్ మీకు జీవితాంతం శ్రమ లేకుండా సేవ చేయడానికే తయారు చేయబడింది. మీరు ఇరవైఏళ్ళ క్రింద కొన్నప్పటికీ నేటికీ అది మీకు బాగా ఉపయోగపడాలనేదే మా ఆశయం. ఇరవైలక్షలమందికి పైగా ఉన్న మీలాంటి ప్రెస్టీజ్ కొనుగోలుదార్లకు సకాలంలో సమర్థవంతమైన సేవలను అందించాలనే ఒక కొత్తపథకం రూపొందించాము. ఈపథకంలో ఒక భాగంగా బెంగుళూరులోగల కంపెనీ ప్రధాన కార్యాలయంలో ప్రెస్టీజ్ నేషనల్ సర్వీసు సెంటర్ ఏర్పడింది.

దేశవ్యాప్తంగా 350 సర్వీసు కేంద్రాలు

ప్రెస్టీజ్ సర్వీసు పథకంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా 350 ఆథరైజ్‌డ్ సర్వీసు కేంద్రాలు ఏర్పడ్డాయి. అందుచేత మీరు ఎక్కువదూరం వెళ్ళక్కరలేదు. అన్ని ఆథరైజ్‌డ్ సర్వీసు కేంద్రాలు ఆథరైసెషన్ సర్టిఫికెట్టును కలిగివున్నాయి. ప్రెస్టీజ్ సర్వీసు గుర్తు గల ఆసర్టిఫికెట్టుకోసం చూడండి. తక్కువధరలో మంచి స్పేరు పార్టులకు, కంపెనీలో శిక్షణపొందిన టెక్నిషియన్లచే నమ్మకమైన సర్వీసుకు మీకు హామీ ఇస్తున్నాం. ప్రెస్టీజ్ సర్వీసు రేటుకార్డు చూపించమని అడగండి.

మాకు వ్రాయండి-మీ సేవలకు మేమెల్లప్పుడూ సిద్ధమే

350ఆథరైజ్‌డ్ సర్వీసు కేంద్రాల విధులకు అనుబంధంగా 9 ప్రాంతీయ సర్వీసు కేంద్రాల సహాయంతో, ప్రెస్టీజ్ నేషనల్ సర్వీసు సెంటర్ ఒక సమన్వయ సమాచార శాఖగా పనిచేస్తుంది. మీ ప్రెస్టీజ్ నుండి అమితమైన లాభం ఎలాపొందాలో తెలుసుకోవాలన్నా, మీ ప్రాంతములోవున్న ఆథరైజ్‌డ్ సర్వీసు కేంద్రాల జాబితా కావాలన్నా ఈ క్రింది కూపనను పూర్తిచేసి పంపించండి. మీకు ఎలాంటి ఇబ్బందులున్నా, లేక మీరు ఎలాంటి సూచనలు చేయాలనుకున్నా, వ్యక్తిగతమైన సేవలను మీకు సంతోషపూర్వకంగా అందిస్తాం.

కన్స్యూమర్ సర్వీసు మేనేజర్,
ప్రెస్టీజ్ నేషనల్ సర్వీసు సెంటర్,
టి టి. (ప్రైవేటు) లిమిటెడ్,
దూరవాణినగర్, బెంగుళూరు-560 016.



ఉచితం!

"ప్రెస్టీజ్ వల్ల అమిత లాభం పొందండి"
అనే ఉపయోగకరమైన కరపత్రం.
ఈ కూపనును నేడే పోస్టు చేయండి!

పేరు ....
చిరునామా ....
....
బ్యాచ్‌నంబరు ....
(మూతలో పరిభాగం చూడండి)

కన్స్యూమర్
సర్వీసు మేనేజర్,
ప్రెస్టీజ్ నేషనల్ సర్వీసు
సెంటర్, టి టి. (ప్రైవేటు)
లిమిటెడ్, దూరవాణినగర్,
బెంగుళూరు-560 016.

Prestige NATIONAL SERVICE CENTRE

ASV

MCA-TT-54 Tel

గడువు

యిల్లెగిరిపోయేలా కేకలువేస్తూవుంటే మాత్రం తుళ్ళిపడి రాగం లంకించుకుంటున్నాడు.

భర్తలో ఈ మార్పు రావటానికి కారణం యెంత ఆలోచించినా సీతకి అంతుబట్టలేదు. బాధని అమాయకంగా భరించడమే ఆమె వంతయింది. నిన్న మొన్నటివరకూ మామూలుగానే వున్నారు ... డబ్బుకి యిబ్బందివచ్చి ఏవయినా చికాకులు ఎదురయితే 'కష్టాలు మనుషులకొస్తాయి కానీ మానుల కొస్తాయా సీతా!' అని ధైర్యం చెప్పే మనిషి ఇంతలా యెందుకు కుంగిపోతున్నారో సీతకి బోధపడలేదు. ప్రతీ చిన్నవిషయానికీ వెర్రికేకలు వేస్తున్నారు. అంతలోనే దుఃఖం పట్టలేక చిన్నపిల్లాడిలా ఏడ్చేస్తున్నారు. అతను చెప్పలేని వేదనని అనుభవిస్తున్నట్టుగా మాత్రం సీత పోల్చుకోగలిగింది.

'ఏమండీ' పిలిచింది సీత. ఆలోచిస్తూ కళ్ళు మూసుకునివున్న సూర్యనారాయణ కళ్ళు తెరిచి చూసాడు.

'కాఫీ తీసుకోండి' అంటూ కాఫీ గ్లాసు టేబిలుమీద వుంచింది. తను వచ్చిన ఇంతసేపటికి కాఫీ తెచ్చియిచ్చిందంటే కాఫీపొడికోసం ఎవరింటికో పరిగెత్తిందన్నమాట. సూర్యనారాయణ బాధగా నిట్టూర్చాడు.

గ్లాసు అందుకుంటూ అడిగేడు 'కాఫీపొడి అయిపోయిందా సీతా ?' ''ఊ'' సీత మౌనంగా బదులు పలికింది.

'పచారీ కొట్నించి తెప్పించలేకపోయావా ?' సందేహిస్తూనే అడిగాడు సూర్యనారాయణ.

'కిందటి నెల బాకీ మనం పూర్తిగా చెల్లుబెట్టలేదనిచెప్పి ఈసారి అరువు అడిగితే లేదని చెప్పి పంపేస్తున్నాడండీ – రవిని పంపిస్తే పాత బాకీ రేపటిలోగా జమకడితేనే సరుకులిస్తానని చెప్పి తిరక్కొట్టాడు–'

సూర్యనారాయణకి కాఫీ గొంతు దిగలేదు. గుటకమింగి కాఫీ త్రాగడమయిందనిపించాడు. లేచి బట్టలు వేసుకుని వీధిలోకి బయలుదేరాడు.

పార్కులో కేశవరావు కలిశాడు. అతనూ సూర్యనారాయణ పని చేస్తున్న ఆఫీసులోనే పని చేస్తున్నాడు. ప్రస్తుతం పదిహేనురోజులుగా శలవులో వుంటున్నాడు. అతనే ముందు పలకరించాడు.

'శలవు పెట్టాశారేం?' ఏదో అడగాలన్నట్టుగా అడిగేడు సూర్యనారాయణ.

'మరే – నవల వ్రాయాలని శలవు పెట్టానండీ – పోటీ గడువు తేదీ ముగిసిపోతోందని శలవుకి అప్లై చేయాల్సివచ్చింది. నవల పూర్తి చేసి ఫైర్ కాపీ తీసి మొన్నటికి పంపించాను. సరిగ్గా గడువు పూర్తయేలోగా అందుతుంది!' అతని మాటల్లో కొంచెం తృప్తి, కొద్దిపాటి గర్వం ద్యోతకమవుతున్నాయి.

ఇద్దరూ పార్కులోకి దారితీసారు. కేశవరావు సిగరెట్టు ముట్టించి, సూర్యనారాయణ కొకటి యిచ్చాడు. సిగరెట్టు వెలిగించి గట్టిగా రెండు దమ్ములు లాగేడు సూర్యనారాయణ.

'ఎంతిప్తారేమిటి నవల రాస్తే ?' అడిగేడు.

కేశవరావు కళ్ళూ భుజాలు ఎగరేసి మరీ జవాబు చెప్పేడు. 'ప్రైజు పేతే బాగా వస్తుందండీ — మూడువేలవరకూ యిస్తారు — ఆర్డినరీగా పబ్లిషయినా అయిదొందలు వరకూ యిస్తారు.'

సూర్యనారాయణకి నరాలు పీకినట్లయిండి! అబ్బ! ఎంత పెద్ద మొత్తం! మొత్తానికి కేశవరావు గట్టివాడే — నవలలూ అవీ రాసి బాగానే సంపాదిస్తున్నాడు.

లోగడ చాలా యేళ్ళ క్రిందట ఎవరి పెళ్ళి కోసమో గణాలూ అవీ కూడబలుక్కొని పంచరత్నాలు వ్రాసిపెట్టాడు తను! ఆ మీదట వూర్లోకి ఓ పిల్లనటుడు వస్తే అతడ్ని పొగుడుతూ ఓ సన్మానపత్రం కూడా రాసేడు. అంతే! తన రచనా వ్యాసంగం అంతటితో ఆగిపోయింది. అప్పటినుంచీ కృషి చేస్తే కేశవరావులాగే బాగా వ్రాయగలిగేవాడు కాడూ! హుం... తనకా అదృష్టం వుండొద్దూ — తన జాతకం యిలా ఏడిసింది మరి!

'నవలల పోటీ గడువు ఎప్పటితో పూర్తవుతుందన్నారు ?' సిగరెట్ విసిరేస్తూ అడిగాడు.

'ఇవాళకి వాళ్ళ ఆఫీసుకి చేరాలండీ...'

అయిపోయింది. ఆ గడువుకూడా తీరిపోయింది. అయినా తన వెర్రికాని — గడువు వుంటే మాత్రం తనేం వ్రాయగలడు, తన ముఖం!

గడువు... గడువు... ప్రతీదానికీ గడువే! ఈ గడువుల సుడిగుండంలో మునిగి తేలడంతోనే సగం జీవితం హరించుకుపోతుంది!

తన జీవితంలో ఏదీ అనుకున్న సమయం లోపల సక్రమంగా నెరవేరిన గుర్తులేదు. తన నుదుటిరాత అలాంటిదిమరి.

అతనికి తన తల్లి గుర్తొచ్చింది! అమ్మని హాస్పిటల్‌లో చేర్చినప్పుడేమయింది ? అమ్మకి యెంత వయసు వచ్చినా చాదస్తం మరింత ముదిరిందికానీ వదల్లేదు. ఆ వయసులో సీత యెంత వద్దని చెప్తున్నా వినకుండా అటకమీద నుంచి మడి ఆవకాయ దించాలని నిచ్చెన వేసుకుని ఎక్కింది. మీద మెట్టుమీంచి భళ్ళున జారి పడింది. ఒంటిమీద స్పృహ కోల్పోయింది. వెంటనే హాస్పటల్‌లో జాయిన్‌చేసాడు. తరువాత చాలారోజులు అలాగే వుండిపోయింది. అవేళ వొళ్ళెరుగని జ్వరం వచ్చింది. ఆ రాత్రి అమ్మ పరిస్థితి చాలా విషమంగా వుంది. డాక్టర్లు తెల్లవారేవరకూ గడువు పెట్టారు. ఆ రాత్రి గడిస్తే ముసలావిడ ప్రాణం నిలిచినట్టేనన్నారు. ప్రస్తుతానికి మరేం భయం వుండదన్నారు.

కాని ... రాత్రి గడిచింది. కానీ, అమ్మే దక్కలేదు. తెల్లవారకుండానే అమ్మ బతుకు తెల్లవారిపోయింది. ఛీ! తను దురదృష్ట జాతకుడు. తనని వెంటాడే శనికి తనపట్ల జాలి లేదు.

సూర్యనారాయణ తల ఆలోచనలతో బరువెక్కిపోసాగింది. అతని సంగతి పరిచయమైనదే కనుక 'వస్తానండీ, పనుంది' అని జారుకున్నాడు.

చీకటిపడేవరకూ పార్కులోనే గడిపాడు సూర్యనారాయణ.

* * *


సూర్యనారాయణ రోజులు గడిచేకొద్దీ మరీ అదోమాదిరిగా తయారవసాగేడు. గడ్డం దట్టంగా పెరిగిపోయి మాసిపోయింది. ముఖం బాగా పీక్కుపోయింది. కళ్ళు కాంతివిహీనంగా తయారయాయి. మనిషి జీవచ్ఛవంలా వున్నాడు. అన్నం సరిగా తినటంలేదు. ఏమని అడిగితే సయించటంలేదంటాడు. రాత్రుళ్ళు సరిగా నిద్రపట్టక గింజుకుంటూవుంటాడు. మగత నిద్రలో ఎవరో కొట్టినట్టు తుళ్ళిపడుతూ వుంటాడు. ఇంటి విషయాన్ని దేన్నీ పట్టించుకోవడం మానేసాడు.

ఆఫీసుకి వారంరోజులు శలవు పెట్టేశాడు. అతని ఒంట్లో సుస్తీ ఏమిటో ఎవరికీ తెలీదు. డాక్టరు వచ్చి చూసి వెళ్ళాడు. ధైర్యంగా వుండమనీ, అనవసరమయిన ఆలోచనలతో మనసు పాడుచేసుకోవద్దనీ హెచ్చరించి వెళ్ళాడు.

తనతో చెప్పకుండా డాక్టర్ని పిలిపించినందుకు సీతమీద మండిపోయేడు సూర్యనారాయణ. తనకే రోగమూ లేదన్నాడు. వున్నా అది మందులతో నయమయ్యేది కాదన్నాడు. అతని కేకలు విని సీత కళ్ళలో నీళ్ళు పెట్టుకుంది. సూర్యనారాయణకి జాలి ముంచుకొచ్చింది. పిచ్చి సీత! దానికేం తెలుస్తుంది తనున్న పరిస్థితి! తను చెప్పందే తన ఆందోళన ఎలా గ్రహిస్తుంది పాపం! దగ్గరకి పిలిచి 'వూరుకో సీతా! ఏమిటో పిచ్చెత్తినట్టు ప్రవర్తిస్తున్నాను కదూ ?' అని ఓదార్చేడు.

భార్యని సముదాయించాడే కానీ సూర్యనారాయణకి మనసు స్థిమితంగా లేదు. పదే పదే రేకుపెట్టెలో బట్టల అడుగున వున్న ఉత్తరంలోని విషయాలే గుర్తొస్తున్నాయి. కేలండరువేపు చూసేడు. 'ఇంకా మూడు రోజులుంది!' అనుకుని బరువుగా నిట్టూర్చాడు. క్షణక్షణం అతనిలో నిరాశా నిస్పృహలు రెట్టింపవుతున్నాయి. ఆందోళన అధికమవుతోంది. నీరసంగా కళ్ళు మూసుకున్నాడు.

'సీతా! వంట పూర్తయిందా' అంటూ వచ్చింది ఆ వీధి కొసని వుండే అనసూయమ్మ. ఆవిడ్ని ఆ వీధిలో ఆడవాళ్ళందరూ 'పిన్నీ' అని పిలుస్తారు. వాళ్ళకీ వీళ్ళకీ పనిపాటలలో సాయం చేస్తూ, జ్వరాలకీ, జలుబులకీ చిట్కా వైద్యం చెబుతూవుంటుంది. అందరి సమస్యలూ అడిగి తెలుసుకుంటూ ఉచిత సలహా పడేస్తూ వుంటుంది



రోజు కొక్కసారయినా వీధిలో అందర్నీ పలకరించి రానిదే ఆవిడకి కంటిమీద కునుకు పట్టదు.

లోపలకి వస్తున్నదల్లా సూర్యనారాయణని చూసి ఆగిపోయింది. సీత వంటింట్లోంచి వస్తూ ఆవిడని పిల్చుకుపోయింది ఇద్దరూ వెనక వసారాలోకి వెళ్ళిపోయేరు.

వాళ్ళ మాటలు సూర్యనారాయణకి వినిపిస్తూనే వున్నాయి. 'అవునూ, సీతా! మీ అమ్మాయికి ఎన్నో నెలన్నావు?' అడుగుతోంది అనసూయమ్మ. సీత చెప్పింది. 'అయ్యో! మరి పురిటికి తీసుకురారూ! ఈ నెల పోతే మూఢం వస్తుంది కదూ! ఆ తరువాత చుక్కెదురు కూడానూ' అంటోంది అనసూయమ్మ. 'ఆయన పరిస్థితి చూస్తే ఏం చెప్పడానికీ నోరు రావటం లేదు పిన్నీ' సీత గొంతు మరీ దీనంగా వినిపిస్తోంది.

'అలాగని వూరుకుంటే ఎలాగే తల్లీ! ఏదో చెప్పి వొప్పించాలిగానీ — ఇరవై దాటకుండా ఆ లోపల తీసుకురండి బావుండదు.'

సూర్యనారాయణ ప్రక్కకి తిరిగి ఒత్తిగిలి పడుకున్నాడు. అతని మనసంతా చికాగ్గా వుంది.

అనసూయమ్మ వెళ్ళిపోయేక సీత గదిలోకి వచ్చింది. ఆమె గౌరిని పురిటికి తీసుకురావడం గురించి ప్రస్తావిస్తుందనుకున్నాడు సూర్యనారాయణ. కాని సీత ఆ విషయమే ఎత్తలేదు

ఆమె మనసు బాధతో వికలంగా వుంది. భర్త పరిస్థితి చూస్తూ చూస్తూ ఏ విషయం చెప్పడానికీ సాహసించలేకపోతోంది. ఉదయం రవి పరీక్ష ఫీజు వారంరోజుల్లోగా కట్టాలని లేకపోతే పరీక్షకి కూచోడం పడదనీ కళ్ళలో నీళ్ళు కుక్కుకుంటూ చెప్తూవుంటే తన గుండె తరుక్కుపోయింది. ఆయనని అడగడానికి ధైర్యంలేక తనతో చెప్పాడు...

'భోజనానికి లేవండి...'

'ఆకలిగాలేదు. మీరు తినండి' ముక్తసరిగా జవాబిచ్చేడు సూర్యనారాయణ. సీతకి దుఃఖం ముంచుకొచ్చింది.

* * *

రెండురోజులు గడిచాయి. ఆరోజు ఉదయం నుంచీ సూర్యనారాయణ మంచంమీద నుంచి లేవటంలేదు.

డాక్టరు వచ్చి ఏదో ఇంజక్షనుచేసి వెళ్ళాడు. సూర్యనారాయణకి జ్వరంతో వొళ్ళు కాలిపోతోంది. నిద్రలోనే తుళ్ళిపడుతున్నాడు. మెలుకువవస్తే వెర్రిచూపులు చూస్తున్నాడు. నోటికొచ్చిన పద్యాలూ, శ్లోకాలూ చదివేస్తున్నాడు.

సీత బెంబేలెత్తిపోతోంది. వాళ్ళూ వీళ్ళూ వచ్చి ధైర్యం చెప్పారు. పిల్లలు యింట్లో ఓ మూలకి చేరి బిక్కుబిక్కుమని చూస్తున్నారు.

ఆ రాత్రంతా సీతకి కంటిమీద కునుకులేదు. గౌరికి టెలిగ్రాం యివ్వాలో మానాలో తెలీక గాభరాపడసాగింది. భర్త మంచంమీద కూర్చుని అతని నుదుటిమీద తడిగుడ్డ వేసి నిమురుతూ గడిపింది. సూర్యనారాయణ అలా మూలుగుతూనే వున్నాడు. నడిరాత్రి దాటేక అతనికి నిద్రపట్టింది.

గడువు

సీత మాత్రం అతన్ని కనిపెట్టుకుని కూర్చుని తెల్లవారుఝామున నిద్రలోకి జారిపోయింది.

* * *

సీతకి తెలివివచ్చి చూసేసరికి సూర్యనారాయణ మంచంమీద లేడు! 'ఏవండీ!' అని పిలుస్తూ గాభరాగా లేచింది.

సూర్యనారాయణ తన రేకుపెట్టె దగ్గర కూచునివున్నాడు. బట్టల అడుగునుంచి ఉత్తరం తీసాడు. 'సీతా! లేచావా! అగ్గిపెట్టె పట్టా' అన్నాడు సీతని చూస్తూ. సీత అతనివేపు తెల్లబోతూ చూసింది. భర్త గొంతులో నీరసం, తొట్రుపాటులేవు! అతని స్వరం ఉత్సాహంగావుంది!

యాంత్రికంగా అగ్గిపెట్టె తెచ్చియిచ్చింది. సూర్యనారాయణ చేతిలోని ఉత్తరాన్ని చింపి పోగులు పెట్టాడు. ఆ కాగితం ముక్కల్ని అగ్గిపుల్ల గీసి మంట పెట్టాడు. సీత కంతా అయోమయంగా వుంది. ఆయన మాత్రం ఉల్లాసంగా వున్నట్టు కనిపిస్తున్నారు. అదే చాలు తనకి! రవీంద్ర, కాంతి తండ్రి ప్రవర్తనని వింతగా చూస్తున్నారు.

'జ్వరం ఎలా వుందండీ' సీత తెప్పరిల్లి అడిగింది.

సూర్యనారాయణ హాయిగా నవ్వేడు 'జ్వరం?! ఉఫ్! — ఎగిరిపోయింది సీతా! నా కిప్పుడేంలేదు వొంట్లో — హాయిగా వుంది ప్రాణానికి' నవ్వుతూ అన్నాడు. 'హమ్మయ్య' నిట్టూర్చింది సీత.

'వంట రెడీ చెయ్యి సీతా! ఆఫీసుకెళ్ళాలివాళ'

'నీరసంగా లేదూ?' సీత ఆశ్చర్యపోతూ అడిగింది.

'కొంచెం నీరసంగా వుందనుకో — అయినా ఫరవాలేదు — రిక్షామీద వెళ్ళొచ్చేస్తాను —' సీతకి ఏదో అడగాలనిపించింది. కాని అతనే చెప్తాడని వూరుకుంది.

ఆ తరువాత సూర్యనారాయణ ఉల్లాసంగా కాలకృత్యాలన్నీ తీర్చుకున్నాడు. సీత కూడా పట్టరాని ఆనందంతో తలమునకలవుతూ వంట పనులు ప్రారంభించింది.

ఆ ఉదయం పిల్లల్ని ముగ్గుర్నీ దగ్గర కూచోబెట్టుకుని సరదాగా కబుర్లు చెప్పాడు సూర్యనారాయణ. చాలా రోజుల తరువాత తండ్రి ముఖంలో సంతోషరేఖలు చూసి రవికి ధైర్యం వచ్చింది. పరీక్ష ఫీజు సంగతి కదిపాడు. 'ఓ! దాన్కేముందిరా కట్టేద్దాం' ధైర్యం చెప్పాడు సూర్యనారాయణ.

స్వయంగా బజారుకెళ్ళి దుకాణంవాడికి నచ్చచెప్పి యింట్లోకి సరుకులు కొనితెచ్చాడు.

తొమ్మిది దాటేక భోజనానికి కూర్చుని సుష్టుగా కడుపునిండా తిన్నాడు. చూస్తూ వడ్డిస్తున్న సీతకి కడుపు నిండిపోయినట్లయింది. తృప్తిగా నిట్టూర్చింది. గౌరిని పురిటికి తీసుకువచ్చే విషయం గుర్తొచ్చింది. ఆ విషయం భర్తతో చెప్పింది

'అవును సీతా! అనసూయమ్మగారు అంటూవుంటే నేనూ విన్నాను — ఎవర్నయినా అడిగి డబ్బు తెస్తాను. మూఢం రాకుండానే అమ్మాయిని తీసుకొచ్చేద్దాం' అని నిబ్బరంగా చెప్పాడు సూర్యనారాయణ.

సీతకి యిదంతా కలా నిజమా అనిపించింది. నిన్నటివరకూ ఏ విషయం పట్టించుకోకుండా పిచ్చెత్తిన మనిషిలా ప్రవర్తించిన మనిషిలో ఎంత మార్పు వచ్చింది! ఇవాళెంత హాయిగా నిండుగా వుంది! సీత తేలికగా నిట్టూర్చింది.

సూర్యనారాయణ బట్టలు వేసుకుని ఆఫీసుకి బయలుదేరాడు. చంటివాడ్ని ముద్దుపెట్టుకుని సీతకి వస్తానని చెప్పి వీధిలోని కొచ్చేడు.

అతను మెట్లు దిగబోతూవుండగా సీత 'ఏమండీ—మాట' అని పిలిచింది. సూర్యనారాయణ ఆగి, భార్య ముఖంలోకి చూసాడు. 'మీరు కాల్చి మసిచేసిన ఉత్తరం ఏమిటో చెప్పరూ?' అనడిగింది సీత.

సూర్యనారాయణకి నవ్వొచ్చింది!

సరిగ్గా మూడ్నెల్ల క్రిందట ఏదో పత్రికలో 'పువ్వు మీ జాతకఫలం చెప్పును' అనే ప్రకటన చూసేడు తను. తనకి జాతకాల పిచ్చి జాస్తి. ఓ పువ్వు పేరు, తన పుట్టిన తేదీ వివరాలతోసహా ఆ బెంగుళూరు అడ్రసుకి అయిదురూపాయలు ఎమ్. ఓ. చేసాడు. వారం తిరక్కముందే ఉత్తరం వచ్చింది. ''మీ జాతకరీత్యా మీకు మీ నలభై ఒకటో యేట — అంటే ఈ యేడాది గొప్ప ప్రాణగండం సంభవించబోతూంది. మా కార్యాంతికులు ఈ విషయాన్ని నిర్ధారించేరు. రానున్న డిశంబరు పదిహేనవతేదీ నాటికి శని మిమ్మల్ని ఏదోరూపేణా కబళించబోతోంది. అది జ్వరం కావచ్చు. యాక్సిడెంటు కావచ్చు. కాని తప్పదు. అయితే— గ్రహగతుల్ని మీకు అనుకూలంగా మార్చడానికి మీ జ్యోతిషచక్రం క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి మా విఖ్యాతిగాంచిన దైవజ్ఞులు చెప్తున్నారు. మీ పేర నవగ్రహ పూజలూ, ఉపాసనా జరిపించాలి. గ్రహశాంతి చేయిస్తాం. ఫలితాలు మీకు తెలియబరుస్తూవుంటాం. పదిరోజుల్లోగా ఆ ఖర్చుల నిమిత్తం మూడువందలు పంపించండి. ఆ తరువాత పంపినా ఫలితం వుండదు. మీ భవిష్యత్తు, ఆయువు మీ చేతిలో వున్నాయి. ఆలోచించుకోండి — మీకు శుభం కలుగుగాక!'' అని వుంది అందులో — ఎంత ప్రయత్నించినా డబ్బు పంపించలేకపోయాడు తను.


'ఏమండీ...' పిలుస్తోంది సీత.

ఆలోచనల్లో నుంచి తేరుకున్నాడు. సీత కిదంతా ఏమని చెప్తాడు?!

''ఏం లేదు సీతా! కొన్ని కొన్ని పిచ్చినమ్మకాలు మనుష్యుల్ని ఎలా క్రుంగదీస్తాయో, నిర్వీర్యం చేస్తాయో ఇప్పుడే తెలుసుకున్నాను — నా కళ్ళు యిప్పుడే తెరుచుకున్నాయి — ఇవాళే మళ్ళీ మామూలు మనిషినయ్యాను!'' అనేసి నవ్వుతూ వీధి మెట్లు దిగి పోయేడు సూర్యనారాయణ! ●

"నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం:"

ఒక్క
కాంప్లాన్
మాత్రమే శరీరానికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.



ఒక్క కాంప్లాన్ లోనే, బలం, శక్తికోసం ప్రతి రోజూ శరీరానికి కావలసిన ప్రొటీనులు, కార్బోహైడ్రేట్‌లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్లలో ఉన్నాయి.

గుర్తుంచు కోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్‌నే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.

కాంప్లాన్ సాధారణ రుచిలోనూ, చాకలెట్, ఏలకికాయ-కుంకుమపువ్వు, పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రీ వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది!

సంపూర్ణమైనది

కాంప్లాన్ సంపూర్ణ ఆరోగ్య పానీయం

CASGC-38-234 TEL

పెంపకరినో, స్వేచ్ఛగానో ఇంకా దెయ్యాలూ వేపుతున్నా అంటూ అమాయక ప్రజల్ని మోసగిస్తోంది పాలక వర్గం. వీళ్ళకి పురోహితుల సపోర్టు! ఈ మూఢ నమ్మకాలే పుచ్చిపోయిన కాలం చెల్లిన పీడక వ్యవస్థకి పునాది. సుబ్బిరెడ్డిగారూ దానికి మీరేమంటారు?" అని అడిగాడు.

"హృదయనాథ్ గారూ! దాన్ని దెయ్యం పట్టుకుంటే నేనేం చెప్పను? నేను దెయ్యాలకి సర్టిఫికేట్లు రాసిచ్చే తాసీల్దారునా, గెజిటెడ్ ఆఫీసరునా? చేస్తే అలాంటి పని ఏ లాంటి సమాజమో చెయ్యాలి. ఈ మధ్యనే పదమూడు దెయ్యాల్ని శాంక్షన్ చేశాం, గనాపురంలోని మునసబు దెయ్యం అక్కడి ప్రజలకి నచ్చలేదంట. దాన్ని వుడత పాటు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం అంటూ పత్రికలో ఇంగ్లీషులో రాసేదానికి నేనం ఆపేస్తున్నానా? ఏంటి మాంగారూ, మీ ఫ్రెండ్స్ వచ్చినప్పుడంగా ఎన్నాళ్ళో చెప్తే సహజంగా అని ఒక్క మాటనవు. ఎందుకంటావు? మీరూ మీరూ ఒకటే. అసలీ దగాకోర్లని నమ్మకూడదు.' అని కన్నా మొదలెట్టాడు సుబ్బిరెడ్డి. అతను మంచి హాస్యప్రియుడు, సహృదయుడూనూ.

కాని హృదయనాథ్ అదేమీ వినే స్థితిలో లేడు. వెంటనే తన సూట్‌కేస్ పట్టుకుని బయలుదేరి "పదరా రాజా. ఆ దీనురాలు ఆదెమ్మనీ, ఆమె మూఢ కుటుంబం ఏ క్రూర హింసలకి గురి

దెయ్యాలు లేవు జాగ్రత్త

(18వ పేజీ తరువాయి)

చేస్తోందో చూద్దాం." అన్నాడు. వాళ్ళెవరు వెళ్తున్నారో, ఎంత దూరమో, వెళ్ళి వచ్చేసరికి ఆకలేసి వాడిపోతామేమో, అని నేనాలోచిస్తున్నాను. అందుకే వాడి మాట ఆలోచించడు. ప్రతీ ఉద్యమకారుని వెనకాలా నాలాంటి సారథి సచివుడుగా ఉండి వుండాలి. లేకపోతే తిండీనిద్రా లేక చస్తారు.

మేమిద్దరం ఎంతచెప్పినా హృదయనాథ్ హృదయం కరగలేదు. వాడికి తోచదు; చెప్తే వినడు. అదే ఈనాటి 'కార్యశూరుల' లక్షణం. కాకపోతే ఇంత మంది దేశం కోసం కృషి చేస్తుంటే దేశం మంచి వేపు పోదేమి? ఉసూరుమంటూ లేచాను. రాత్రి నిద్ర లేదు, ఉదయమింకా మెడిటేషన్ కాలేదు. చిరాగ్గావుంది.

సుబ్బిరెడ్డి ఎంతో దిగులు పడుతూనే మాకు సదుపాయాలన్నీ ప్లాన్ చేశాడు. ఆ వూళ్ళో వున్న తన బంధువు ఇంట్లో ఒకగది ఖాళీ చేయించమనీ, భోజనాలు సిద్ధం చేయమనీ ఓ పాలేరుని వుడతపాడు అడ్డంగ రిని తరిమాడు. మాకు గైడ్‌గా మల్లోకణ్ణి పంపాడు.

వుడతపాడు చేరేసరికి పదిన్నరైంది. అప్పటికి గోపాల్ పేరు సుభాన్ కూడా అయింది. చెంచురెడ్డిగారింట్లో అల్లుడి మర్యాదలు జరిగాయి. స్నానం చేసి టి.వి.ఎస్. లో కూర్చున్నాను మధ్యలో నన్ను ముట్టుకుంటే చంపేస్తానని సుభాన్‌కి మాట ఇచ్చి.

గోపాల్ ధ్యానం నిర్విఘ్నంగా సాగిపోయింది. శరీరాన్నీ మనసునీ రెక్సోనా సబ్బుతో కడిగేసి నవవికసిత పుష్పంలా తాజాగా చేసింది.

ధ్యానం పూర్తిచేసి కళ్ళు తెరిచాను. సుభాన్[గోపాల్]ముటముటలాడుతున్నాడు. "విద్యావంతుల్లో కూడా ఇలాంటిమూఢనమ్మకాలుండబట్టే దేశం ఇలా వుంది" అన్నాడు గుర్రుగా.


"మూఢనమ్మకమో కాదోగాని ఇది లేకపోతే నిన్నూ నీ వాగుడుని భరించే ఓపిక నా కుండదు. అపుడు నువ్వూ, నీ పత్రికా, నీ ఏకైక స్నేహితుడూ - ఏమీ మిగలవు." అని ప్రశాంతంగా వాడినోరు మూసి, "పద శేషయ్యగారింటికి ఈ పాటికి దెయ్యాన్ని బంధించేస్తే మనం చూసేదేమీ వుండదు" అని బుజ్జగించాను. చెంచురెడ్డిగారమ్మాయి సునంద (ఏడోక్లాస్ ఏ సెక్షన్)కి మేం ఎక్కడికెళ్తున్నామో చెప్పి బయల్దేరాం.

శేషయ్యగారిల్లు తాతలనాటిది మూడు వంతులు శిథిలమైంది. దానికి పడిగట్టాల ఇవతల విశాలమైన అరుగులున్నాయి. వీధి నానుకుని. అక్కడ కూచొని ఉన్నారు ఆదెమ్మ కుటుంబీకులు. ఆదెమ్మ నిలుచుని రకరకాలుగా ఒళ్ళు విరుచుకుంటూ ఏడుస్తూ, నవ్వుతూ, అందర్నీ తిడుతూ గాలితో యుద్ధం చేస్తూ నానా రభసా చేస్తుంటే ఆవిడని అదుపులో పెడుతున్నారు ఇద్దరాడవాళ్ళు.

సుభాన్ బుల్లెట్‌లా వెళ్ళి "ఏడీ ఆ ప్రజా వంచకుడు?" అనడిగాడు. అర్థంగాక "ఎవురండీ" అన్నారు ఒకతను.

"వాడే ఆ శేషయ్యగాడు. మూఢనమ్మకాలతో ప్రజల్ని మభ్యపెడుతూ బొజ్జ పెంచుతున్న ద్రోహి" అని అరటి పండొలిచి పెట్టినట్టు వివరించాడు.

"ఈడ అలాంటోళ్ళెవరూ లేరండి. ఇది శేషయ్యగోరిల్లు" అన్నాడతను. వెంటనే సుభాన్‌కి సాయం చేద్దామని 'ఆ ముందింట్లో అడగండి. అసలు మీరడిగేమనిషిది ఈ ఊరో పక్కూరో. గోదారొడ్డున ఉడత పాడు వుందండి. అక్కడంతా రాజులు.' అని చెప్పాను.



"పచ్చికోడా గుర్రమెక్కితే గుర్రం వీలా తన్నిందిరా నిన్ను? దానికాళ్ళు నెత్తి మీదున్నాయా?" అని శృతి కలిపింది ఆదెమ్మ బుగ్గలూరించి గాలి స్పీడగా ఊది ఆ గాలిని గుప్పెట్లో పట్టుకుంది.

"ఆదెమ్మగారూ క్షమించండి దెయ్యాలు లేవు. ఇది మూఢనమ్మకం. ధనికవర్గమూ, పురోహితవర్గమూ శ్రమజీవుల్ని దోచుకోడానికి పెట్టిన కట్టు కథలివి" అన్నాడు సుభాన్.

"ఎవ్వరా ఆ పేలాపన? నోర్మూసుకో!" పదహారుగురు ఘంటసాలలు శంకర్ జైకిషన్ ఆర్కెస్ట్రాతో కలిసి వందమైకుల్లో పాప్ సాంగ్ అందుకున్నంత బిగ్గరగా, భూమి అదిరిపోయేలా ఓ పురుషస్వరం ఆ పాత ఇంట్లోంచి వినపడింది. అందరం ఒక్క క్షణం అలా వుండిపోయాం. ఇది మనిషి గొంతా రాక్షసి గొంతా అనిపించింది నాకు. గుండె దడదడలాడింది.

నేను కొద్ది క్షణాల్లో తేరుకుని చుట్టూ చూసేసరికి ఓ వింత దృశ్యం కనిపించింది. ఆదెమ్మ ఒక బంధువు ఒళ్ళో తలపెట్టుకుని పడుకుని వుంది. మిగతా వాళ్ళు ఏవో గుసగుసలాడుతున్నారు. సుభాన్ వేళ్ళు చెప్పుల్లోకి దూర్చి గుడ్లు మిటకరిస్తూ కూర్చున్నాడు.

ఓ నిముషం గడిచాక తగ్గు స్థాయిలో మాటలు మొదలెట్టారు ఆదెమ్మ కుటుంబీకులు. దెయ్యం పట్టిన తర్వాత ఆదెమ్మ నిద్రపోడం ఇవ్వడేనట. ఇవ్వాళా నిద్ర పోయేది కాదు తిండి తినేది కాదు. ఇంట్లో కూడా ఎవర్ని నిద్ర పోనివ్వదు. ఏడ్చి ఏడ్చి అలసిపోయిన పాపలా నిద్రపోతున్న ఆదెమ్మని చూస్తుంటే నా హృదయాన్ని ఎవరో పటకారుతో మెలితిప్పుతున్న బాధ కలిగింది. వీళ్ళకి రెక్కాడితే కాని డొక్కాడదు. ఒకప్పుడు రెక్కాడినా డొక్కాడదు. దానికి తోడు ఈ దెయ్యమో కాదో ఏదైతేనేం ఇదో పీడ. గతం వారం రోజులు యాతనతోనూ వడిలిపోయిన మొక్కలా అయిపోయింది ఆదెమ్మ. ఈ బాధలు తప్పవా మనుషులకి? పేదరికం, నిరక్షరాస్యత తొలగిస్తే దెయ్యాలు పోతాయా మనుషుల మనస్సుల్లోంచి? అమెరికాలో కూడా నమ్ముతున్నారుగా మరి... ఇలా నేను ఆలోచిస్తుంటే నుదుట పెద్ద కుంకుమ బొట్టుతో చేతిలో ఓ పళ్ళెంతో మాంత్రికుడు శేషయ్య వచ్చాడు. వాళ్ళందరూ దణ్ణం పెట్టారు.

శేషయ్య కంచుకంఠం మళ్ళీ మోగింది. "ఎవరిక్రా దెయ్యం?"

"ఈపిల్లనండి. ఇప్పుడే తొంగుందండి. యీ వారం రోజుల్నించీ రేత్రీ పగలూ ఒకటే బాద. అన్నం ముట్టడం, ఏడ్వరోడం మానేసింది. తవరే రచ్చించి కాయాలండి. తమ పేర్చెప్పుకుని..." ఆదెమ్మ మేనమామ వీరయ్య చెప్పకు పోతున్నాడు.

శేషయ్య నిద్ర పోతున్న ఆదెమ్మమీద నిదానంగా నిమిషం సేపు చూపు నిల్పి తరవాత తల ఊపి చిరునవ్వు నవ్వాడు, "నే



1979 మే నెలలో వెల్లటూరులో నవరంగ్ చిత్రకళా నికేతన్ వారు నిర్మించిన 6వ అఖిల భారత బాలల చిత్రకళా ప్రదర్శనంలో అత్యుత్తమ చిత్రంగా ఎన్నికైన వర్ణచిత్రం "పేరంటానికి" రచన: శ్రీ ఐ. జె. సన్యాసిరావు, అరసవిల్లి.

వస్తే సేందుకే మీ లేద్రా. ఆ దెయ్యం ఇప్పుడో ఉడాయించింది. మీ రిక్కడికి వచ్చేసరికి వుంది. ఇప్పుడు లేదు. పిల్లకేం ఫర్వాలేదింక. ఇంటికెళ్ళేసరికి మామూలుగా మీలా అయిపోతుంది. తీసుకెళ్ళండి" అన్నాడు.

వీరయ్య కంగారు పడ్డాడు. "పంతులు గోరూ కనికరించండి. డబ్బు లేవోళ్ళం అని యిసిరి కొడతన్నట్టున్నారు. మీ రెంత సెప్తే అంతా యిచ్చుకుంటాం. పిల మామూలు మనిసయితే సాలు. డబ్బు ఎప్పుడేనా వొత్తుంది కట్టపడితే" అని జేబులోంచి కొన్ని నోట్లు తీశాడు. అందివ్వ బోతూంటే శేషయ్య మళ్ళీ నవ్వి "నియ్యిల్లు బంగారం గానూ. నేను దెయ్యాని వదిలిస్తే నాకు డబ్బెందుకురా? అలా తీసుకుంటే నా విద్యంతా ఎగిరిపోతుంది. నేను పూజలో వున్నాను మీరిక్కడికివచ్చేసరికి ఇంట్లోవాళ్ళు దీని పేరు చెప్పారు మిమ్మల్నడిగి. అవునా? ఆ తర్వాత ఎవరో కాకిలా అరుస్తుంటే అక్కడ నా చెవులు పగిలిపోతున్నట్లనిపించి ఇసిరాను. అవునా? అంతేనా నేను మీకోసం ఇంకేమైనా చేశానా? నాకు కోపం తెప్పించకు డబ్బు లాశపెట్టి. కావలిస్తే ఈ విభూతి ఇస్తాను; పొట్లం కట్టి. దానికి రూపాయి పావులా అవుతుంది" అన్నాడు. వీరయ్య ఏదో గొణుక్కుంటూ రూపాయి పావలా గడపమీద పెట్టి విభూతి పొట్లం తీసుకున్నాడు.

శేషయ్య నన్నూ సుభాన్‌ని చూసి ఆశగా "మీపని ఏమిటి? విభూతా, రక్షరేకా, తాయెత్తా? అన్నీ రకాలూ వున్నాయి. పది రూపాయల పావలా నుంచి అర్థ నూటపద హార్ వరకూ. మీకు నచ్చినది తూగ్గలిగినది తీసుకోండి" అని మా క్కొంచెం దూరంలో కూర్చున్నాడు. ఆయన మీద జాలితో - అంతకంటే ఆయన కూలిపోతున్న ఇంటిమీద జాలితో - రెండు పదింపావలా తాయెత్తులు కొన్నాను. అర్థరూపాయి కన్సెషన్ కూడా ఇచ్చాడు శేషయ్య. ఆ తర్వాత దెయ్యాలెన్నిరకాలో, దేన్ని ఎలా ఎదుర్కోవాలో, తన పనిలో సాధక బాధకాలేమిటో శేషయ్య చెప్తూ ఉండగా మూడుసార్లు మాకు వెంచురెడ్డి గారింటి దగ్గర్నుంచి భోజనానికి పిలుపు వచ్చింది. చివరికి రెండు గంటలకి లేచివెళ్ళి, ఫూటుగా తిని నిద్రపోయాం. నేను సుభానూ.

నేం నిద్రలేచేసరికి ఆరుగంటలవుతుంది. తూర్పునించి చీకట్లు ప్రవహిస్తున్నాయి. కాఫీలు తాగి వెంచురెడ్డిగారితో పదినిమిషాలు కాలక్షేపం చేసి సెలవు తీసుకున్నాం. ఏంచేతో సుభాన్ ముభావంగా వున్నాడు. అదో వింత అనుభూతి నాకు. చాలా ఆశ్చర్యం కూడానూ సముద్రం నిశ్శబ్దంగా వున్నట్టు.

ఊరు దాటి పొలంగట్ల మీద నడుస్తూ "త్వరగా నడు. అవతల సుబ్బిరెడ్డి మనకోసం ఎదురు చూస్తుంటాడు." అన్నాను.

సుభాన్ వెంటనే వేగం హెచ్చించి పది సెకన్లు కాగానే నేలమీదచతికిల పడ్డాడు. "మునిసిపల్ చెత్తబండి లాగే ఎగ్గల్లా అడుగడుగునా ఈ హాల్ లేమిటి దేవ్వోయ్" అన్నాను.

"కాదు నీతో చర్చించాలి కూర్చో" అన్నాడు సీరియస్‌గా.

కూర్చున్నాను.

"శేషయ్య దెయ్యాన్ని నిజంగా వదల గొట్టాడా?"

"దెయ్యం నిజంగా ఉందంటావా?" సూటిప్రశ్న వేశాను.

"లేదనుకో. కాని ఆదెమ్మ అంతసేపూ చేస్తున్న గొడవ మానేసి నిద్రపోయింది కదా. ఏదో జరిగి ఉండాలి."

నాకూ అర్థం కావటంలేదు. ఓ పది నిమిషాలు జరిగిందంతా జాగ్రత్తగా గుర్తు చేస్తున్నాను. మనస్సులో 'షాక్ థెరపీ' అనే మాట మెరిసింది హఠాత్తుగా. ఆదీసంగతి సుభాన్ చేస్తున్న గోల వినపడి శేషయ్య ఆపమని అరిచాడు కదా. ఆ గావుకేక సుభాన్‌నీ, నన్నూ, మిగతావాళ్ళనీ అదర గొట్టింది కదా. ఆదెమ్మ ఆ షాక్ కి సొమ్మసిల్లిపోయుంటుంది. ఎలక్ట్రిక్ షాక్ ట్రీట్‌మెంట్‌లోనూ అదేగా జరిగేది. ఏటొచ్చీ ఎలక్ట్రిక్ షాక్ యిస్తే మెదడు దెబ్బతినే అవకాశముందనీ ఇప్పుడు కొందరు సైకాలజిస్టులు అంటున్నారు. శేషయ్య షాక్‌లో అలాంటి ప్రమాదం లేదు. (చెవులు పగలచ్చనుకోండి. అది వేరే విషయం) అదే చెప్పాను సుభాన్ కి. నా సిద్ధాంతం నమ్మేడో లేదో కాని, వాడేం మాట్లాడలేదు.

బాగా చీకటి పడింది. సంచిలోంచి టార్చ్ తీసి నడుస్తుంటే గంటలో కొండ గుంట రోడ్డొచ్చేసింది. వంతెన వచ్చింది మరోగంటలో. అక్కడ మళ్ళీ కూలబడ్డాడు సుభాన్.

"లేవరా బాబూ. మా అల్లుడు, అతని పెళ్ళాం, పిల్లలూ మన కోసం ఎదురు చూస్తూ తిండి తినకుండా మాడిపోతుం


రచయితలకు మనవి

జూన్ ఒకటో తారీఖు నుంచి తపాలా రేట్లు మారేయి. ఈ మార్పును గమనించి తదను గుణంగా తపాలా బిళ్ళలను అతికించి మాకు పంపే ఉత్తరాలు, బంగీలు పోస్టు చేసి రచయితలు పాఠకులు మాతో సహకరించాలని మనవి.

— సం:

చూపుకి
అందం
కంటికి
చలవ

అదే
ఐటెక్స్
కాటుక



స్థానికమైన ఉత్తమ తైలముల మూలికల మిశ్రమంతో శాస్త్రరీత్యా తయారైనది ఐటెక్స్.



పెట్రోలియమ్ జెల్లీగాని, మైనం గాని, ఏ విధమైన రంగుగాని చేర్చబడనిది ఐటెక్స్.

కళ్ళకు కాంతి, చలవ ఆకర్షణలను కల్పించుటలో సాటిలేనిది ఐటెక్స్.

35 ఏళ్లుగా మీ అపార విశ్వాసమునకు ఒక చిహ్నము ఐటెక్స్.

మీ సౌందర్యమునకు మీ కన్నులే జీవనాడి. దానికి సాటిలేని ఉత్తమమైన కాటుకనే వాడాలి. అదే ఐటెక్స్ కాటుక అని వేరే చెప్పాలా?

ARAVIND LABORATORIES MADRAS-600 033



వంటలు

బొయ్ తాళ్ బన్

కావలసిన వస్తువులు :- గుమ్మడికాయ ఒక కే. జీ (తీపిది), కొబ్బరికాయ సగం, ఏలకలు అయిదు లేక ఆరు, వరిపిండి 200 గ్రా., మైదా 50 గ్రా., నెయ్యి లేదా డాల్డా పావు కేజీ, ఉప్పు తగినంత.

తయారుచేయు విధానం :- మొదట గుమ్మడికాయపై తొక్క తీసి, శుభ్రంగా కడిగేక, చిన్న చిన్న ముక్కలుగా తరుక్కోవాలి. పిమ్మట కొంచెం నీరు పోసి ముక్కలను మెత్తగా ఉడికించాలి. ఈ లోపల కొబ్బరిచెక్క కోరుకుని సిద్ధంగా ఉంచుకొనవలెను. ఏలకలు పొడి చేయవలెను. మైదాపిండి, వరిపిండి, ఏలకపొడి, ఉప్పు, కొబ్బరికోరుతోపాటు ముద్దగా చేసుకుని ఉడికిన గుమ్మడికాయ ముక్కలతోపాటు కలిపి, బాణలిలో మరుగుతున్న నెయ్యి లేదా డాల్డాలో పోసి కలియబెట్టాలి. తర్వాత బాణలి దించుకుని, బాణలికి సరిపడ్డ మూతపెట్టి మామూలు రొట్టె కాల్చుకున్న మాదిరిగా దాని మీద నిప్పులు పోసి కాల్చాలి. యిది మామూలు బియ్యపునూక రొట్టెకంటే బావుంటుంది. ఒరిస్సా ప్రాంతంలో యీ వంటకం ఎక్కువగా చేస్తుంటారు.

— శ్రీమతి ప్రభా మల్లిబాబు.

ఉండే చౌడా

కావలసిన వస్తువులు:- కంది పప్పు 1 సావుశేరు, శెనగ పప్పు 1 పావుశేరు, ఎండు మిరప కాయలు–10–14, చింతపండు–200 గ్రాములు, ఇంగువ - చిన్న ముక్క, పచ్చికొబ్బరి చిప్ప–1, మినపప్పు – 2 టేబిల్ స్పూన్లు, పసుపు – చిటికెడు, ఉప్పు-2 టేబిల్‌స్పూన్లు.

తయారుచేయు విధానం:- కంది పప్పు, శెనగపప్పు, మినపప్పు మూడూ నానబోసి నానిన తర్వాత వడబోసి మిరపకాయలు, ఇంగువ, ఉప్పు అన్నీకలిపి గట్టిగా మరియు బరకగా రుబ్బవలెను. రుబ్బిన పిండిలో రెండు టేబిల్ స్పూన్లు వేరుశెనగ నూనె, కొబ్బరికోరుకూడా కలిపి సపోటాలంతేసి ఉండలు చేయవలెను. పులుసుకు చింతపండు పిసికి నీళ్ళుగా చేసుకుని పైచెప్పిన ఉండల పిండిని పులుసులో కలిపి కొద్దిగా పుప్పు వేసి స్టీలు గిన్నెలో సన్నటి సెగమీద మరుగుతున్నపుడు ఉండలు ఒకదానికొకటి తగలకుండా పట్టినన్ని ఉండలు గిన్నెలోవేసి ఉడకబెట్టాలి ఉండలు పులుసులో పైకి తేలినపుడు ఉడికినట్లు గమనించాలి. వాటిని చేతోమ్ముట్టుకుని చూస్తే గట్టిగా వుంటాయి. గరిటతో ఉండలు చితక్కుండా, అడుగంటకుండా బాగా కలపాలి. అంత పిండిని ఉండలుచేసి ఉడికించి తీసుకున్న తర్వాత ప్లేటులోకి తీసుకోవాలి. కొద్దిగా ఆరిన తర్వాత అన్నంలో ఉండలు చిదిపి కలుపుకుని తింటే రుచిగా వుంటాయి.

— శ్రీమతి వేంకట సుబ్బమ్మ.

దెయ్యాలు లేవు జాగ్రత్త

టారు." అని వాడి చెయ్యిపట్టి లేవదీయబోతే చుర్రుమంది జ్వరంతో సుభాన్ ఒళ్ళు కాలిపోతోంది.

చుట్టూ నీటు చూసినా సిరా లాంటి చీకటి. అద్భుతమైన ఘనీభవించిన చీకటి. యోగి హృదయంలోని దివ్య తేజంలా, త్రికాలాతీతమూ, అనంతమూ అయిన శుద్ధ చైతన్యంలా సృష్టినంతనీ మాయం చేస్తున్న చీకటి. సముద్రంలా నలు దిక్కులా నిండి మేడల్నీ, పాకల్నీ, మనుష్యుల్నీ, పశువుల్నీ ప్రశాంతంతో నింపేసిన చల్లని చీకటి.

నా గుండెల్లో మాత్రం మినుకు మినుకు మంటోంది ఆందోళన ఈ గోపాల్‌గాణ్ని ఊళ్ళోకి ఎలా చేర్చడం ? వాణ్ని జాగ్రత్తగా ఒకచేత్తో పట్టుకుని పక్కని నేనూ కూర్చున్నాను. సుబ్బిరెడ్డి పొలం దిక్కు నించి చీకటి మీద తేలకుంటూ వస్తున్న పాటని వింటున్నాను. ఎవరో నిశ్చింతగా చీకటేగా ఎవరూ చూడరులే అనే ధీమాతో, చాలా కర్కశమైన పెద్ద గొంతుతో పాటలు పాడుతున్నాడు. కొన్ని రామ కీర్తనలూ. కొన్ని బ్రహ్మరామ కీర్తనలూ, మధ్య మధ్య [illegible], ఒక రకపు ధ్వనిక తెలుగు కవిత్వంలా కసిగా, గంభీరంగా అర్థ రహితంగా నిషహ్పాదిగా పాడుతున్నాడు. పొలాల్లోంచి రైతుల కేకలు అప్పుడప్పుడు గాలిమీద తేలి వస్తున్నాయి. పన్నెండయింది.

గుర్రం బండి ఒకటి ఆ రోడ్డున వస్తూంటే లేచివెళ్ళి అటకాయించాను బండి సాయిబు నన్ను గుర్తుపట్టేడు. బండి ఆపి ఎక్కి కూర్చోమన్నాడు. సుభాన్ సంగతి చెప్పగానే దిగాడు. ఇద్దరం వాణ్ని మోసుకుపోయి బండిలో పడుకోబెట్టాం. నేను బండెక్కి సాయిబుకి ఓ సిగరెట్టిచ్చి, నాదీ తనదీ వెలిగించాను. ఊళ్ళో విశేషాలు చెప్తూ గుర్రాన్ని అదిలించాడు సాయిబు.

"దెయ్యం ఉండే" చింత చెట్టు సమీపించేసరికి నాకు ఉదయం సుబ్బిరెడ్డి చెప్పిందంతా గుర్తొచ్చింది. ఇందాకట్నించీ తనగానంతో నన్ను ఆకట్టుకున్న "మధుర" గాయకుడు ఆ చెట్టుకిందే కూర్చుని ఉండటం గుర్రబ్బండి దీపం కాంతిలో కనిపించింది.


"ఎవరతను"

"అదా ! తాగుబోతు పద్దయ్య. బలినాయుడుగారి పెద్ద పాలేరు. పొలం కాపలా కని వచ్చి పెడతాగ యిక్కడే కూకుంటాడు. యీగాడి బారియాకే దెయ్యం పట్టింది. ఆదెమ్మకి యీ సెట్టుకాడ పుల్లలేరుకుంటుంటేనేగదా దెయ్యం పట్టింది. శయ్యాలి దిగి పోయిందట–"

అంతదాకా జ్వరం మైకంలో జోగుతున్న సుభాన్ మెడపైకెత్తి "ఈ దెయ్యం అందర్నీ పట్టదా" అన్నాడు హీన స్వరంతో. బండి సాయిబు గల గలా నవ్వి గుర్రాన్ని ఓ సారి కొరడాతో కొట్టి "అల్లాని నమ్ముకుంటే సైతాన్ కూడా మనకాడికిరాడు. దెయ్యాలకి రూల్లుంటాయి కొన్ని పెంకి దెయ్యాలికి మాత్రం యిలా కొట్టాల్సిందే కొరడాతో. అద్గదీ గుర్రం" అని కర్రతో బండి చక్రం అకుల్ని అడ్డుతూ టకటకలాడించాడు.

ఐదు నిమిషాల్లో సుబ్బిరెడ్డి ఇల్లు చేరుకున్నాం. ఆ యిల్లు ఇంటా బయటా విద్యుద్దీపాల కాంతితో నిండి మెరిసిపోతోంది.

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.



అంతేమరి!

భాగవతుల సుబ్రహ్మణ్యం

ఓనాటి తెల్లవారుఝామున విశ్వనాథశాస్త్రి తొందరగా సంధ్యావందనం ముగించుకుందామని నూతిలో చేదవేసి కొయ్యబారిపోయేడు. చేతిలో చేద జారిపోయింది. అతడిని ఆ విధంగా చేసిన సంఘటన ఏమిటంటే నూతిలో చచ్చిపోయి, బాగా ఉబ్బిపోయిన పిల్లి దర్శనం ఇవ్వడం. విశ్వనాథశాస్త్రి అసలే చాదస్తం మనిషి. శకునాలంటే పిచ్చినమ్మకం. ప్రొద్దున్నే పిల్లి ముఖం–అందులోనూ చచ్చినపిల్లిని చూడవలసి వచ్చినందుకు విసుక్కున్నాడు. ఎన్ని రకాలుగా తిట్టాలో అన్నిరకాలుగానూ ఆ పిల్లిని శాపనార్థాలు పెట్టి, దాన్ని బయట కీడ్పించే ఏర్పాట్లు చెయ్యడానికి, ఇంట్లోకి విసవిసా నడుచుకుంటూ వచ్చి పెరటి గుమ్మం దగ్గర కాలు బెణికి పడిపోయాడు.

"హమ్మ మాయదారి ముండ పిల్లి! శకునానికి అప్పుడే ఫలితం కనిపిస్తోంది. దీం దుంపతెగ!" అనుకొని కాలు రాసుకుంటూ అక్కడే కూలబడ్డాడు.

ఇంతలో పెద్దవాడు శంకర్రావు పెరట్లోకి వస్తూ "అదేమిటి నాన్నా! అక్కడే కూర్చున్నారేం?" అంటూ అడిగే సరికి, అసలే కోపమ్మీగ ఉండడంచేత "వెధవా! ఆ నూతిలో పిల్లి చచ్చి మూడు రోజులైనా చెప్పవేం?" అని వాడిమీద విరుచుకుపడ్డాడు విశ్వనాథశాస్త్రి.

"ఇది బాగుంది నాన్నా! మీరు చెప్పేదాకా నూతిలో పిల్లి చచ్చినట్టు నాకు తెలియదే! బయటకు తేలేదాకా ఎవరికి మాత్రం ఎలా తెలుస్తుంది?" అని నూతి దగ్గరకు వెళ్ళి [illegible] శంకర్రావు.

ఇంట్లోంచి [illegible]గా నూతి చుట్టూ చేరారు.

"అన్నయ్యా! పురుగులు కూడా పట్టి వస్తుంది. ఎన్నాళ్ళైంది చచ్చిందో ఏమిటో? ఆ నీళ్ళు అలాగే తాగేస్తున్నాం! ఏం రోగాలొస్తాయో ఏం ఖర్మో!" వసంత అంది.

"నువ్వు నోరు మూస్తావా లేదా! వెధవ్వాగుడు వాగక!" విశ్వనాథశాస్త్రి పంచె సవరించుకొని కాలు కుంటు కుంటూ మళ్ళీ నూతి దగ్గరకొచ్చి నిలబడ్డాడు.

"దానికేం కష్టమొచ్చిందో! ఆత్మహత్య చేసుకుంది. అలా నేనూ చస్తే నాకూ ఈపీడ విరగడైపోను." లోపల్నుంచి అనసూయమ్మ ఎవర్ని తిడుతోందో అర్థం కావడంలేదు.

విశ్వనాథశాస్త్రికేమి పాలుపోవడంలేదు. త్వరగా సంధ్యావందనం పూర్తి చేసుకొని ఊళ్ళో పౌరోహిత్యానికి వెళ్ళాలి. శెట్టిగారింట్లో ఇవాళ ఆబ్దికం కూడాను. వేగం వెళ్ళకపోతే విసుక్కుంటాడు అతడు.

"ఒరేయ్! పిల్లిని తీయడానికి ఎవర్నయినా పిలువ్!" పెద్దకొడుక్కి ఆర్డర్ వేశాడు శాస్త్రి.

"నాన్నలూ! పిల్లిని తీస్తే మాత్రం ఆ నీళ్ళు మీ మడికి పనికొస్తాయేంటి?" నాలుగేళ్ళ చిన్నవాడు అమాయకంగా అడిగాడు.


డాక్టరుగారూ! నా బొమ్మ పాపకు
కులాసాగా లేదండీ.
కాస్త పరీక్ష చేయండి.
జ్వరం లేదు. కానీ,
కడుపునొప్పితో అవస్థ పడుతోంది.
పాపకు ఎప్పుడైనా
ఉపశమనంగా లేనప్పుడు
వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటర్
ఉపశమనాన్ని చేకూర్చగలదు.
మా అమ్మకూడా నాకు
దీనినే యిచ్చేది
IMPORTANT TO MOTHERS
WOODWARDS' CELEBRATED
"GRIPE WATER"
AN
INFANTS' PRESERVATIVE
FOR THE DISORDERS OF CHILDREN VIZ —
SHAKE THE BOTTLE BEFORE OPENING
Alcohol Content (Dehydrated) 4 to 6% V/V
వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్
100 సంవత్సరాలకు పైగా చాతుర్యమైన
తల్లులకు విశ్వాసపాత్రమైనది.
వుడ్‌వర్డ్సు కడుపునొప్పి, ఉబ్బరం, అజీర్ణ విరేచనాలు మరియు పాపలకు
పళ్లు వచ్చేప్పుడు సంభవించే బాధలను నివారించి ఉపశమనాన్నిచేకూర్చగలదు.
CAS OPPL-1-TE 77

అంతే మరి!

"ఈ వెధవని నూతి దగ్గరకు రానిచ్చిందెవ్వరా! ఒసేవ్ వసంతా! పిడ్ని వాళ్ళమ్మ దగ్గరకు తీసుకుపో!" విరాగా అన్నాడు శాస్త్రి.

మధ్యవాడు మాధవ్ ఈ వార్త వీధిలో వాళ్ళందరికీ అప్పుడే అంటించేసి నట్టున్నాడు— ఒక్కొక్కళ్ళే రాసాగారు.

ఊరు మరీ బొత్తిగా పల్లెటూరు కావడాన, అది అసలే బ్రాహ్మణాగ్రహారం కావడాన గావంచాలు మీద రెగ గట్టుకొని ఉన్న బ్రాహ్మలంతా బంధ్యాలు చెప్పుకుంటూ "ఏమిటండీ శాస్త్రిగారూ! మీ నూతిలో పిల్లి పడిందట!" అంటూ పరామర్శకు వచ్చారు.

చాదస్తానికి తోడు అనుమానం మనిషి కూడా అయిన విశ్వనాథశాస్త్రి "పడడం కాదండీ! ఇదెవరో కోరి చేసిన పనిలా కన్పిస్తోంది. బహుశా ఆ వెధవ పోతయ్యగాడే చేసి ఉంటాడీ పని. వాడి పెళ్ళాం మాయింట అంట్లు తోముతూండేది. న్యాత్రి జాల క్రిందట చిన్న పేచీవచ్చి పని మాన్పించేశాను. ఈపని వాళ్ళదే అయి ఉంటుంది!" అని తన అనుమానం వ్యక్తం చేశాడు.

"ఆ జామిచెట్టు పెద్ద కొమ్మలు ఇటు నూతిమీదకు వాలి ఉన్నాయి కదండీ! బహుశా చెట్టు ఎక్కబోయి పిల్లి జారి పడిందేమో!" రెండిళ్ళవతల ఉన్న సూర్యం పంతులు గారవళ్ళికిలించుకుంటూ తను కనిపెట్టిన విషయం వివరించాడు.

"ఇన్నాళ్ళూ లేనిది ఈరోజేనా వచ్చింది? ఎప్పట్నుంచో ఉన్నాయండీ ఆ కొమ్మలు. అదేం కాదు!" అయిదో ఇంటి అవధాన్లు సూర్యం పంతులు మాట కొట్టేశాడు. అసలు విషయ మేమిటంటే వాళ్ళిద్దరికీ బద్ధవైరం.

నలుగురూ నాలుగు రకాలుగా ఓ వంక చర్చలు సాగించడం మొదలెట్టారు. బాగా తెల్లవారిపోయింది. సూర్యోదయం కూడా అయ్యింది.

"ఈ వెధవ ఎక్కడ తగలడ్డాడో! మనిషి నెవరినైనా తీసుకురా అంటే వెళ్ళిన వాడు గంటైనా తిరిగి రాలేదు. ఏమిటో!" శాస్త్రి అసహనంగా విసుక్కున్నాడు.

మరో గంట గడిచిన తర్వాత "నాన్నా!



ప్రముఖ రాజకీయ వేత్త, కేంద్ర మాజీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య (67) జూన్ 5 న న్యూఢిల్లీలో గుండె పోటు తిరగబెట్టి అకస్మికంగా మరణించారు. వారు 1912 ఆగష్టు ఆరవతేదీన తెనాలి తాలూకాలోని సంగం జాగర్లమూడిలో జన్మించారు. 1952నుంచి పార్లమెంటుకు ఎన్నిక అవుతూనే వున్నారు.

అయిదు రూపాయలిస్తేనే కాని, పిల్లిని తియ్యడానికి ఎవరూ రారట!" అంటూ శంకర్రావు వచ్చాడు.

"ఇదేం ఖర్మరా నాయనా! వెధవ పిల్లిని తియ్యడానికి అయిదు రూపాయలు కావాలా?" అని పిల్లిని వదిలిపెట్టి వాడ్ని తిట్టడానికి మొదలెట్టాడు శాస్త్రి.

"పోనీ! నేను నిచ్చెన వేసుకొని దిగి తీసెయ్యనా?" శంకర్రావు మాట ఇంకా నోట్లో ఉండగానే "వెధవన్నర వెధవా! కులంలో తప్ప బుట్టావురా! మన వంశ మేమిటి? మన మర్యాద ఏమిటి? అలగా జనాల్లాగ కుక్కనీ, పిల్లినీ ఈడుస్తా నంటావా? నీకేం పొయ్యే కాలం! వెధవ బుద్ధులు నీకెలా వచ్చాయ్?" శంకర్రావు మీద మండి పడ్డాడు శాస్త్రి.

పౌరోహిత్యం తప్ప మరే ఆధారమూ లేని శాస్త్రి తాత ముత్తాతలు ఒకప్పుడు బాగా బ్రతికిన వాళ్ళు. అప్పట్లో బ్రాహ్మణాదరణ విశేషంగా ఉండేది. పలుకుబడీ, రాబడీ ఉండేవి. ఆ వంశంలో పుట్టిన శాస్త్రికీ అదే వంటబట్టి చాదస్తంనుంచి తప్పుకోలేక, మారుతున్న దేశ కాల మాన పరిస్థితులతో రాజీ పడలేక, తిన్నా తినకపోయినా గుట్టుగా సంసారం లాక్కొస్తున్నాడు. మరి అటు

ప్రవేశ పెడుతున్నారు

క్రొత్త గ్లూకోవిటా లెమన్

ఒకే ఒక్క ఫ్లేవర్డ్ గ్లూకోజ్

ఇప్పుడు, మీకు ఇష్టమైన గ్లూకోజ్, నిమ్మకాయ రుచితో లభిస్తోంది. ఇది విటమిన్ డి 3 మరియు కాల్షియమ్ ఫాస్ఫేట్‌లతో మరింత బలపరచ బడుతోంది. క్రొత్త గ్లూకోవిటా లెమన్, మీ అలసటను అతి త్వరగా పోగొట్టి, మీ సేదను తీరుస్తుంది. ఇంకా ఈ క్రొత్త రుచికరమైన సువాసనను అందరూ ఇష్టపడుతున్నారు నేడే కొని వాడండి. దీనిని ప్రతి ఒక్కరికి ఇవ్వండి!

ప్రపంచంలో అత్యధికంగా గ్లూకోజ్ తయారుచేసే వారినుండి.



ఆహ్లాదకరమైన రుచితో, అతి శీఘ్రంగా శక్తినిస్తుంది.

OBM 2951 TEL

కంటి వాడికి ఐదు రూపాయలిచ్చి పిల్లిని తీయించడం అంటే బాధగానే ఉంటుంది. ఆ ఐదు రూపాయలూ మరో ఖర్చుకు వెచ్చించవచ్చుననే ఆలోచనే వస్తుంది తప్ప, ఇప్పుడీ గండం గడిచి గట్టెక్కడం ఎలాగా? అని ఆలోచించలేక పోతున్నాడు. అప్పటికీ శంకర్రావు ముందుకొచ్చి పిల్లిని తీస్తానంటే వంశ మర్యాద అడ్డొచ్చింది. మరి ఈ సమస్య ఎలా విడుతుంది?

ఫలితంగా మరో నాల్రోజులుపోయి పిల్లి నూతిలోనే ఉండిపోయింది. ఆ నాల్రోజులూ ప్రక్కనే ఉన్న శంభుదాసుగారింట్లో నీళ్లు తెచ్చుకున్నారు.

విశ్వనాధ శాస్త్రికి రాత్రీ పగలూ ఇదే ఆలోచన. "పిల్లి నూతిలోంచి ఎలా బయట పడుతుంది? పడినా ఆనీళ్లు పనికొస్తాయా?

అంతే మరి!

పిల్లిని తియ్యటానికే అయిదు రూపాయలు అడుగుతున్న వాళ్లు మొత్తం నీళ్లన్నీ తోడి పారెయ్యటానికి ఇంకెంత అడుగుతారో! పైగా ఈ మధ్య నిలువు లోతున్నాయె!" ఇలా నిద్రపట్టక తిండి సహించక శాస్త్రి ఇబ్బందిపడి పోతున్నాడు.

ఏమయితే అదయిందని తండ్రి ఇంట్లో లేని సమయం చూసి, శంకర్రావు ధైర్యం చేసి, నాలుగు నిచ్చెన్లు కలిపి కట్టి నూతిలో దిగాడు. కుళ్లిపోయిన పిల్లి భరించరానంత కంపు కొడుతోంది. పురుగులు లుకలుక లాడుతున్నాయి. దిగాడే కాని దాన్ని బయట పడెయ్యడ మెలాగో తోచలేదు. ఇదంతా తండ్రి మూలాన్నే వచ్చింది. ఇంతవరకూ రాకముందే తీసేసి ఉంటే బాగుండేది. ఇప్పుడేం చెయ్యడం? ఊపిరి సలపనంత వాసనకు ముక్కు మూసుకున్నాడు— తండ్రి ఎక్కడ వచ్చేస్తాడో అనే భయంతో త్వరగా వెంట తెచ్చుకున్న త్రాడును పిల్లి కాలుకు ముడివేసి గబగబా నిచ్చెన ఎక్కసాగాడు.

ఇంతలో విశ్వనాధ శాస్త్రి వీధిలోంచి ఊడిపడ్డాడు. తండ్రి చేత తిట్లు తప్పవని శంకర్రావు భయపడసాగాడు. మాట మాత్రంగా అంటేనే విరుచుకుపడిన తండ్రి తప్పనిసరిగా చూస్తే తిట్టడమే కాదు — కర్రచ్చుకు కొడతాడన్నా ఆశ్చర్యం లేదు. ఇప్పుడేం చెయ్యాలి? మళ్లీ తండ్రి వీధిలో కెళ్లేవరకూ నూతిలోనే ఉండిపోతే!...

వెధవ వాసన! చంపేస్తోంది. ఇదేదో నా సహనానికి పరీక్షలా ఉంది—అనుకుంటూ బయటకు రావడానికి అవకాశం కోసం ఎదురు చూస్తూ అలా నిచ్చెన మీద సాయంత్రం వరకూ నిలబడి ఉన్నాడు.

ఆరోజు విశ్వనాధ శాస్త్రి ఎంతకూ ఇంట్లోంచి కదలేదు. వేదం పారాయణ చేస్తూ వీధి వాకిట్లో కూర్చున్నాడు.

క్రమంగా చీకటి పడింది. దీపాలు పెట్టే వేళవుతుండగా శంకర్రావు మెల్లగా నిచ్చెన ఎక్కి, చచ్చినపిల్లి తోకతో బయటపడ్డాడు. అప్పుడే సరిగ్గా విశ్వనాధ శాస్త్రి కూడా పారాయణ ఆపి పెరట్లోకి వచ్చాడు. చేతిలో పిల్లితో ఎదురుగా శంకర్రావు...

శంకర్రావు వణికిపోసాగాడు. ఎదురుగా తండ్రి యమునిలా కన్పిస్తున్నాడు. నిల్దొక్కుకుందామన్నా ధైర్యం జారి పోతోంది. అజానుబాహువు, గంభీర విగ్రహం అయిన తండ్రి మాటంటేనే భయపడే శంకర్రావుకు ముచ్చెమటలూ పోసేస్తున్నాయ్.

"ఎలాగయితేనేం తీసేసి రక్షించావ్! ఎవరికీ చెప్పకుండా, రెండో కంటివాడికి తెలీకుండా దాన్ని పెరట్లోంచి తీసుకువెళ్లి ఊరవతల చెరువు గట్టుమీద పారేసి సోమయాజులు గారింటికెళ్లి స్నానం చేసేయ్! నేనెప్పుడో వెళ్లి హెల్తాఫీసునుంచి బ్లీచింగ్ పౌడరో తెచ్చి నూతిలో కలిపేసెయ్. కొన్నాళ్ళకు అదే సర్దుకుంటుంది. తర్వాత తోడిద్దాం!" అనేసి వెళ్లిపోయిన తండ్రి వంక స్టన్ అయిపోయి చూడసాగాడు శంకర్రావు.. అంతే మరి!

నడకలో తేడా !?

కార్తవాసు అనే వోడరోంట బొంబాయి వోడ రేవుగో గిగి ఇద్దరు స్త్రీలు కస్టమ్స్ చెకింగ్ అయ్యాక బోగస్తున్నారిలా నడుస్తూ పోతుంటే వో కస్టమ్స్ ఆఫీసరుగారికి అనుమానం వచ్చి మళ్లీ వారిని సోదా చేయించాడట. ఆ సోదా లోను ఏమీ దొరకలేదట. కానీ వారి ముఖాల లోని భయం వల్ల అనుమానం ఇంకా స్థిరపడి అంతా మరింత సోదా చేస్తే 15 తులాల బంగారం వారి మర్మావయవాలలో దొరికిందట !

కోతులపై నీతుల ప్రభావం !

సాగర్‌లో పౌరులు కోతుల బాధభరించలేక, పదులన్ని కోరిక మున్సిపల్ కమీషనరుకు ఫిర్యాదు చేశారట. ఆరేసిన బట్టలు, గిన్నెలూ, గొడుగులూ, కూరలూ, నారలూ, పిల్లలచేతుల్లో ఏదుంటే అదీ ఎత్తుకు పోవడమేగాక, పెంకు టిళ్ళపెంకులు ఒత్తిగిల్లించి ఇళ్లల్లోను వెక్కిరింపు, వంట సామానులను, వంటకా లను కూడా ఎత్తుకుపోతున్నాయట. కమీషనరు గారు ఏం జెయ్యాలో తెలీక మిస్టర్ షేక్ అనే అతన్ని పిలిపించి, అతను షేక్ ఖురాను లోంచి కొన్ని నీతులను చదవనారంభించాడట. కోతులన్నీ కిక్కురుమనక కుండా అతన్ని వెంబడించి తమకోసం సిద్ధంగా వున్న బోనుల్లో ! వెళ్లిపోయాయట! రామాయణం చది వితే రాబు పెనుమంటాయా! షేక్ గారికి రామాయణం వచ్చుండక పోవచ్చు. లేకపోతే సాగర్ కోతులకు రామాయణకథ తెలిసుండకపోవచ్చు. వాళీ హోతావై!

40 ఏళ్ళుగా స్నానంచెయ్యనిరోగి!

రాయపూర్‌కు చెందిన ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మన్‌మోహన్ గారికో కొత్త పేషెంటు వచ్చా డట ఆ పేషెంట్ అరవై యేళ్ళవాడట. కడుపు నొప్పిం బాధపడుతున్నానని చెప్పాడట. డాక్టరు వేసిన కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్తూ తనకు నలభై యేళ్ళక్రితం వో జబ్బు చేసిందనీ, వో డాక్టరుగారు తనను పరీక్షించి, నీకు జబ్బేమీలేదు. నువ్వు స్నానం చేయనంత కాలం హాయిగా రాయిలా వుంటావు అంతే అన్నారట, ఆ రోజు నుంచీ యీనాటివరకూ నలభై యేళ్లల్లో ఎన్నడూ ఒళ్ళు తడిపిన పాపానికి పోలేదనీ ఆ జర్మను కోళ్ళాగారు అన్నారట. స్నానం ఒంటికి చెడ్డదంటూరా! హమ్మోస్!

పదేళ్ళ బాలికకు కవలలు !

ఇండియానా విశ్వ విద్యాలయానికి చెందిన ఆసుపత్రిలో పదేళ్ల అమ్మాయి నొప్పులతో బాధ పడుతూ ఇద్దరు కవల పిల్లలను కన్నదట. డాక్టరు, గైనకాలజీ ప్రొఫెసరూ అయిన మున్సిక్ గారు పత్రికేయులకు ఆ తల్లిపేరు చెప్ప నిరా కరించి ఇద్దరు కవల పిల్లలూ ఖులాసాగా వున్నా రనీ, తల్లని ఆసుపత్రి నుంచి ఇంటికి పంపడం జరి గిందనీ, పిల్లల్ని రెండునెలలు అబ్జర్వేషనులో వుంచి తల్లికి అప్పగిస్తామనీ చెప్పారట ఇది వింత

ఫాలాక్షుని డైరీ

అయినా అతిశయంగాదని అయినప్పటికీ, 1930 ప్రాంతంలో ఒక ఆరేళ్ల పెరూవియన్ అమ్మాయి ఇద్దరు ఆడపిల్లలనుకన్నదనీ, అయితే ఆకాన్పుకు సిసేరియన్ ఆపరేషను చేయవలసి వచ్చిందనీ అన్నా రట. లోకంలో పదకొండేళ్ల అమ్మాయిలు కన డం వున్నదన్నారటాయన.

బ్రిటన్ కానుక!

బ్రిటను యూనియన్ హెల్త్ మినిస్టర్ మనదేశానికి కానుకగా 318 సంచారవైద్య శాలలను యిస్తున్నారట. ఈ 318 మొబైల్ మెడికల్ క్లినిక్‌లలోను అన్ని సౌకర్యాలూ అధునాతన పని ముట్లు వుంటాయట. ఇవి భారత దేశంలో సంచరిస్తూ వైద్య సౌకర్యాలు లేని వూళ్లకు సౌకర్యాల నందిస్తాయట. శుభం భూయాత్!



జుట్టుకు సిల్కువంటి మృదుత్వము
నిచ్చుటకు నైసర్గిక ఉపాయము

కుసుమ్స్వకి
షికాకాయ్

సౌందర్యపు సబ్బు–జుట్టు కొరకు

ఇందులో షీకాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము



Shilpi Ship 3/79 tel

హైదరాబాదు నోట్‌బుక్

హిందూ ధర్మంపై వేసవి పాఠశాల !

తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూధర్మ ప్రతిష్ఠాన్ పాఠశాల ఉపాధ్యాయుల కోసం హిమాయత్‌నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర వేదాంత వర్ధినీ సంస్కృత కళాశాలలో మే 15 నుంచి 29 వ తేదీ వరకు 15 రోజులపాటు వేసవి పాఠశాల నిర్వహించింది. ఈ పాఠశాలలో 60 మంది ఉపాధ్యాయులకు హిందూధర్మ శిక్షణనిచ్చారు. దేశంలోని ప్రముఖ విద్వాంసులు పలువురు శ్రీయుతులు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, కలచేడు శ్రీనివాసాచార్యులు కందాడై రామానుజాచార్యులు, చదువుదర్ల శేషాచార్యులు తిరుమల రామచంద్ర, మున్నగువారు ప్రత్యేక పరిశ్రమ చేసిన విషయాలపై ప్రసంగాలు చేశారు. శిక్షణపొందిన ఉపాధ్యాయ అభ్యర్థులకు సంస్కృతకళాశాలలోనే ఉచితవసతి భోజన సౌకర్యాలు కల్పించి 50 రూపాయలు విద్యార్థివేతనం కూడ ఇచ్చారు. ఈ వేసవి పాఠశాలకు దేవాదాయ శాఖ మంత్రి శ్రీ పి. వి. చౌదరి మే 15వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవానికి విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ రామచంద్రన్ అధ్యక్షత వహించారు. వేసవి పాఠశాల డైరెక్టర్, సంస్కృత కళాశాల ప్రిన్సిపాలు శ్రీ గొడవర్తి శ్రీరామమూర్తి స్వాగతం చెప్పారు. మే 29న జరిగిన ముగింపు సమావేశానికి న్యాయశాఖామంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు అధ్యక్షత వహించారు.

రామకృష్ణ మఠానికి చెందిన శ్రీ విరూపాక్షానంద ప్రసంగిస్తూ, అత్యున్నత తాత్త్విక జ్ఞానం సాధించిన హిందూమతానికి అస్పృశ్యత మచ్చవంటిదని, దానిని నివారించడానికి ధర్మ ప్రచారకులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. వేసవి పాఠశాలలో శిక్షణపొందిన వారికి యోగ్యతా పత్రాలు పంచిన మీదట కుమారి శోభారాజు అన్నమాచార్య కీర్తనలు గానం చేశారు.

అన్నమాచార్య సంగీత కళాకేంద్రం :

వాగ్గేయకార శ్రీ గరిమెళ్ల నరసింహారావు ప్రధానాచార్యులుగా సీతాఫల్‌మండిలో నెలకొన్న శ్రీ అన్నమాచార్య సంగీతకళా కేంద్రంలో సంగీతభూషణ డిప్లమాకు శిక్షణ ఇవ్వడంతోపాటు అన్నమాచార్య కృతులను కూడ బోధిస్తారు. ఈ కళాశాల నిధులకోసం మే 28న జరిగిన సాంస్కృతిక కార్యక్రమానికి అధ్యక్షతవహించిన శ్రీ ఇ. సత్యారావు శాస్త్రి ఈ సమాచారం తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగీతనాటక అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజు అన్నమాచార్య కృతులకు ఇతోధిక ప్రచారం కావాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో వంశీ ఆర్ట్ థియేటర్ బృందంలలిత సంగీతం శ్రావ్యంగా వుంది.


తుఫాను బాధితులకు ఇళ్లు :

మే రెండవవారంలో సాగరతీర ప్రాంతాలను ధ్వంసం చేసిన తుఫానువల్ల కూలిపోయిన ఇళ్లను మారుతుఫాను దెబ్బను తట్టుకోగల ఇళ్లను కట్టించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఇళ్లను నిర్మించడానికి ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పింది. ఈ సంవత్సరం ఈ కార్పొరేషన్ రెండు లక్షల ఇళ్లు నిర్మిస్తుంది.

ఉపశ్రుతి :

ఇదేమిటి న్యాయశాస్త్ర పరీక్షకు కూడా నోట్స్, చిన్నపరీక్షలకు గైడ్సులాగా? అని ఆశ్చర్యపోయాను ఒక పెద్దపుస్తకం చదువుతున్న న్యాయశాస్త్ర విద్యార్థి శ్రీ సంపత్కుమార చక్రవర్తిని చూచి. పరీక్షలకు నోట్సు ముఖ్యం. టెక్స్ట్ కూడ ఎప్పుడైనా చదివితే మంచిది అన్నారు ఆయన.

— తిరుమల రామచంద్ర


ఛాంపియన్ డిటర్జెంట్ కేక్!
1 అప్
మరింత తెల్లదనంతో మీకు విజయం!
మీకు డబ్బులో మరింత ఆదా!
1 up
అధిక తీవ్రంగా పని
చేసే నురగా, అధికంగా
తెలుపుచేసే పదార్థాలతో
శక్తి దాంతోనే శుభ్రతతో
పాటు తెల్లదనాన్ని
యిస్తుంది మీకు వన్-అప్.
దాంతో తెల్లవాటికి మరింత
తెలుపు, రంగువాటికి
మరింత మెరుపూ వస్తుంది
వన్-అప్, మరే యితర
డిటర్జెంట్ కేక్ కన్నా
తుంది. ఎందుకంటే,
1 UP
THE CHAMPION DETERGENT CAKE
తెల్లదనానికి మీ పాలిట ఛాంపియన్!
విట్కో లిమిటెడ్,

యువతలో 'మత్తు' మందుల అలవాటు ఎందుకు?

అవిభక్త కుటుంబ వ్యవస్థ నేటి యువతరానికి అంత క్షేమకరం కాదన్న విషయం బొంబాయిలోని టాటా సామాజిక విజ్ఞానశాస్త్ర సంస్థ జరిపిన ఒక సర్వేలో వెల్లడయింది.

సమిష్టి కుటుంబంలోని యువతకు లభించే స్వేచ్ఛా స్వాతంత్ర్యాల మూలంగా వారు మత్తు మందుల దుర్వినియోగానికి పాల్పడే అవకాశం ఎక్కువని ఆ సర్వే తెలియజేసింది– అంతేకాక, బొంబాయిలోని కాలేజి విద్యార్థులలో, నిర్లక్ష్యం చేయబడిన వారే ఈ మత్తు మందులని అలవాటు చేసుకుంటారన్న నమ్మకాన్ని కూడా వమ్ము చేసింది. పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకునే విద్యార్థులే తక్కువ మార్కులు తెచ్చుకునేవారి కన్నా ఎక్కువగా ఈ అలవాటు కలిగి వున్నారని ఈ పరిశీలనలో తేలింది.

కాన్వెంట్‌లు, పబ్లిక్ స్కూళ్ళు, మిలిటరీ పాఠశాలల్లో చదివే వారిలో ఈ అలవాటు ఎక్కువగా ఉండటు

వృత్తిపరమైన కోర్సులని అభ్యసించే వారికి తీరిక తక్కువగా వుంటుంది, కానీ వారిలోనే ఈ అలవాటు హెచ్చుగా కన్పిస్తోందట.

మత్తు మందుల దుర్వినియోగానికి ముఖ్య కారణాలుగా ఆసక్తి, ఏదో అనిర్వచనీయమైన అనుభూతికోసం ఆరాటం, సాహసం చేయాలన్న తపన, ఆ వయస్సులోనివారి ప్రభావం, తమకి యిష్టులైన సమ వయస్కుల గుర్తింపు పొందడంకోసం అన్నవి చెప్పుకోదగినవి.

బొంబాయి, ఢిల్లీ, వారణాశి నగరాలలో మత్తు మందులని దుర్వినియోగం చేసేవారి సంఖ్య జైపూర్, హైదరాబాద్, మదరాసులలో కన్నా రెట్టింపు ఉంటుందని ఈ సర్వేవల్ల తెలిసింది.

ఎవరి వల్ల?

మొత్తంమీద బొంబాయి, ఢిల్లీలలో తేలిన విషయం ఏమంటే: ధనిక వర్గానికి చెందిన విద్యార్థులలో ఈ మత్తు మందుల వాడకం పట్ల పెద్దగా ఆసక్తి కన్పించలేదు.

సమాజం ఆమోదించిన కొన్ని రకాల మత్తు మందుల వాడకం అనుకరణ కోసం గానీ, కుటుంబంలోని వారు, యితరులు, స్నేహితులు వాడటంవల్ల అలవాటవుతుంది.

గాఢమైన మత్తు పదార్థాల వాడకం కాలేజీలలో అలాంటి 'స్నేహ బృందం' ప్రభావం వల్ల సంక్రమిస్తుంది. పొగాకు, మద్యం పురుషులలో ప్రాధాన్యత వహిస్తే, స్త్రీలలో బాధా నివారణ ఔషధాలు ప్రముఖ పాత్రని నిర్వహిస్తున్నాయి- బహుశః బహిష్టు సమయంలో బాధలకు అవి బాగా పని చేయడం కారణం కావచ్చు. చాలా రకాల మత్తు మందుల విషయంలో పురుషులలో వయస్సుని బట్టి వాటి దుర్వినియోగం పెరుగుతూంటే, స్త్రీలలో తగ్గుతూ ఉండటం కనిపిస్తోంది.

ఐతే విదేశాలకన్న తక్కువ

ఈ మత్తు మందుల వాడకం పాశ్చాత్య దేశాలలో అంత 'దారుణం'గా మాత్రం మన దేశంలో లేదని ఈ సర్వేలో తేలింది. అమెరికా, కొన్ని ఆయిరోపా దేశాలు ప్రథమ శ్రేణి (ఎక్కువ) లో ఉంటే మన దేశం, శ్రీలంక, ద్వితీయ శ్రేణి (తక్కువ) లో ఉన్నాయి.

ఉత్తరాలు

(6వ పేజీ తరువాయి)

కథలు

ఈ వారం [8.6.79] పత్రికలోని లక్ష్మీప్రసన్న గారి పులికూతురు [illegible] ఉంది. దాని [illegible] ఎక్కువగా వున్నాయి. కథలసంఖ్య పెంచితే పత్రికకు మరికొంత బలము రావచ్చు.

[illegible] కృష్ణమూర్తి, తిరుచ్చిరాపల్లి.

* * *

1—6—70 నాటి వారం సంచిక చాల బాగుంది. కథల సంఖ్య [illegible] పైగా తీరు నాకు బాగానచ్చింది. ఇది ఒక పాంథశాల, సీరియల్‌కోసం వారం వారం ఎదురుచూస్తున్నాం. నా జీవితమే ఒకకథ, సత్యనారాయణ [illegible]. మంచులో [illegible] కథ బాగుంది.

పి.ఆర్. వాసుదేవరావు, సిర్పూర్— కాగజనగర్

* * *

పట్నమున్నాటి లక్ష్మీప్రసన్నగారి రచన పులికూతురు కథ మాకు ఎంతగానో నచ్చింది.

ఇంత చక్కటి సీరియల్స్, మరియు కథలు అందిస్తున్న రచయిత రచయిత్రులకు, మా హృదయపూర్వక అభినందనలు.

[illegible] రమేశ్‌రెడ్డి, [illegible]

ఈ వారము [8—6—79] ముఖచిత్రంను అలంకరించిన నటీమణి ప్రభగారు చాల బాగున్నారు. మరియు పులికూతురు కథ చాల బాగున్నది. పులికూతురు కథ రచించిన పట్నమున్నాటి లక్ష్మీప్రసన్నగారికి నా అభినందనలు.

పట్లోళ్ల సుధీర్‌రెడ్డి వికారాబాద్

సీరియల్

15—6—79 సీ [వా] ఆంధ్ర పత్రిక వారపత్రిక సంచిక చాలా బాగుంది. రాఖీరేఖలు ఇది ఒక పాంథశాల సీరియల్స్ ప్రతివారం మా హృదయాలను ఆకట్టుకుంటున్నాయి.

షేక్ అబ్దుల్ మన్నాన్ షేక్ దస్తగీర్ ఖమ్మం

* * *

ప్రభ ముఖచిత్రంతో వెలువడిన ఈవారం ఆంధ్రపత్రిక అత్యంత ప్రశంసనీయంగా వుంది సీరియల్స్ రెండూ ప్రగతిపథంలో ముందుకు సాగుతూ మమ్మల్ని బాగా అలరించాయి. బొమ్మల మహాభారతం చాలబాగుంది. పులికూతురు కథలో కొత్తదనం ఎంతైనా వుంది. వాస్తవానికి దూరం లేకుండా చేరువగానే వుంది. ధర్మపథం సైన్స్‌లో సరదాలు హైలైట్. ప్రచురించిన కార్టూన్స్ ఆనందాన్ని కలిగించాయి. రామలక్ష్మిగారి ప్రశ్నావళి శీర్షిక ఆసక్తికరంగా వుంది.

వై. హేమసుందర్‌రావు, హేమబిందు, డోర్నకల్.

తుఫాన్

1—6—79 నాటి ఆంధ్ర పత్రిక వారపత్రిక 5వ పేజీలో కోస్తాను కుదిపివేసిన "పెనుతుఫాన్, విపరీత నష్టాన్ని కలిగించిన "పెనుతుఫాన్" విషాద దృశ్యాన్ని చూసి చాల చింతిస్తున్నాము.


కె. జగన్నాథరాజు పంతులు, గ్రాజు (చీపురుపల్లి)

కార్టూన్

1.6.79 సంచికలో 45వ పేజీలో గల కందికట్లగారి కార్టూను జూన్ 79 సంచికఒకమాస పత్రికలోగల కార్టూను ఒకేవిధంగా యున్నవి.

ఎ. కరుణాకరరెడ్డి బషీరాబాద్

Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar Vijayawada-3 Editor S Radhakrishna



'కార్తీక దీపం'లో శారద, శోభన్

జి. వి. జి. పేజీ

కొత్త చిత్రాలు

పి. చంద్రశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. బలరామిరెడ్డి నిర్మించే ఈశ్వరి చిత్ర వారి వర్ణ చిత్రంలో రంగనాథ్, శరత్‌బాబు, నరసింహరాజు, ఈశ్వరరావు, మాదాల రంగారావు, త్యాగరాజు, రాజేన్‌బాబు, ఎస్. వి. రామదాసు, లత, కవిత, ఉమాప్రభ, హలం, పండరీబాయి పాత్రధారులు. భీశెట్టి రచయిత. ఇళయరాజా,

'హాంగ్ దొర'లో ఎలిజిబెత్



ఎం. సి. శేఖర్, పేకేటి రంగా, దండపాణి సంగీతం, ఛాయ, శిల్పం, కూర్పు నిర్వహిస్తున్నారు. జి. రెడ్డిశేఖర్ సహనిర్మాత.

చిత్ర నిర్మాణంలోని వివిధ శాఖల్లోనూ 16 ఏళ్ళకు పైగా అనుభవం గడించి, పి. పి. రెడ్డి వద్ద సహకార దర్శకుడు పని చేసిన మన్నెం రాధాకృష్ణ చిత్ర నిర్మాత అయ్యారు. సతీష్ అండ్ శిరీష్ మూవీస్ పతాకంలో ఏప్రిల్‌లో పాటల రికార్డింగ్, జూన్‌లో షూటింగ్ ప్రారంభమయ్యే వర్ణ చిత్రంలో కృష్ణ హీరో.

"శివకేశవులు" చిత్రం అనంతరం జి. సి. శేఖర్ దర్శకత్వంలో అడుసుమిల్లి లక్ష్మీకుమార్ నిర్మించే మారుతీ ప్రొడక్షన్స్ కొత్త వర్ణ చిత్రంలో మురళీమోహన్, మాధవి, రావుగోపాలరావు, గిరిబాబు, అల్లురామలింగయ్య, కె. విజయ ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. సత్యానంద్ సంభాషణలకర్త. చక్రవర్తి సంగీత దర్శకుడు.

"జుగ్ను, బరోద్, ఆజాద్" వగైరా విజయవంతమైన హిందీ చిత్రాలను నిర్మించిన దర్శక నిర్మాత ప్రమోద్ చక్రవర్తి తెలుగు తమిళ భాషలలో "గురు" అనే వర్ణ చిత్రాన్ని శివశక్తి ఫిల్మ్స్ పతాకంలో ప్రారంభించారు. "జుగ్ను" ఆధారంగా ఐ. వి. శశి దర్శకత్వంలో తయారయ్యే ఈ చిత్రంలో ధర్మేంద్ర, హేమమాలిని పాత్రలను కమలహాసన్, శ్రీదేవి ధరిస్తున్నారు. ఇళయరాజా సంగీత దర్శకుడు. ఛాయ, శిల్పం, కూర్పులను జయానన్ విన్సెంట్, మోహన, కె. నారాయణ్ నిర్వహిస్తున్నారు.

జానకి, ప్రభాకరరెడ్డి, ప్రసాద్‌బాబు, త్యాగరాజు, నూతన్‌ప్రసాద్, సత్యేంద్రకుమార్, చిట్టిబాబు, మాదాల రంగారావు, గీత, సత్యచిత్ర, సుధారాణి, జయమాల, మోహిని, జయమాలిని, ఎస్. ఎస్. రెడ్డి, నరసింహమూర్తి, నటిస్తున్న ఉమాకాంత్ ఆర్ట్ పిక్చర్స్ "ధనలక్ష్మి పిలిచింది' చిత్రాన్ని రాజవర్ధన్ దర్శకత్వంలో ఎన్. శంకరరెడ్డి బి. శంకరరెడ్డి, ఎం. పి. సుబ్బారెడ్డి, బి. వెంగల్ రెడ్డి నిర్మిస్తున్నారు. కథ : కొప్పిశెట్టి. మాటలు అప్పలాచార్య. గీతాలు : వీటూరి, ఆరుద్ర వేటూరి. సంగీతం : వి. శివారెడ్డి. శిల్పం అనంతరాం. ఛాయ : కె. ఎస్. రావు. కూర్పు గౌతమరాజు.


వీరాంజనేయ ఫిలిమ్స్ వారు పి. ఎస్ పాండురంగ సారథ్యంలో నిర్మించే వర్ణ చిత్రానికి వలంపురి, ఎస్. ఎం. ఆనంద్ దర్శకులు ఎస్. భూపతి నిర్మాత. ప్రవీణ, విజయవాణి రాజేష్‌కుమార్, టి. వి. సత్యనారాయణరాజు యూసఫ్‌ఖాన్, గ్రేసియన్ వగైరా నటవర్గం ఎం. దక్షిణామూర్తి కథకు నాగభైరవ మాటలు, పాటలు రాశారు. రాజ్‌కమల్ సంగీతం, ఎస్. ఆర్. కె. మూర్తి ఛాయ, కేశవన్ కూర్పు, దిలీప్ శిల్పం నిర్వహిస్తున్నారు.



'ముద్దుల కొడుకు'లో జయసుధ

"రామబాణం" అనంతరం వై. ఈశ్వరరెడ్డి, బి. యె., దర్శకత్వం వహించే చిత్రం భారతీ ఆర్ట్స్ వారి "సినిమా పిచ్చోడు". మే మొదటి వారంలో షూటింగ్ ప్రారంభమయ్యే ఈ నవ్వుల రంగుల చిత్రానికి అప్పలాచార్య మాటలు. చక్రవర్తి సంగీతం, నాయని మహేశ్వరరావు కూర్పు, సోమనాథ్ శిల్పం ఇతర ఆకర్షణలు. టి. రఘునాథ రెడ్డి నిర్మాత.

ఎన్. టి. ఆర్., తో తాతినేని రామారావు దర్శకత్వంలో జి. రాజేంద్రప్రసాద్ నిర్మించే శ్రీ వెంకటేశ్వరా మూవీ క్రియేషన్స్ వర్ణ



చిత్రంలో జగ్గయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, సిస్మడి, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, రాజ్‌బాబు, నాగేష్ ఇతర పాత్రధారులు.

ఎం. ఎస్. కోటారెడ్డి దర్శకత్వంలో కె. శంకరరెడ్డి నిర్మించే లీలావతి ప్రొడక్షన్స్ తొ వర్ణ చిత్రంలో చంద్రమోహన్ హీరో. జంధ్యాల రచయిత. పి. ఎస్. ప్రకాష్ ఛాయాగ్రాహకుడు.

"ఒక చల్లని రాత్రి"లో వేడి కన్నీళ్ళు

నిర్మల (మాధవి) దుఃఖాన్ని దిగమింగుకుంటూ, బెడ్‌మీద ఉన్న మూర్తి (చంద్రమోహన్)

'దొంగలకు సవాల్'లో కృష్ణ, జయప్రద



జి. ఏ. జి. పేజీ

దగ్గరికి వచ్చింది. "డాక్టరేమన్నాడు?" అని మూర్తి అడిగితే, "అంతా బాగుంది. ఈ రోజే ఇంటికి వెళ్ళొచ్చన్నాడు," అంది నిర్మల గుండె నిబ్బరం చేసుకొని. "నిజంగానా, నిర్మలా! నా కాళ్ళు బాగైపోయాయా? నేను మామూలుగా నడుస్తానా?" అంటూ దిగడానికి ప్రయత్నించిన మూర్తిని వారిస్తూ, "అప్పుడేనా? అంత తొందరపడితే ఎలా? నాలుగు రోజులు మెల్లమెల్లగా అలవాటుపడాలి, బావా!" అంది నిర్మల. "పోనీలే... ఇంటికెళ్తాంగా? అక్కడ నడుస్తాను. ఆ తర్వాత రెండు రోజులకల్లా ఆఫీసుకెళ్తాను. ఐదు గంటలు కొట్టీకొట్టకముందే వస్తాను. నీవు తలుపు తెరుచుకొని నాకోసం ఎదురు చూస్తుంటావు. నిర్మలా — అంటూ పరుగెత్తు కొచ్చి అమాంతం నిన్ను కౌగిలించుకుంటాను," అంటూ ఆమెను కౌగిలించుకున్నాడు. ఇంతలో నిత్యానందం (రామకృష్ణ) చక్రాల కుర్చీని తోసుకుంటూ వచ్చేసరికి ఇద్దరూ కౌగిలినుంచి విడిపోయారు. నిర్ఘాంతపోయిన మూర్తి "నిత్యా, ఏమిట్రా ఇది? ఈ వీల్ చేర్ ఏమిటి?" అన్నాడు. నిత్యానందం కళ్ళు తుడుచుకుంటూ, "నేను చేసిన పాపాన్ని నీకు జీవితాంతం గుర్తుచేస్తూ ఉండడానికి. నీకు నా కాళ్ళివ్వలేక ఈ చక్రాలిస్తున్నానా!" అన్నాడు. నిర్మల గొల్లుమంది. మూర్తి క్రుంగిపోయాడు.

శ్రీ వెంకటలక్ష్మి ప్రొడక్షన్స్ "ఒక చల్లని రాత్రి" వర్ణ చిత్రాన్ని కె. వాసు దర్శకత్వంలో డి. రామమోహనరావు నిర్మిస్తున్నారు. కొమ్మూరి సాంబశివరావు కథ ఆధారంగా ఆత్రేయ మాటలు, పాటలు రాశారు. మహదేవన్ సంగీత దర్శకుడు. కె. ఎస్. ప్రకాష్ ఛాయాగ్రాహకుడు. నిర్వహణ: జి. రాజేంద్రప్రసాద్.

శోభన్‌బాబు కొత్త చిత్రాలు

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో నిర్మాత టి. త్రివిక్రమరావు ఆగస్టు నుంచి ప్రారంభిం శ్రీ అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైసెస్ వా చిత్రంలోనూ, రాజా ఆర్ట్స్ పతాకంపై డి. వెంకటరామయ్య, త్రినాథ్ నిర్మించే హాస్యభరి చిత్రంలోనూ శోభన్‌బాబు హీరో.

'నరుడా ఏమి నీ కోరిక'లో ఒక సన్నివేశం

"ఐ లవ్ యు" చిత్రం ఏప్రిల్ విడుదల

ఎన్. భావనారాయణ సమర్పించే శ్రీ గౌరీ కంబైన్స్ "ఐ లవ్ యు" ఈస్ట్‌మన్ కలర్ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో బెంగళూరులో నిర్మించబడింది. చిరంజీవి, ప్రసాద్‌బాబు, సాక్షి రంగారావు, పి. ఎల్. నారాయణ, కాకరాల, ఫణికుమార్, పురుషోత్తం, సువర్ణ, పల్లవి, సత్యకళ, శివరంజని, జయవాణి, సుశీలానాయుడు పాల్గొన్నారు. గొల్లపూడి సంభాషణలు రాశారు. సత్యం సంగీత దర్శకుడు. సహదర్శకులు: జయదేవ్, రవీంద్రనాథ్. ఛాయ: రామారావు. దర్శకత్వం: వాయునందనరావు.



Rediffusion/R/887 TLd

జీవిత మాధుర్యం

[25వ పేజీ తరువాయి]

ఆ సాయంత్రం అరుణ రాకపోవడం చూసింది అరుణ వెంట అశోక్ తిరగటం గమనించింది ఏదో గొడవ జరిగుంటుందని గ్రహించింది వినోద్ ఏదేపనిగా తాగుతూండడం చూచింది అరుంధతి మెదడులో తళుక్కుమని ఓ ఆలోచన కల్గింది ఎన్నాళ్ళనుంచో ఎదురుచూస్తున్న సమయం ఆసన్నమయిందని అనుకుంది — పథకం వేసింది

బ్యాండు వాయిద్యం మొదలవగానే సుధాకర్, రాఘవన్ లేచి డ్యాన్సుకు తమ పార్టనర్లను వెతుక్కుంటూ వెళ్ళేరు అరుంధతి మెల్లగా వినోద్ వద్దకు వచ్చింది నవ్వుతూ పలకరించింది

''కమాన్ వినోద్ — నాకు పార్టనర్ లేదు డ్యాన్సు చేద్దాం రా — డియర్ !'' అని వినోద్ చేతిని అందుకుని పిలిచింది

'థాంకుయు ఫర్ ది ఆఫర్,'' అని వినోద్ లేచి అరుంధతి వెంట వెళ్ళేడు కాళ్ళు కాస్త తడబడ్డాయి — కాస్త తూలేడు

''ఏమయింది వినోద్ ?'' అరుంధతి కాస్త ఆందోళన వ్యక్తపరిచింది

''ఏమీ లేదు ఇవాళ డ్రింకు కాస్త ఎక్కువైంది అంతే,' అన్నాడు.

''అంతేనా,'' అ తే కగా అరుంధతి నవ్వేసింది తన పథకానికి దోహదంగా వినోద్ పరిస్థితి ఉండడం అరుంధతికి ఆనందం కలిగించింది

అరుంధతి డ్యాన్సులో కాస్త దగ్గరగా జరిగి వినోద్ భుజాన్ని పట్టుకుంది ఆమె మెత్తని, వెచ్చని వక్షోజాలు వినోద్‌కి తగులుతున్నాయి వినోద్ దృష్టి అంత నిలకడగా ఉండడంలేదు కాళ్ళు తను చెప్పినట్లు అంతగా వినడంలేదు సరాడాలేంది ఆనాడు అరుంధతి శరీర సొంపులు, వంపులు వినోద్‌కి మధురస్పర్శను కల్గిస్తున్నాయి

దూరాన్నుంచి అరుణ, అశోక్ డ్యాన్సు చేస్తున్నా చూపులన్నీ వినోద్, అరుంధతిలపైనే ఉన్నాయి సహజంగా చాలా బాల్‌రూమ్ డ్యాన్సులకు పరిమితమైన దూరంలో పార్టనర్స్ ఇద్దరూ ఉండి డ్యాన్సు చేస్తారు ఒకర్ని ఒకరు హత్తుకుని వినోద్, అరుంధతి డ్యాన్సు చెయ్యడం అరుణకు వికృతంగా తోచింది బాధ కల్గింది

అరుణ చాలా కాలంగా అరుంధతి మోహ దృక్కులు వినోద్‌మీద పడడం గమనిస్తూనే ఉం కాని ఇన్నాళ్ళూ మర్యాదకు భంగం వాటిల్లకుండా నేర్పుగా వినోద్ ఆమెకు దూరంగానే అరుణ చేరువలోనే ఉండేవాడు అట్లాంటిది ఈనాడు అరుంధతిని అంత దగ్గరగా తన చేతులో తీసుకోడం అరుణకు ఆశ్చర్యం, అసూయతో కూడుకున్న చిరుకోపం, బాధ కల్గేయి

'బహుశా నా పీడ ఈ విధంగా వదిలి దనుకుని, స్వేచ్ఛగా పై భామలతో వ్యవహరించడ మొదలెట్టేడు,'' అని మనస్సులో అనుక బాధపడజొచ్చింది అరుణ

మొదటి డ్యాన్సు అయిపోయింది పార్టనరు విడిపోయేరు కొందరు బార్‌వైపు దారితీసేరు బార్ ప్రక్క హాలులో ఉంది అరుంధతి వినోద్ చెయ్యి పట్టుకునే ఉంది

''వినోద్ - నా గొంతుక తడారిపోయింది ప్లీజ్ గెట్ మి ఎ డ్రింక్,'' అని బార్‌వైపు నడిపించింది

''ఏమి తీసుకుంటారు అరుంధతి ?''

''జిన్ ఫర్ మి — స్కాచ్ ఫర్ యు ''

''నో నో — నాకొద్దు ఇప్పటికే నా కాళ్ళు తడబడుతున్నాయి,'' అని సన్నగా నవ్వుతూ చెప్పేడు


''పోనీ ఛోటా పెగ్ తీసుకోండి కంపెనీ కోసం ''

''సరే నేనూ జిన్నే తీసుకుంటాను,'' అని రెండు పెగ్గుల జిన్‌కి ఆర్డరిచ్చి, ఆ రెండు గ్లాసులను బార్ నుండి అందుకుని ఒక గ్లాసును అరుంధతికి అందించి తనో గ్లాసును సిప్‌చేయడం మొదలెట్టేడు అరుంధతి మెల్లగా హాలుకు అటువైపున్న వరండావైపుకు వెళ్ళి ఆ పిట్టగోడకు ఆనుకుని నించుంది మెల్లగా జిన్ త్రాగుతూ, మక్కువగా వినోద్‌ని చూస్తూ వినోద్ ఆమె సరసనే నించున్నాడు ఈలోగా బ్యాండు రెండవ డ్యాన్సుకు మ్యూజిక్ మొదలెట్టింది సుధాకర్ అరుణతోను, అశోక్ రీనాబోస్‌తోను డ్యాన్సు చెయ్యడం మొదలెట్టేరు


అరుంధతి త్వరగా త్రాగేసి ఆ గ్లాసును హాలు ద్వారం ప్రక్కన వున్న టేబిలుమీద పెట్టేసి వచ్చి వినోద్‌తో అంది —

''వినోద్ ! నాకెందుకో చిన్న తలనొప్పి వచ్చింది ఇంటికి పోదామనుంది మావారు మా కారుని తీసుకుని విజయవాడ కేంపుకు వెళ్ళేరు మీకు కష్టం కాకపోతే నన్ను మీ కారులో మా ఇంటివద్ద డ్రాప్‌చేసి వస్తారా పావుగంటలో మీరు మళ్ళీ క్లబ్బుకి తిరిగి వచ్చేయవచ్చు — ప్లీజ్ ! ఈ రాత్రప్పుడు టాక్సీలో వంటరిగా ఇంటికి పోవడం కాస్త భయంగా వుంటుంది ''


వినోద్‌కి క్లబ్బులో మరి వుండాలనిలేదు తల విసురుతుంది కాళ్ళు తేలిపోతున్నాయి ఈ పరిస్థితిలో పూర్తిగా దృష్టి మందగించక మునుపే తనింటికి పోయి పడుకోవడం మంచిదను కున్నాడు సరే ఈమెను ఆమె బంగళాలో విడచి అక్కడనుంచి తనింటికి సరాసరి పోవచ్చునను కున్నాడు [ఇంకా వుంది]


సాటిలేని టీపొడి
బ్రూక్ బాండ్
3 రోజెస్
విశిష్టమైన నాణ్యత.
సరియైన వెలకి. చిక్కటి
మంచి డికాక్షన్
యిస్తుంది. మరియు
హెచ్చు కప్పుల టీ.
3 రోజెస్. యిదివరలో
మీరెప్పుడూ యిలాంటిది
రుచి చూసి ఉండరు.
Brooke Bond
3 ROSES
DUST TEA
Brooke Bond
3 ROSES
DUST TEA
SPECIAL QUALITY
నాణ్యతలో అగ్రత
సరియైన వెల

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక
పెట్టింది పేరు మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్,
హైద్రాబాద్-29కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి



RP-4160



మహిళలకై మరో పొదుపు పథకం!
మహిళా గ్రూప్ నెం-2.
మీ పొదుపు వరుసగా 7 నెలలు!
అనగా మొత్తం రు.150/- మాత్రమే!
మీ గెలుపు వరుసగా 70 నెలలు!!
మొత్తం బహుమతులు:
రూ. 8,06,000
శాఖలు ● సుల్తాన్ బజార్, హైదరాబాద్
● యల్లమ్మగుట్ట, నిజామాబాద్. ● గాంధీనగర్, విజయవాడ.
● నెమ్రారోడ్, కర్నూలు. ● పొదర్తి బిల్డింగ్స్, గుంటూరు
● ఏలూరు ● విజయనగరం ● ఖమ్మం ● బందరు
● గుడివాడ ● కొత్తగూడెం ● నంద్యాల ● మహబూబ్‌నగర్ ● అనంతపురం
● కామారెడ్డి ● నిర్మల్ ● ఇంకా ఇండియా అంతటా బ్రాంచీలు, ఏజెంట్లు.
గోదావరి
సేవింగ్ సిండికేట్
H.O. రాజమండ్రి.
DIMPLE DESIGNERS

కోటిగుణితం దివిదాయెత్తి

(18 వ పేజీ తరువాయి)

"ఒక్కనాటి టయింకెల్తే తప్పేటి?" ఎదురు ప్రశ్న వేశాడు అప్పలరాజు

"సొంత బండిలాగ మాట్లాడతన్నా వేటి?"

"నా సొంత బండేటి?" రెచ్చిపోయాడు అప్పలరాజు.

యిది యిలా చినికి చినికి గాలివాన అవుతుందేమోనని 'గుండెలుగ్గబట్టుకొని చూస్తున్నాడు రఘు

అప్పలరాజు రెచ్చిపోవడంతో కొంచెం వెనక్కి తగ్గాడు చెక్కరు

"బండి నీదీకాదు, నాదికాదు బండి తీసే ముందు బండిలోని టిక్కెట్లు సూడాలంటావా? నాలుగు టిక్కెట్లున్నాయి ఆ నాలుగిటితో టీ నీళ్ళపోతె ఆయిలు సొమ్మైనా రావాలంటావా?"

"ఆః! ఒక్క నాటికి కొంప మునిగి పోదులే"

"అప్పలరాజా! నీయవ్వారం నాకేం నచ్చలేదు ఈ వెలపొత్తుగా ఉన్నావు ఓనరుకి ఈ సంగతి సెప్పవలసొస్తది." అలా అప్పలరాజు ముందు మాట్లాడే ధైర్యం చెక్కరుకి లేక పోయినా తను ఓనరు తాలూకా మనిషినన్న ధీమాతో అన్నాడు చెక్కరు

ఎవరేం చెప్పినా వినేట్టు లేడు అప్పలరాజు యింజను ఆన్ చేసి విసురుగా గేరు మార్చాడు బస్సు కదిలింది అంత వరకూ ఏమవుతుందోనని ఆతృతగా ఉన్న రఘు మనసు తేలికపడ్డది చేసేది లేక మిగతా ముగ్గురు బస్సు ఎక్కారు అప్పలరాజు ప్రవర్తన వాళ్ళకేం అర్థం కాలేదు.

బస్సు వేగాన్నందుకుంది ఊరు చివర మలుపు తిరుగుతుండగా క్లీనరు బస్సు ఆపమని ఈల వేశాడు అయినా బస్సు ఆపలేదు అప్పలరాజు దాంతో వాళ్ళ ముగ్గురికీ ఉన్నమతులు పోయినాయి. ఊరి పొలిమేరల్లో ఉన్న దుర్గాలమ్మ గుడి దగ్గిర బస్సులు ఆగుతాయి. పూజారి వచ్చి అందరికీ పువ్వులు కుంకుమ యిచ్చి దక్షిణ వసూలు చేసుకుంటాడు. ఇది అన్ని బస్సులూ పాటిస్తున్న ఆచారం. దుర్గాలమ్మ అంటే అక్కడి వాళందరికి మంచి నమ్మకముంది ముఖ్యంగా ఆవూరి నుండి

బయలుదేరిన ప్రతీబస్సు ఖచ్చితంగా అక్కడ ఆగుతుంది పూజారి వచ్చి బోనెట్ మీద కుంకుమ బొట్టు పెట్టి డ్రైవరకి కుంకుమ యిస్తాడు అవూరి డ్రైవర్లందరికీ ఉన్న నమ్మకం అది అప్పలరాజు తన యిరవై రెండేళ్ల సర్వీసులో ఒక సారైనా తప్పి పోకుండా యింత వరకూ ఆ గుడి దగ్గర బస్సు ఆపుతూ ఆదేవిని మన సారా ధ్యానించు కొని బస్సు పోనిచేవాడు అటు వంటిది ఈ రోజు అక్కడ బస్సు ఆపకుండా లాగించాడంటే వాళ్ల ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది. ముందుకి ఏం జరగబోతున్నదోనని భయపడి పోయారు.

విపరీతమైన అప్పలరాజు ప్రవర్తన వాళ్ల ముగ్గురికీ అంతుపట్ట లేదు. బస్సుని కూడా రోజూ కన్నా మంచి స్పీడులో తోలుతున్నాడు. బహుశా, తన యిరవై రెండేళ్ల సర్వీసులో యింత జోరుగా బస్సు తోలడం యిదే మొదటి సారేమో ఎందుకు? ఏం ముంచుకు పోతున్నదని ఈకంగారో వాళ్ళకి అర్థం కాలేదు.

తరువాత ఏంజరిగినా, ముందు తన ధ్యేయం ఒక్కటే! ఎలాగైనా రఘుని రైలుకి అందించాలి. అదే ధృడనిశ్చయంతో బస్సు తోలుతున్నాడు అప్పలరాజు. అతడి దృష్టి అంతా రోడ్డుమీదే కేంద్రీకృతమై ఉంది. యాంత్రికంగా చేతులు స్టీరింగు మీదా, గేర్లు మీదా పని చేస్తున్నాయి

అప్పలరాజు తన గురించి ఎందుకింతగా తాపత్రయపడుతున్నాడో అర్థం కాలేదు రఘుకి. మనిషిలోని మంచితనం, ఉపకార బుద్ధి మొదటిసారిగా అప్పలరాజు లోనే చూస్తున్నాడు. అప్పలరాజు డ్రైవరుగా కాక తనని ఉద్ధరించడానికి వచ్చిన దేవుడిలా కనిపిస్తున్నాడు రఘు కళ్లకి అతడి మంచితనాన్ని సహాయాన్ని ఎలా భరించాలో అర్థం కాలేదు రఘుకి.

బస్సు రామభద్రపురం సెంటరులో రెండే రెండు నిముషాలాపి వెంటనే లాగించేశాడు అప్పలరాజు అప్పటికి బస్సులో పదమూడుగురు పాసంజర్లు ఉన్నారు రామభద్ర పురంలో రోజూ సుమారు పది పదిహేను నిముషాలు బస్సుని ఆపడం అలవాటు. బస్సు బయలుదేరిన నుండీ విపరీతంగా ఉంటున్న అప్పలరాజు ప్రవర్తనకి మిగతా వాళ్ళెవ్వ నోరు మెదలకుండా ఉండడం తప్ప ఏమీ అనలేకపోయారు. మెరు నిముషంలో బస్సు వేగాన్నందుకుంది.

మామూలు టైముకి కచ్చితంగా అరగంటన్నా ముందు వెళ్లాలి మామూలు టైము కన్నా అరగంట ముందు వెళ్లడమంటే మాటలతో పని కాదు. ఆ విషయం అప్పలరాజుకీ తెలుసు. అయినా అతనిలో అధైర్యం చోటు చేసుకోలేదు. ఎలాగైనా ఎనిమిది గంటలా పదినిముషాలకి విజయనగరం చేరిపోవాలి. యాక్సిలేటర్ని బలంగా అదుక్కి తొక్కేశాడు బస్సు బాణంలా రోడ్డుమీద దూసుకు పోతూంది.

మధ్య మధ్యలో పాసంజర్లు చేతులెత్తి బస్సుని ఆపుతున్నారు. అప్పలరాజు వాళ్ళనెవర్నీ చూడ్డంలేదు. బస్సు స్పీడు తగ్గించనూ లేదు. ఆగని బస్సు వైపు నిస్సహాయంగా చూస్తూ నిలబడి పోతున్నారు మధ్య మధ్యలో పాసంజర్లు.

మధ్యలో చాలా టిక్కట్లు పోతున్నాయి. బస్సులో టిక్కట్లు లేవు. చెక్కరుకి కోపం వచ్చింది. మానాపురం దగ్గరవుతుండగా అప్పలరాజు దగ్గరకి వచ్చాడు.

"అసలు నీ ఉద్దేశం ఏటి? బండిలో సూస్తే టిక్కట్లు లేవు. దారిలో టిక్కట్లు వస్తుంటే ఆపవు!" అడిగాడు అప్పలరాజుని.

"ఈవేల మనం బేగి ఎలిపోవాల!"

"ఎందుకేటి?" కోపంగా అడిగాడు చెక్కరు.

"ఏమంది" ముక్తసరిగా అన్నాడు అప్పలరాజు.


"అయితే ఒట్టి బండి తీసికెలిపోతావన్న మాట!, సువ్వ యిలగసేస్తే ఓనరుగతేటి? ఓనరుకి ఖవేల ఏటుంటాది? నోటికి మన్ను!"

"రోజూకి వందలు వందలు తింటున్న ఓనరు ఈ ఒక్కరోజుకి సచ్చిపోడులే!"

"అంతవరకు వచ్చిందన్నమాట నీ యవారం!, అదేటో రాత్రికి ఓనరు దగ్గరే తెలుస్తాను!"

మరి జవాబు చెప్పలేదు అప్పలరాజు. బండి తోలడంలో నిమగ్నమై పోయాడు. చేసేదిలేక తన సీట్లోకి వెళ్లి కూలబడ్డాడు చెక్కరు.

అప్పలరాజు తనకోసం చేస్తున్న ఈసాహసానికి అతడికి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు రఘు. తనమూలంగా అప్పలరాజు చిక్కుల్లో యిరుక్కుంటాడేమో!... వాళ్ల ఓనరుతో మాటపడవలసి వస్తుందేమో!... బహుశా ఉద్యోగం పోతే... ఆ ఆలోచనరాగానే రఘుకి మనస్సు చివుక్కుమంది. తన మూలంగా అప్పలరాజు చిక్కుల్లో యిరుక్కోవడానికి రఘు మనస్సు అంగీకరించలేదు. అప్పరాజువైపు చూశాడు. అతడేమీ ఆలోచిస్తున్నట్లుగాని భయపడుతున్నట్లు గానీ కనిపించలేదు. పరిసరాలు పట్టించుకోకుండా బండి తోలడంలో



తీసమైపోయాడు. చూస్తుండగానే బస్సు మానాపురం రైలు గేటు దాటిపోయింది.

ఆవేళప్పుడు ఆ లైనులో రైళ్ళేవీ లేవు గానీ గూడ్సు బళ్ళు ఉంటాయి. ఆ టైములో ఒక గూడ్సు బండైనా వచ్చి గేటు మూసుకుందంటే యింత శ్రమా వృధా అయిపోతుంది. యింతవరకు ఆ అనుమానం అప్పలరాజుకు లేకపోలేదు యిక యిప్పుడు రైలుగేటు దాటిపోవడంతో తేలిగ్గా శ్వాస పీల్చాడు అప్పలరాజు.

మానాపురంలో రెండు టిక్కెట్లు తీసుకుని గజపతినగరు వచ్చేసరికి ఏడు గంటల నలభై నిముషాలయింది. అంటే అప్పటికి పావుగంట ముందు రాగలిగాడు అప్పలరాజు. గజపతినగరంనుండి విజయనగరానికి కనీసం గంట పడుతుంది యిప్పుడు ముప్పావుగంటలో విజయనగరం చేరాలి. మళ్ళీ యాక్సిలేటర్ని అదుక్కి తొక్కేశాడు అప్పలరాజు. బస్సు పరుగు అందుకొంది. విజయనగరం దగ్గరవుతున్నకొద్దీ రఘు గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. మాటి మాటికీ చేతి వాచీ చూడసాగడు—

సరిగ్గా ఎనిమిదీ పదకొండు నిముషాలకి విజయనగరం అశోకాటాకీస్ జంక్షనుదగ్గర ఆగింది బస్సు నిజానికి అది బస్సు రావలసిన రూటు కాదు ఆతోవన వస్తే రైలు స్టేషను దగ్గర అని అలా తీసుకొచ్చాడు అప్పలరాజు.

"యింకా బండి రాలేదు! బేగెల్లు" అంత సేపూ ఒక్క బీడీ కూడా కాల్చని అప్పలరాజు ఆత్రంగా బీడీ నోట్లో పెట్టుకుంటూ రఘుని చూసి అన్నాడు.

అప్పలరాజుకి తనకృతజ్ఞత ఎలా తెలియజేయాలో తెలియలేదు రఘుకి నిజంగా తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించి యిచ్చినా అప్పలరాజు ఋణం తీరదేమో నని పించింది. గబుక్కున పర్సుతీసి రెండు పది రూపాయల నోట్లు అప్పలరాజు చేతిలో పెట్టబోయాడు

"నాకెందుకు? నీకు ఉద్యోగం ఒస్తే అదే చాలు!, టయిమయిపోతంది బెగెలిపో!" తొందర పెట్టాడు.

మరో సారి అప్పలరాజు మంచి తనం ముందు తలవంచుకున్నాడు రఘు అక్కడి నాలుగు ఫర్లాంగుల దూరంలో ఉన్న స్టేషనుకి రిక్షా మీదచేరుకొని టిక్కట్టు తీసుకొని ఓవరు బ్రిడ్జి మీద నడుస్తుండగా ఓవరు బ్రిడ్జి క్రింద రోకలి బండలా తాపీగా వచ్చి ఆగింది హౌరా మద్రాసు జనతా, 'టైము చూసుకున్నాడు రఘు. ఎనిమిది గంటల పద్దెనిమిది నిముషాలయింది ఆక్షణంలో రఘుకి తను ఐ. ఏ. యస్. పాసైపోయినంత ఆనందం కలిగింది.

ఆ తరువాత రఘు నిజంగానే ఐ ఏ యస్ పాసయ్యాడు ఈమాటలు కళ్యాణ్ నోటివెంట ఎంతో తృప్తిగా ఆనందగా వచ్చాయి.

ఆ రఘు మరెవరో కాదు... వింటున్నావా ... రఘుని నేనే...


ఆ అప్పలరాజు...

వింతకి భార్య పలకక పోవడంతో చెప్పడం ఆపి భార్య వైపు చూశాడు కళ్యాణ్. సుజాత చిరునవ్వు ముఖంతో నిద్ర పోతున్నది.


అప్పటి అప్పలరాజు రూపం యిప్పటికీ తన కళ్ళ ముందు మెదులుతూనే ఉంది. తను చనిపోయే వరకు అప్పలరాజు, అతడు చేసిన సహాయం గుర్తుంటాయి. అప్పలరాజు యిప్పుడు ఎలా వున్నాడో.. అలో చిస్తూ నిద్రలోకి జారిపోయాడు కళ్యాణ్

అప్పలరాజు యిప్పుడు ఉద్యోగం చేయడం లేదు. పెద్ద కొడుకుని ఇప్పుడు బి. ఏ. చదివించాడు ఎంత ప్రయత్నించినా ఎన్ని యింటర్వ్యూలకి వెళ్ళినా ఉద్యోగం దొరకడంలేదు. ఒకరోజు ఉన్నటుండి అప్పలరాజు కొడుక్కి ఉద్యోగం దొరికింది అలాంటిలాంటి ఉద్యోగం కాదు వెయ్యిరూపాయల జీతం. పొంగిపోయాడు అప్పలరాజు

అన్నిటికీ తెగించి తను ఆనాడు ఒక అబ్బాయిని రైలుకి అందించానన్న సంగతి ఎప్పుడో మరచిపోయాడు. ఆ అబ్బాయి వల్లే యిప్పుడు తనకొడుక్కి ఉద్యోగం వచ్చిందని కూడా తెలియదు. ఆ అబ్బాయే తన భార్య తరపు నుండి వచ్చిన రికమండేషను కూడా కాదని, అప్పుడెప్పుడో తను చేసిన చిన్న సహాయాన్ని గుర్తుంచుకొని తన కొడుక్కి ఉద్యోగం యిచ్చినట్టు అసలు తెలియదు. తను చేసిన చిన్న ఉపకారానికి ఈ విధంగా కోటిరెట్లు ప్రతిఫలం తనకు తెలియకుండానే లభించి "కోటి గుణితం దివి దాయేత్" అన్న ఆర్యోక్తి తనపట్ల నిజమైందని ఏమాత్రమూ తెలియదు అప్పలరాజుకి.



మీకు కావలసింది



భవిష్యత్తులో నిజమైన భద్రత

డబ్బును పలువిధాలుగా పొదుపు చేయవచ్చు భవిష్యత్తులో భద్రత, సుఖ సంతోషాలకోసం ఇప్పుడే మీ సంపాదనలో ఎక్కువ భాగం పొదుపు చేయడానికి వీలుగా కెనరా బ్యాంకులో పెక్కు పథకాలు ఉన్నాయి వివరాలకోసం సమీపంలో ఉన్న కెనరా బ్యాంకు బ్రాంచికి వెళ్ళి సంప్రదించండి వర్తమానంలో మీ కెట్టి కష్టం కలగకుండా చూస్తూ భవిష్యత్తులో మీ అవసరాలను తీర్చడానికి తగిన పొదుపు డిపాజిట్ పథకాన్ని ఎన్నుకోవడంలో మా మేనేజర్ మీకు మార్గ దర్శకుడుగా ఉంటారు

కామధేను: కేవలం కొద్ది మొత్తం డబ్బును కొన్ని సంవత్సరాల వరకు బ్యాంకులో వేయండి మొదట మీ పెట్టుబడికి వడ్డీ లభిస్తుంది ఆ తర్వాత మీకు వడ్డీపై కూడా మరింత వడ్డీ వస్తుంది ఈ ప్రకారం ఎనిమిది సంవత్సరాలలోనే మీ సొమ్ము రెట్టింపు అవుతుంది

బాలక్షేమ: ఒకానొక లక్ష్యంతో మీరు సొమ్మును పొదుపు చేస్తున్న సమయంలోనే మీ పిల్లలకుకూడా పొదుపుచేసే అలవాటు నేర్పండి చిల్లర డబ్బును దాచుకోడానికి కెనరా బ్యాంకు మీ కొక అందమైన సేవింగ్ బాక్సును ఇస్తుంది. నిర్ణీత సమయాలకు బ్యాంకువారు మీ ఇంటికే వచ్చి ఆ డబ్బును సేకరిస్తారు కాలక్రమేణా అది ఏ విధంగా వృద్ధి అవుతుందో చూస్తే మీకు ఆశ్చర్యం కలుగుతుంది.

నిత్యనిధి: ప్రతిరోజూ డబ్బును డిపాజిట్ చేయడానికి వీలైన పథకం ఇది రోజూ మీ ఇంటి దగ్గరకే వచ్చి 25 పైసల నుంచి సేకరించబడే మీ సొమ్ము కేవలం ఐదేళ్లలో మీకో పెన్నిధిగా సహాయపడుతుంది దినసరి సంపాదనగల డాక్టర్లకు, వర్తకులకు, దుకాణాల యజమానులకు, హోటళ్ల యజమానులకు ఇది చాలా అనుకూలమైన పథకం.

నిరంతర: ప్రతినెలా మీ వేతనంలో నిర్ణీత మొత్తం కెనరా బ్యాంకులో డిపాజిట్ చేయండి ఈ ప్రకారం ఎనిమిది సంవత్సరాలు చేస్తే మీ జీవితకాలం అంతకన్నా ఎక్కువ కాలానికి సరిపడు ఆదాయం లభిస్తుంది ఎనిమిదేళ్ళ తర్వాత బ్యాంకు ప్రతినెలా మీకు లోగడ మీరు నెల వాయిదా మొత్తాన్ని అంతకు ఎక్కువగాకూడా ముట్టజెబుతునే ఉంటుంది మీ మూలధనం మాత్రం తరగదు ఉద్యోగ విరమణ తర్వాత మీరు నిశ్చింతగా గడపటానికి ఈ నిరంతర పథకం ద్వారా ఇప్పుడే ప్రణాళిక వేసుకోండి.

GROWING TO SERVE · SERVING TO GROW · CANARA BANK

కెనరా బ్యాంక్

(భారత ప్రభుత్వ
సంపూర్ణ స్వామ్యంలోనిది)

తక్కువేమీ కాదు
ఏ డిపాజిట్ అయినా

maa CB7 Tel b—79

యోగ-భోగ

శ్రీవంమల



చలికి వణుకులా వరవళ్ళు, పరుగులతో వచ్చి ఆగింది గోదావరీ ఎక్స్‌ప్రెస్. అంతవరకు ప్రశాంతంగా వున్న సికిందరాబాదు స్టేషనులో ఎంత హడావిడి! పావుగంటాగే రైలిప్పుడే బయలుదేర తున్నంత ఆదుర్దా! రిజర్వేషనున్న వారు పెట్టెలు వెతుక్కొని లిస్టులో తమ పేరు చూచుకోడానికి కలదొక్కుంటాంటే, మామూలు పెట్టెలో ఒంటికాలు మీద నిలబడే జాగా దొరికితే తర్పించామనుకునే బీదా సాదా నెత్తిమీద బరువులతో, ఏడ్చే పిల్లలను గద్దిస్తూ మామూలు పెట్టెలు వెతికి పట్టుకోడానికి పరుగెడుతున్నారు. మధ్యలో సామాను ట్రాలీల రొద, తప్పుకోమని కేకలు, కాఫీ, టీ, ఫలహారాలమ్మే కుర్రాళ్ల కేకలూ, 'తప్పుకో' అంటూ మీద మీద కొచ్చే రిక్షాట్ళు, పండ్ల బండ్లూ, పుస్తకాల ట్రాలీలు – ఒకటే గందరగోళం! తాపీగా నడిచే రామనాథం, ఇలా లోగడ ఎంతో గాట్లో అదుర్దా పడినవాడే కాని ఈ రోజు తను ఫస్ట్‌క్లాసు బెర్తు రిజర్వు చేయించుకున్నాడు. 'జన్మానికో శివరాత్రి' అని నవ్వుకున్నాడు. ఆ సామెతలో కాస్త వేదన ధ్వని వుంది. "అప్పుడు జన్మానికో శివరాత్రయితేనేం, జన్మలో ఒక్కసారైనా ఏదైనా గొప్ప అనుభవం అనుభవమే! దాన్ని ఆనందంతో స్వీకరించాలిగాని ఒక్కసారేనా అని బాధ పడకూడదు" అనుకుంటూ తన కంపార్టుమెంటు తాపీగా వెతుక్కొని పెట్టెలో ప్రవేశించాడు. అదో రెండు బెర్తుల కూపే పెట్టె. మోసుకొచ్చిన కూలీ చేతిలో కొత్త రూపాయినోటు పెట్టి, వాడు పారేసిన నమస్కారం హుందాగా చిరునవ్వుతో స్వీకరించాడు. కూచునేముందు బెర్తును తడిమిచూచాడు. ప్రేమించిన స్త్రీ హృదయంలా మెత్తగా బాలా గలగలతలు పెట్టేస్తోంది. బెర్త్‌కు జారపడి కళ్ళు మూసుకొన్నాడు రామనాథం. తెలుగు విద్వాన్ పరీక్ష పాసయ్యి రెండు సంవత్సరాలు జిల్లా బోర్డులో చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా, ఉద్యోగం దొరక లేదు. పొట్ట చేతపట్టుకొని వచ్చిన తనను తెలంగాణా, తల్లిలా ఆదరించింది. నిజామాబాదు హైస్కూల్లో తెలుగు పండితుడుగా చేరిన తను క్రమంగా [illegible] ప్రమోషన్లతో హెడ్మాస్టరుగా రిటైరయ్యాడు. శేష జీవితాన్ని పవిత్ర గోదావరీ తల్లి పాదపద్మముల దగ్గర స్వంత వూరైన రాజమండ్రిలో గడపాలని ఆకాంక్షతో కోస్తా జిల్లాల [illegible] బయలుదేరాడు. భార్యాపిల్లలూ ముందే వెళ్ళారు. రిటైరయ్యే ముందు తన జీతం ఫస్టుక్లాసు ప్రయాణం చేసే స్థాయికి పెరిగింది. రిటైరయ్యాక స్వంత గ్రామం చేరడానికి ఖర్చు గవర్నమెంటు భరిస్తుంది. అందుకే ఇలా కించిత్ భోగమూ, జీవితంలో తొలిసారి ఆఖరిసారి!

ప్లాట్‌ఫారంమీద రద్దీ తగ్గింది. గోదావరి కూతకూసి మెల్లిగా కదిలి వేగం పుంజుకుంటోంది. సిగ్నల్ గజాల దూరం దాటకుండానే రెండుసార్లు కూసి ఒక్క కుదుపుతో ఆగింది. ఎవరో గొలుసు లాగివున్నారు. యిదో రకం నిరసనేమో దేశంలో! రైలు బయలుదేరేదాకా తెములక పోవడం ఎవరిచేతో రైలాపించి తాపీగా ఎక్కడం. కిటికీలోంచి బయటకు చూశాడు. దూరంగా పాతిక ముప్పదిమంది గుంపు తాపీగా కదిలి వస్తోంది, చేతిలో ఎర్రటి లైటుతో స్టేషను మాస్టరు దారి చూపుతున్నాడు. అంతే ఎవరో మంత్రో, ఎం. ఎల్. ఏ. గానో వచ్చు మాట! "క్రమశిక్షణ అందరూ జరపవలసిన పెద్దలే దాన్ని భంగం చేస్తుంటే మామూలు మనుష్యులను తప్పుపట్టడం న్యాయమా?" అనుకుంటూ రామనాథం నిట్టూర్చాడు. క్రమంగా గుంపు దగ్గరైంది. కొందరు పెద్ద ఆఫీసర్లు ముందు దారి చూపుతున్నారు. మధ్యన నెరిసిన పిల్లిగడ్డం, జడలు గట్టిన శిరోజాలు, నల్లని వర్ణంతో పాదాలదాకా కప్పిన తెల్లని అంగీలో ఒక స్వామీజీ హుందాగా పావుకోళ్లు టకటక లాడించుకొంటూ నడచివస్తున్నాడు. ఇరు

ప్రక్కలా వెనకావున్న వారందరూ ప్రముఖ పారిశ్రామిక వేత్తలో, ధనవంతులో, ఆఫీసర్లలాగో కనబడుతున్నారు. స్వామిమాటికి వంగి వంగి నమస్కరిస్తూ ఏదో చెపుతున్నారు. స్వామీజీ చిరునవ్వు నవ్వుతూ తలూపుతున్నారు. స్టేషనులోవున్న జనం, రైల్వే సిబ్బంది "స్వామీజీ! స్వామీజీ!" అనుకుంటూ వొంగి పాదాలంటడానికి వున్న పనులన్నీ వదిలి పరుగెత్తుకువచ్చి చుట్టూ మూగారు. స్వామీజీ చుట్టూవున్న పెద్దలు వారిని రానీకుండా చుట్టూ చేతులడ్డం పెట్టి ఆపుతున్నారు. యిదంతా తనకేమీ సంబంధం లేనట్టు నెమ్మదిగ ముందుకు సాగుతున్నారు స్వామీజీ. వింతగా చూస్తున్న రామనాథం ఎక్కిన పెట్టె ముందే ఆగరు స్టేషను మాస్టారు. గబగబా రామనాథమున్న కూపేలోకి ఎక్కాడు. వెనుక పదిమంది బిలబిలా లోపలికి జొరపడ్డారు. శిష్యుడొకడు రామనాథం సీటుప్రక్కన శుభ్రంగా దులిపి కృష్ణాజినం, దానిమీద మెత్తని దిండూ పరిచాడు. ఎక్కిన మిగతా పెద్దలు రామనాథాన్ని వింతగా చూడసాగారు. వారం రోజులు గియ్యని గెడ్డంతో పీక్కుపోయిన ముఖం, ఇస్త్రీ ఎరుగని నలిగిన మడతలతో కాస్త నాసి బొత్తాములు లేని ఖద్దరు చొక్కా ఎక్కడా కండలేని శుష్కించిన ఛాతీని బయట పెడుతూంటే, ? 'బిచ్చగాడు రాజప్రసాదములో బిఛానా పరిచి నట్టు'ని పించింది వారికి.

"ఎవరయ్యా నువ్వు?" అన్నాడో పెద్ద మనిషి అధికార స్వరంతో.

"ప్రయాణీకుణ్ణి."

"టిక్కెట్టు కొన్నావా! అసలు ?" అన్నాడింకొకాయన కోటలో నిండుగా వున్న పెద్ద మనిషి.

అదేదో పెద్దజోకైనట్టు అంతా నవ్వారు. స్వామీజీ ముఖారవిందంలో కూడా దరహాసం దోబూచులాడింది.

"చూడండి! మీరంతా చాలా పెద్ద మనుష్యుల్లా వున్నారు. ఒచ్చిన్ని రిజర్వ చేయించుకున్న మనిషి సాహసమ్యేనా నా పా శన చెసే అధికారం మీకెవరిచ్చారు ?" అన్నాడు రామనాథం చిరాకుగా.

"వారికి క్రింది బెర్తు, స్వామీజీకి పై బెర్తు రిజర్వయ్యాయి" అన్నాడు స్టేషను మాస్టారు వినయంగా.

తను పెద్ద అధికారిననే హోదా తగ్గకుండా, వినయం చూపిస్తూ చేతులు కట్టుకు నుంచున్న ప్రముఖుడు, "వాట్! స్వామీజీకి పై బెర్తా ? వీల్లేదు మేష్టారూ. మీరెట్లా బుక్ చేశారండి" అన్నాడు తీవ్రంగా.

స్టేషను మాష్టారు చేతులు నలుపుతూ "సర్! వారికి ముందు క్రింది బెర్తు రిజర్వయిందండి" అన్నాడు.

"అయితే మాత్రం ఎందుకు మార్చలేదు ?"

"వీరికి క్రింద బెర్తని టిక్కెట్టులో వ్రాశామండీ. వారి అనుమతి లేకుండా మార్చడానికి రూల్సొప్పవండి."

"అవతారమూర్తియైన స్వామీజీని రూల్సంటూ యిబ్బంది పెడతారా ? వీల్లేదు" అంటూ రామనాథంవైపు తిరిగి "మీరు పై బెర్తు తీసుకోండి" అన్నాడు అధికారస్వరంతో.

రామనాథానికి వళ్ళు మండింది. "కాస్త సర్దుకోండి సార్" అంటే వప్పుకొనేవాడే. కానీ యీ జబర్దస్తీ యేమిటి! అందుకే పెంకిగా "ఎందుకు నా బెర్తు మార్చాలినేను" అన్నాడు.

ఆగ్రహావేశంతో అధికారి ముఖం కందగడ్డలా తయారైంది. వేడి శ్వాస బరువుగా వచ్చింది. కోపం పట్టలేక "ఎవడవయ్యా నువ్వు ?" అన్నాడు.

"నీవంటి మనిషినే!"

"నేనెవరో తెలుసా ? తల్చుకుంటే నిన్నీ పెట్టెలోంచి బయట కీడ్పించగలను. నిన్ను నానాబాధలు లేకుండా చేయగలను." అన్నాడు ఆవేశంగా.

"శహభాష్! ధర్మాన్ని అధికారహోదాతో బంధించి, కోతి నాడించి నట్టాడించే ధర్మ ప్రభువులన్నమాట" అన్నాడు వెటకారంగా.

"ఏంకూశావ్!" అంటూ మీదకు రాబోయాడా అధికారి ఆవేశంగా.

"సాగి! ఆయన హోదా స్పష్టరు రాను నాదంగారు. వారివద్ద గనుపులున్నవారిప్పుడు మంత్రి పదవిలో ఉన్నారు. వీరంటే ప్రాణమిస్తారు. అనక మనం అబాస్ పాలవుతాం. కాస్త శాంతించండి." అన్నాడొకరు.

"హా! పిల్లకు పాఠం చెప్పాలి బతికే ఒక్క బడిపంతులకు ఏంగ పెంచిపోటు! యాసిస్తానా గాడా!"


"సార్! వీరు నిన్నే రిటైరయ్యారు" అన్నాడో అనుచరుడాలా.

స్వామీజీ చిరునవ్వు నవ్వుతూ "కూపస్థమండూకంలా అజ్ఞానంలో బ్రతికే అల్పజీవి! అతనితో మనకెందుకు" అన్నారు.

"చిత్తం! చిత్తం! తమ ఆజ్ఞ" అన్నారంతా. ఒక్కొక్కరే స్వామీజీ పాదాలు తాకి అపిలువందుకొన్నా. గులాబీలు స్వామీజీ పాదాల ముందుంచారు. వారు ప్రతిఒక్కరి శిరస్సునూ తాకి ఆశీర్వదించారు. అందరూ స్వామీజీకి నమస్కరిస్తూ దిగిపోయారు. కూతవేసిన గోదావరి భారంగా కదిలి క్రమంగా పరుగందుకొంది.

2

వింత ప్రముఖులలైనా తన పాద...



చెంతకాని ప్రక్కన చోటివ్వని అవతార పురుషుడైన స్వామీజీని, ఆయన ప్రక్క నిర్భయంగా కూర్చున్న ఒక్క బడిపంతుల్ని మోసుకొంటూ సమదర్శినియైన కాలవాహిని లా దూసుకుపోతోంది గోదావరి! అవతార పురుషుడుగా నమ్మి అడుగులకు మడుగులొత్తే ప్రముఖుల కంటే భిన్నంగా కనుపించే ఆ బక్కమనిషి చిత్రంగా కనుపించాడు స్వామీజీకి. మూర్ఖుడైన అజ్ఞానా? అఖండజ్ఞానా? స్వామీజీని కుతూహలం కదిలించింది. "ఎందాకా నాయనా?" అన్నారు.

"రాజమండ్రి స్వామీ."

"నేనూ అందాకానే. మన విభిన్న తత్వాలు చివరదాకా కలిసే సాగుతాయన్న మాట. సంతోషం."

"స్వామీజీ! మీరు క్రింది బెర్తు తీసుకోండి. నేను పైనానిమీద పడుకుంటాను."

"మరి యిందాక గట్టిగా ప్రతిఘటించావే."

"క్షమించండి స్వామీజీ! వారంతా మీ భక్తులే కావచ్చు. కానీ అహంకారంతో సాటి మనిషిని అవమానంగా చూస్తే సహించమంటారా?"

'వారంతా నన్ను అవతారమని కొలిచే భక్తులు నాయనా! నువ్వూ నన్ను గుర్తించి నందుకు సంతోషం,"

"క్షమించండి! నేనా ఉద్దేశంతో మీకు బెర్తు యివ్వటంలేదు. కష్టాలు సహించలేని సాటి మానవునికి కాస్త సాయపడదామనే నా అభిలాష."

"ఈ దేశంలో ఎందరో విజ్ఞులు, నాయకులూ, నాయకులే కాకుండా మామూలు ప్రజలు కూడా నన్ను అవతార మూర్తిగా గుర్తించి పూజలు చేస్తారు! నువ్వో విద్యావేత్తవు అసంఖ్యాకులైన బాలుర భవిష్యత్తుకు పూలబాట వేసిన ఆచార్యుడివి. సరస్వతిని హృదయ కమలంమీద నిల్పుకొన్న జ్ఞానివి! మరి మూర్ఖునిలా దేశమంతా గుర్తించిన నా దైవత్వాన్ని కించపరుస్తావేమిటి?"

"క్షమించండి స్వామీజీ! ఆ విషయాలు తర్కించి మిమ్మల్ని కించపరచి కష్టం కలిగించడం నా కిష్టంలేదు."

"ఫరవాలేదు నాయనా! నాకు కష్టం కలగదు. సర్వం త్యజించినవాడిని నాకేమి బాధ! అయినా నీవంటి వారి మనస్సు తెలుసుకోవాలని జిజ్ఞాస కలుగుతోంది."

"అయితే నేనేమి చెప్పినా ఆగ్రహించకూడదు."

"సరే."

"తమరు భగవదవతారమని మీ భక్తులు నమ్ముతున్నారు. మరి మీరూ నమ్ముతున్నారా?"

"అవును. నేను అవతారమూర్తినే,"

"మిమ్మల నవతారమూర్తిగా గుర్తింప చేసిన లక్షణా లేమిటి స్వామీజీ"

"నేను యవ్వనం ప్రవేశించే ముందే యిల్లు వదిలాను హిమాలయ గుహల్లో యోగుల నాశ్రయించి గురువులెన్నగ హంతో పాతికేళ్ళు సాధనచేసి అష్టాదశ సిద్ధులు సాధించాను. నేను విభూతి, మరేం కావాలన్నా నిమిషంలో తెప్పించగలను. వ్యాధులు నిర్మూలించగలను. మనశ్శాంతి కలిగించగలను. ఒకటేమిటి నేనేది కావాలన్నా చేయగలను. సంసార కూపంలోపడి రోగాలతో, బాధలతో, అలమటించేవారి నుద్ధరించటానికే తపస్సు వదలి లోకంలోకి వచ్చాను! నన్ను గుర్తించి అవతార మూర్తిగా భావిస్తున్నారు ప్రజలు."

"చాలా సంతోషం స్వామీజీ! అఖండ తపస్సంపన్నులైన మీ దర్శనం చేత నా జన్మ ధన్యమైంది. కానీ ఒక సందేహం."

"చెప్పు"

"భగవంతుడంటే ఎవరు."

"ఆ! భగవంతుని ఉనికినే శంకిస్తున్నావా?"

"క్షమించండి స్వామీజీ! అవతార పురుషులైన మీద్వారా విని తరిద్దామని."

"భగవంతుడు సకల చరాచర సృష్టికర్త! ఈ విశ్వాన్నంతటిని తన లీలలో నడిపించే శక్తి."

"ఏవో కొన్ని మహిమలు సంపాదించిన మీరా సర్వాంతర్యామి అవతార మంటారా?"

"మహిమలు ఆ మనిషి నవతారమూర్తిని చేయవా?"

"స్వామీజీ! ఆలోచించండి. ఆధ్యాత్మిక విజ్ఞానంలో మనదేశం ప్రపంచానికే మార్గదర్శి అని మనమంతా నమ్ముతున్నాం. సృష్టి రహస్యాన్ని మధించి, పరమాత్మ స్వరూపాన్ని, మానవుడా విశ్వంభరునిలో ఐక్యత చెందే సాధనలనూ, తరుణోపాయాన్నిసాధించి, వేదవేదాంగాల రూపంలో, భగవద్గీతగా, పురాణాలుగా సామాన్యుని కందుబాటులోకి తెచ్చిన మహాయోగులు, వశిష్ట, వైనతేయ, వ్యాసుల, మొదలైన వారి గురించి మీకునేను మనవి చేయనక్కరలేదు! తపశ్శక్తిచే సృష్టికి ప్రతిసృష్టి చేసే శక్తి సంపన్నులవటమే గాక, అనంత సృష్టిలోని అన్నిలోకాలను చుట్టివచ్చి వాటి స్వరూపాలను వర్ణించారు. కానీ వారెప్పుడూ తాము భగవదవతారమని చెప్పలేదు. అవునంటారా?"

"అవును."

"మరీకాలంలో ఏవో కొన్ని శక్తులు మాత్రం సంపాదించిన స్వామీజీలు, తాము చరాచర సృష్టినంతా నిండిన శక్తి స్వరూపుని అవతార మనడం న్యాయ మంటారా?"

స్వామీజీ మాట్లాడలేదు. కాసేపాలోచించి నెమ్మదిగా "మరి సంసార కూపంలో మగ్గే సామాన్యుల నుద్ధరించటానికి సన్యాసులు పూనుకోవటం తప్పంటారా?"

"స్వామీజీ! సంసారం కూపమా? ఆ మాట భగవత్ సృష్టికే అపచారం!"

"ఏమిటి మీరనేది."

"ఈ అనంత సృష్టి నాడించే సూత్రం

దర్శన

ఏమంత గొప్పకాదు —
అక్షరంలో 'సిరా' ని
సముద్రంలో 'అలల్ని' చూడటం;
ఒక చిన్న అక్షరంలో
జీవకోటియావత్ స్పందనల
ఆక్రందనల రెపరెపలు కనిపించీ,
ఒక మహా సముద్రంలో
తల్లి రొమ్ము తప్పిపోయిన పసిపాప
ఆర్తిల్లి మనసు వినిపించీ —
ఆ చూపు మహత్తరమైంది!
చూపు పగిలి, విస్తృత మైనప్పుడే ...
అరచేతిలో అరణ్యం కనిపించినా —
అరణ్యం, మెదడులో చిన్న సమస్య
అనిపించినా —

—నందిని సిధారెడ్డి

ప్రేమ! నిరంతరంగాసాగే సృష్టి కార్యానికి మూలం సంసారం. స్త్రీ పురుషుల భార్యా భర్తలుగా మానసిక శారీరిక అనుబంధంతో పరమాత్ముని అవధిలేని ఆనంద స్వరూపాన్ని అనుభవంలోకి తెచ్చుకుంటారు. స్త్రీ, పురుషులకిచేసే ఏకాగ్ర సేవలో భగవదంశలేదా? పిల్లల్ని లాలించి పెంచి పెద్దచేయు బాధ్యతలో భార్యా భర్తలు సృష్టికి జీవంపోసే పరమాత్మ స్వరూపులు; సంసారంలోని సుఖదుఃఖాలు, బరువు బాధ్యతలు, అనుభవించిన జీవి పుటం పెట్టిన బంగారంలా పునీతుడై పరమాత్మునికి దగ్గరౌతాడు. సంసారం సృష్టి కలకాలం సాగేందుకేర్పడిన పరమాత్ముని చిద్విలాసం! దాన్ని కూపమనటం అపచారం కాదా స్వామీ."

స్వామీజీ ఆలోచనలో పడ్డాడు. "అయితే మాబోంట్లు బోధించే అవసరం లేదంటావా నాయనా."

"ఎంతైనా వుంది స్వామీజీ! సంసారి సుఖదుఃఖాలనుభవిస్తూనే వాటికతీతుడుగా వుండాలి! డబ్బూ, హోదా, స్వార్థం పాశాలై మనిషిని బంధించి ఆత్మోన్నతికి అడ్డు కాకూడదు. భగవదంశ చరాచరసృష్టి అంతటా నిండివుందన్న సత్యం అనుభవంలోకి రావాలి. ముఖ్యంగా ప్రతి మానవునిలో పరమాత్ముని గుర్తించి చేయూత నివ్వాలి! మీవంటి స్వామీజీలు పరమాత్మ స్వరూపాన్ని తెలుసుకునే జిజ్ఞాస దారీతెన్నూ తెలియక చీకటిలో అలమటించే ఉన్నా సంసారులకు మార్గదర్శకులూ, కరదీపికలూ కావాలి. మనకు మహాత్ములు అందించిన యోగాభ్యాసం అందరికీ అందుబాటులోకి తెచ్చి ప్రచారం చెయ్యాలి. స్వామీజీ! ఏమేమో మాట్లాడాను క్షమించండి."

"నీ భావాలు నాలో జిజ్ఞాస రేకెత్తించాయి. ఇక విశ్రమిద్దాం నాయనా ప్రొద్దు పోయింది."

చీకటిని చీల్చుకుంటూ పరుగులు తీసే గోదావరి కడుపులో యోగీ, భోగీ సుషుప్తిలోకి జారిపోయారు.

3

బ్రహ్మాండం బద్దలైనంత ధ్వనీ, ఏదో మీదపడి నడ్డివిరిగిన బాధా, బయటకు త్రోసివేయబడ్డట్లు భావనా కలిగి జాగ్రదావస్థలోకొచ్చే రామనాథం మేధస్సు మరు నిముషంలో అంధకారంలోకి జారిపోయింది.

ఏదో దళసరి తెరల వెనుక మసక మసకగా తెలివి మెల్లగా కదలసాగింది. వళ్ళంతా భరింలేని బాధ. కాలూ చెయ్యీ ఆడించినా కదలటంలేదు. మెల్లిగా మబ్బు తెరలు క్రమంగా మాయమయి మనిషి జాగ్రదావస్థలోకి వచ్చాడు. బరువుగా ఉన్న రెప్పల్ని తాటించి తెరిచాడు. ముందు మసకగా ఉన్నా క్రమంగా చూపు వచ్చింది. ఏకధాటిగా కారే కన్నీరుని తుడుచుకోకుండా, మీదకు వంగి "ఏమండీ! నేనండీ. మీ జానకిని, గుర్తుపట్టారా?" అనే అర్థాంగినీ, బిగపట్టిన దుఃఖంతో జేవురించిన ముఖాలతో మంచం చుట్టూ నిలబడి ఆదుర్దాగా చూచే యిద్దరు కొడుకులూ, కోడళ్ళూ

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు తిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

యోగి భోగి

దృష్టిపథంలో కొచ్చారు. మంచం పక్క కూలబడి తల కోటికానించి దుఃఖించే కుమార్తె గీత కనబడింది. మెల్లిగా చెయ్యెత్తి "దాహం" అని సంజ్ఞ చేశాడు.

తెలివొచ్చిందని అందరూ సంబర పడ్డారు. పెద్దకొడుకు తలక్రింద చెయ్యేసి మృదువుగా, మెల్లిగా కాస్త ఎత్తి గ్లూకోజు నీళ్ళు చెంచాతో పట్టించాడు. కాస్త త్రాణ వచ్చి ప్రాణం కుదుటపడింది. హీన స్వరంతో "నే నెక్కడున్నాను" అన్నాడు.

"రైలుకు ప్రమాదం జరిగింది నాన్నగారూ! మీరు విజయవాడ ఆస్పత్రిలో ఉన్నారు. రెండు రోజులనుండి స్పృహలో లేరు" అన్నాడు పెద్దకొడుకు.

అంతలో డాక్టరు యింజక్షనుతో వచ్చాడు. ఆయన ముఖం చూసి "ప్రసాద్" అన్నాడు.

"అవును మాష్టారూ! నేనే. నెల క్రితం హౌస్ సర్జను ముగించి రైల్వే ఆసుపత్రిలో డాక్టరుగా చేరాను. మీ ఆశీర్వాదం కోసం వద్దామనుకున్నాను. యిలా స్థితిలో మీ దర్శనం అయింది మాష్టారూ" అన్నాడు ఉబికే కన్నీరాపుకోలేక. భరించలేని బాధతో మాట రాలేదు. ప్రసాద్ యింజక్షను యిచ్చాడు. గీత అయిన నాగు జ్వరంతో కాలే కణతలమీద అద్దుతోంది. కొడుకు లిద్దరూ నెమ్మదిగా కాళ్ళు వత్తసాగారు. కోడళ్ళిద్దరూ నెమ్మదిగా విసనకర్రతో విసరసాగారు. తనచేతిని రామనాధం చేతితో బిగించి పైట చెరుగుతో ముఖం మీద పట్టిన చెమటను మృదువుగా వత్తసాగింది భార్య జానకి. ఇంజక్షను ప్రభావంవల్ల పదినిముషాలలో బాధ భరించే స్థాయి కొచ్చింది. చేతికి తగిలించిన బాటిలులో గ్లూకోజు రక్తంలోకిచేరుతుంటే కాస్త సత్తువ వచ్చింది. కళ్ళు తెరిచి చుట్టూ పరికించారు రామనాధం. అంత మంది తనకోసం ఆదుర్దాపడుతుంటే ఆనందంతో నవ్వొచ్చింది. చూపులు ఆనంద్ కేసి తిరిగాయి. డాక్టరు ముఖంలోని నిరాశ, నిస్పృహ రామనాధం తీక్షణ దృష్టిని దాటిపోలేదు.

"ప్రసాద్! నువ్వు నాకు వైద్యం చేయడం నా అదృష్టమోయ్." అన్నాడు.

ప్రసాద్ మాట్లాడలేదు ముఖం తిప్పుకున్నాడు.

"ప్రసాద్! నేనెప్పుడూ సుఖదుఃఖాలు సమానంగా స్వీకరించే తత్వం అలవరచుకున్నాను. చావూ; జీవితంలో ఒక భాగమేనని, దాన్ని చిరునవ్వుతో స్వీకరించాలనిచెప్పేవాడిని, గుర్తుందా?"

"వుంది మాష్టారూ."

"వేదాంతం కేవలం మాటలకే పరిమితం కాకూడదు. పరిస్థితి నెదుర్కొనే ఆత్మ స్థైర్యం ఉండాలి, చెప్పు ప్రసాద్. నా పరిస్థితేమిటి?"

"నా నోటితో చెప్పలేను మాష్టారూ!" అన్నాడు ముఖం చేతులతో కప్పుకొని.

"కష్టసుఖాలు జీవితంలో భాగం నాయనా, చెప్పు నే తట్టుకోగలను."

"ఎలా చెప్పను మాష్టారూ?"

"యీ మాష్టారు మాటెప్పుడూ కాదన లేదు నువ్వు. యిప్పుడు వ్యతిరేకిస్తావా నాయనా?"

"అంతమాటనకండి మాష్టారూ! నా నోటితో చెప్పలేని బాధ! మీ నడుం విరిగిపోయింది. నా ప్రాణం పోయినా మిమ్మల్ని దక్కించుకొందును, కాని భగవదేచ్ఛముందు నేనశక్తుణ్ణి మాష్టారూ" అంటూ ఆయన పాదాలు పట్టుకొన్నాడు.

అందరూ పెద్దగా రోదించసాగారు. ఒక్కక్షణం కళ్ళు మూసుకొని "జానకీ! మనది ముప్ఫయియేళ్ళ సహచర్యం! పిల్లలూ, మీరంతా నా శిక్షణలో పెరిగారు. పుట్టాక మరణం తప్పదు. కళ్ళు తుడుచుకోండి. నిగ్రహంచూపి యీ జీవిని ప్రేమతో సాగనంపండి! ప్రసాద్ నువ్వు డాక్టరువి. గుండె నిబ్బరం నువ్వు చదివిన మొదటి పాఠంలే" అన్నారాయన.

అంతా మౌనంగా నిలబడ్డారు.

"మీ అందరి అనురాగం, సేవ పొందడం నా భాగ్యం! నన్ను చిరునవ్వుతో సాగనంపండి. నిరాహారాలు మాని బెంబేలు పడక, నా ప్రక్క కూర్చుని దైవధ్యానం చేస్తూ ప్రశాంతంగా వీడ్కోలివ్వండి! అమ్మా! గీతా!" అన్నాడు భారంగా.

"ఏం నాన్నా."

"నిన్నో యింటిదాన్ని చెయ్యకుండా పోతున్నాననే బాధ. అయినా ప్రాణాల

వయ్యావు నీ భవిష్యత్తు నువ్వే తీర్చిదిద్దుకోవాలి వచ్చే ప్రావిడెంటు ఫండులో దాని పెళ్ళి జరిపించండిరా" అన్నాడు కొడుకులతో.

"అలాగే" అన్నారిద్దరూ.

"మాష్టారూ! నా మనసులోమాట యిప్పుడీ పరిస్థితిలో చెప్పవలసి రావటం దురదృష్టం! గీతను గురించి మీరు బెంగ పెట్టుకోకండి. గీతను నేను ప్రేమించాను. పెళ్ళి చేసుకొంటాను."

రామనాథం కళ్లు మెరిశాయి 'గీతా! నీకిష్టమేనా?" తలూపింది గీత.

"నా మనస్సు ఆనందసాగరంలో మునకలేస్తోంది. ప్రసాద్! నా ప్రక్కన స్వామిజీ వుండాలి కైలలో. ఆయనేమయ్యారు?"

ప్రసాద్ వేలితో గది మూలకు చూపించాడు. మెల్లగా తల త్రిప్పి చూశాడు. చాప మీద మూలుగుతూ పడున్నారాయన. ఈగలు ముసురుతున్నాయి. బాధతో కన్నీరు కారుతోంది. ఒక నర్సు విసురుగా వచ్చి యింజ

యోగి భోగి

క్షను గుచ్చి వెళ్ళింది. స్వామిజీ రామనాథాన్ని, ఆయన కుటుంబాన్ని అసూయతో చూస్తున్నట్లనిపించింది.

"ప్రసాద్ ఆయన పరిస్థితేమిటి?"

"మీదీ వారిదీ ఒకే పరిస్థితి మాష్టారూ."

రెండు నిముషాలు కళ్లు మూసుకొన్నారాయన. మెల్లగా తెరిచి "ప్రసాద్! ఈ కాలంలో కావలసినవి మామగారిని 'కట్నం అల్లుళ్ళ హక్కు!' కాని కాబోయే మామగారిగా, నా కోరిక తీరుస్తావా నాయనా?"

"నా ప్రాణం యిచ్చైనా చేస్తాను! చెప్పండి."

"ఏంలేదు, స్వామీజీ చిన్నతనంలోనే సన్యసించిన మహాత్ముడు! సంసార జీవనంలోని మాధుర్యం, భార్యాపిల్లల అనురాగంలోని ఆనందం ఎరుగడు. యీ ఆఖరు ఘడియల్లో నువ్వూ, గీతా ఆయనకు స్వంత పిల్లల్లా సేవ చెయ్యాలి. ఆ ఆనందములో తేలిపోతూ ఆయనాత్మ పరమాత్మను చేరాలి."

విస్తుపోయారందరూ, "మరి మీ మాట?!"

"నాకు మిగతా వాళ్ళందరూ లేరూ," ఆయనకో మంచం ఇప్పించు, ఇది నా చివరి కోరిక!"

"తప్పకుండా మాష్టారూ! మీ విశాల హృదయానికి నా జోహారు." అంటూ ఏర్పాట్లు చకచకా చేశారు

యోగి, భోగి మంచాలు పక్క పక్కనే వేశారు. స్వామిజీకి రాత్రింబవళ్ళు స్వంత పిల్లల్లా సకలోపచారాలు చేశారు. ప్రేమలోని మధురానుభూతిని, అనుబంధంలోని అనురాగాన్ని, బాధలన్నీ మరిచి అనుభవిస్తూ స్వామిజీ ఆఖరు క్షణంలో రామనాథం చేయి పట్టుకోగా, యిద్దరి ఆత్మలు జంట విహంగాల్లా ఎగిరిపోయాయి.

రామ్కో సిద్ధాంతం:

పైకి పోయేవి, పైనే వుంటాయి

అపార్థం చేసుకోకండి న్యూటన్‌గారూ!
రామ్కో ఆస్బెస్టాస్ సిమెంట్ కప్పుల విషయంలో మాత్రం,
భూమ్యాకర్షణ సిద్ధాంతం తల్లక్రిందులుగా పనిచేయాలని విశ్వసిస్తున్నాం.

గట్టి నాణ్యతా చర్యలు మరియు ఆధునిక తయారీ విధానాల వలన రామ్కో రేకులు చిరస్థాయిగా నిలచిపోగలవు. ఎక్కువ బారాన్ని సహించే శక్తి. తక్కువ నీటిని పీల్చుకోవటం. ఆమ్ల, క్షార పదార్థాల చర్యకు తట్టుకోవటం. అతి తక్కువ ఖర్చు. ఇంకా ఎన్నెన్నో.... అసలు సంగతి ఏమిటంటే, రామ్కో రేకుల క్రింద హాయిగా వుండొచ్చు. ఒకసారి రామ్కో రేకులను వేస్తే, అవి అక్కడే వుంటాయి.

సదరన్ ఆస్బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్. 739, అణ్ణా శాలై, మద్రాసు 600002.

కార్యాలయాలు బెంగళూరు
విజయవాడ • హైదరాబాదు
కొచ్చిన్ • పూనె
ఫ్యాక్టరీలు
ఆర్కోణం
(తమిళనాడు)
కరూర్
(కర్ణాటక)



Ramco

ఆస్బెస్టాస్ సిమెంట్ రేకులు మరియు ఇతర పరికరములు

ACIL SAC 9 TE 79


హైదరాబాదు నోట్‌బుక్

హైదరాబాద్‌లో సబ్‌వేలు :—

జంటనగరాలలో పాదచారుల రాకపోకలకోసం సబ్ వేలు వీధుల నిర్మించనున్నట్లు మునిసిపల్ వ్యవహారాల శాఖా మంత్రి మార్చి 22వ తేదీన విధాన పరిషత్తులో ప్రతిపక్ష నాయకుడు శ్రీ రోశయ్యకు సమాధానం చెప్పారు. ఈ సబ్ వేల నిర్మాణం ఎప్పుడో జరగాల్సింది. సబ్ వేల వల్ల ఒకసారి ట్రాఫిక్కు పీడచాలావరకు తొలగిపోతుంది. ఆబిడ్స్, గోలీగూడ, చార్మినార్, రవీంద్రభారతి, నారాయణగూడ, కాచిగూడ చౌరస్తా, మొజంజాహి మార్కెట్, నాంపల్లి, సుల్తాన్ బజార్ చౌరస్తా, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ద్వారకా హోటల్, సెక్రెటేరియట్ల వద్ద ముఖ్యంగా ఈ సబ్‌వేలు అవసరం. పిటికంటె ముందు తక్కిన ప్రాంతాలలో ఫుట్‌పాత్‌లను సరిచేయడం అవసరం. ఏ ఫుట్‌పాతూ నడవడానికి వీలుగా ఉండదు. లేచిన బండలమధ్య కత్తులమీద సాము చేసినట్లు నడవవలసి ఉంటుంది. బిర్లా దేవాలయానికి వెళ్ళే కొత్త జూం దేవాలయం సమీపంలోనే నౌబత్ పహాడ్ దారిలో పున్న ఇళ్లనుంచి వచ్చే మురికి కాలువ వైతరణిని దాటిపోవలసివుంటుంది. పెద్ద పెద్ద బంగళాల వారే తమ బంగళాల మురికి నీటిని వీధులలోకి వదులుతున్నప్పుడు మురికి పేటల వారి సంగతి చెప్పక్కర్లేదు. రిజర్వు బ్యాంకివైపు నుంచి బిర్లా మందిరానికి వచ్చేవారు అక్కడి మురికివాడలోని ఇండ్లనుంచి మెట్ల మీదికి ప్రవహించే మురుగు నీటిని తొక్కుకుంటూ రావలసిందే. పూరి అందానికి, ఆరోగ్యానికి ఇవన్నీ మారకాలని అధికారులకు తెలియదా? తెలుసు. తెలిసే ఉపేక్ష. తెలుగు వారికి ఉన్న గొప్ప గుణాలలో ఒక్కటి ఉపేక్ష. ఏం కొంపమునిగింది? ఏమవుతుందిలే! అంత మాత్రానికే వస్తావా? ఇలాంటి సూక్తులు ఉపేక్షా జనయిత్రి ప్రసాదించేవే. ఉపేక్ష వైయక్తిక జీవితంలోలాగే జాతి జీవితానికీ హానికరం. అధికారులలో ఈ భావం మరింత ప్రమాదకరం. ఉపేక్ష అప్పుడప్పుడు మిత్రుడు, గృహలక్ష్మి సంపాదకుడు చదువుల రామచంద్రయ్య 1936 లో వ్రాసిన ఒక గొప్ప కథ 'ఉపేక్ష' జ్ఞాపకం వస్తుంది. ఎవరేమి చెప్పినా, ఎన్ని చెప్పినా, ఎంత చెప్పినా, దున్నపోతు మీద వాన కురిసినట్లే కొన్ని కొన్ని జాతులకు.

భాస దినోత్సవం :—

ప్రపంచ సాహిత్యంలో భాసుడొక గొప్ప వ్యక్తి. రెండువేల ఏళ్లనాటి వాడయినా, నేటికూడా ఉపకరించవలసిన, నవనవోన్మేషశీలంగా వ్రాసించి రూపకాలు రచించాడు. ఇతివృత్తాన్ని రామాయణ భారత భాగవత, జానపద గాథల నుంచి స్వీకరించినా, అవసరమయితే మూలాల విరుద్ధంగానూ సవరించాడు. విషాదాంతాలు వ్రాశాడు. ఎవరు నాయకుడో అని కొట్టుకు చచ్చే ఆలంకారికులకు బుద్ధి చెప్పే విచిత్రనాటకాలు రచించాడు. నాయికా నాయకుల ప్రవేశమే లేని నాటకాలూ ఉన్నాయి అతనివి. ఇక పాత్ర చిత్రణ, సంవిధానచాతురి అపూర్వమయినవి. భాష సరళాతి సరళం. ఇట్టి మహాకవిని సంస్మరించడానికి సుర భారతీ సమితి 25వ తేదీన సారస్వత పరిషత్తు హాలులో భాస దినోత్సవం జరపడం ఎంతో ఔచిత్య పూర్ణం. భాసుని గురించి సురభారతి సంప్రదాయం ప్రకారం సంస్కృత, ఆంగ్ల, ఆంధ్రాలలో ప్రసంగించిన వారు భాసుని గొప్పతనాన్ని స్పష్టపరిచారు. ప్రారంభంలో సుర భారతి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లెల శ్రీరామచంద్రుడు స్వాగతం పలికిన తర్వాత ముఖ్య అతిథిగా విచ్చేసిన టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజరు శ్రీ హనుమంతచౌదరి ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతికి మూలమయిన సంస్కృత భాషను ప్రతి భారతీయుడు గౌరవించి అధ్యయనం చేయవలసిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర శాఖలో రీడర్ డాక్టర్ వి. కణ్ణన్ సంస్కృతంలో అనర్గళం ప్రసంగిస్తూ, భాసుని ప్రాచీనత్వాన్ని సోదాహరణంగా నిరూపించారు. ఆంగ్లంలో ప్రసంగించిన కేంద్ర ఆంగ్ల విదేశ భాషాధ్యయన సంస్థ ఆచార్యులు డాక్టర్ ఇందుశేఖర శాస్త్రి ఆంగ్లంలో ప్రసంగిస్తూ భాసుని భాష సరళము, పాత్రలు సహజాలు అని అన్నారు. డాక్టర్ జె. కమలా రమణరావు తెలుగులో ప్రసంగిస్తూ భాసుడు నాటక నాయిక రీతులను ప్రవేశపెట్టినందుకు విదర్శకులు ఒక్క ప్రతి నాటకము చాలునన్నారు. భాసుప్రతిమ చూసిన, ఆ ఉచిత్య నాటక సంప్రదాయాలను ఉల్లంఘించినవాడనీ అని అన్నారు. సుర భారతి అధ్యక్షులు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి ధన్యవాదాలతో ఉత్సవం సమాప్తమయింది.



తెలుగు అకాడెమీ దశమ వార్షికోత్సవం:—


తెలుగు అకాడెమీ దేశంలోని అన్ని అకాడెమీల [illegible]. పది సంవత్సరాల అత్యల్ప వ్యవధిలో స్నాతక, స్నాతకోత్తర పరీక్షలకు పాఠ్య పుస్తకాలు, సమగ్ర వ్యాకరణంతో నిర్మాణం తెలుగు లిపిలో గిరిజన భాషల తయారీ వంటి గొప్ప పనులు చేసింది. దాదాపు 500 పుస్తకాలు ప్రచురించింది. ఇంకా ఎన్నో పథకాలు చేపట్టిన అకాడెమీ దశమ వార్షికోత్సవం మార్చి 27వ జరిగింది. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరుపుతూ, తెలుగు వారు భాషా రాష్ట్రాల ఏర్పాటుకు పోరాడారేగాని, తెలుగు భాషాభివృద్ధికి అంతగా కృషి చేయడం లేదని విచారం ప్రకటించారు. అకాడెమీ తక్కిన సంస్థల సహాయంతో కృషి కొనసాగించాలన్నారు. అకాడెమీ అభివృద్ధికి కృషి చేసిన విద్యా శాఖ మాజీ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు, డాక్టర్ సి. కృష్ణారావు, సి. ఎస్. శాస్త్రి, గంటి జోగి సోమయాజులు, అకాడెమీ మాజీ డైరెక్టరు డాక్టర్ పి. ఎస్. ఆర్. అప్పారావుకు ముఖ్యమంత్రి మెమెంటోలు బహూకరించారు. అధ్యక్షత వహించిన విద్యాశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బి. కృష్ణ అకాడెమీ సేవను ప్రశంసించారు. అకాడెమీ విద్యా స్థాయి సంఘం అధ్యక్షుడు డాక్టర్ మోటూరి సత్యనారాయణ ప్రాంతీయ భాషల అభివృద్ధి అవసరమని సూచించారు. అకాడెమీ డైరెక్టర్ శ్రీ ఎన్. వెంకటస్వామి ప్రారంభంలో స్వాగతం చెప్పారు.

జర్నలిస్టుల కాలనీకి శంకుస్థాపన:—

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మార్చి 28వ ఉగాదినాడు జూబిలీ హిల్స్ ప్రాంతంలో జర్నలిస్టు కాలనీకి, లెజిస్లేటర్ల కాలనీకి, శంకుస్థాపన చేస్తూ ప్రతి జిల్లాలోను 25వేల



THE INSTITUTE OF ENGLISH STUDIES
ఆంగ్ల భాషాబోధక సంస్థ,
మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాకం, మదరాసు-600 034
(వళ్లువరుకోటము ప్రక్కన)
16 ఏండ్ల వయస్సునకు పైబడినవారు
ఒకే సంవత్సరములో
ఆంగ్లములో
సంభాషించుటకును, పరిచయముచేసికొనుటకును తపాలా ద్వారా
ప్రశాంతి సమయములో
ప్రారంభమునుండి కాని • లక్ష్యాలక్షణ పరిశోధన పద్ధతిలో కాని
ఇంగ్లీషు
నేర్చుకోవచ్చును.
రత్నఖచితమైన
భవనమందు
అంతటనూ దీపములు
వెలుగగా,
కాపురము గతరాత్రి పిన జంటతో జరిపిన ప్రేమ సల్లాపములను చెట్టుకొమ్మ చివర ఒదిగి నెమరు వేసికొనుచున్నది.
ఈ అద్భుత దృశ్యమును కనులార గాంచుటకు నిదురలెమ్ము ఓ లలనా!
ఓ లలనా నిదురలెమ్ము!
అంబ పలుకు
జగదంబ పలుకు
అయ్యగారికి
ఒక మంచి
మాట చెప్పు.
అమ్మగారికి
ఒక మంచి
మాట చెప్పు
మీ నాలుకపై ఒకే సంవత్సరంలో
సరస్వతి నాట్యమాడుతుంది.
ఈ అంబ వాక్కు అసత్యంకాదు అసత్యంకాదు.
25 పైసల తపాలాబిళ్ళతో
వెంటనే వ్రాయండి.
G. SHANMUGASUNDARAM, Principal



ప్రాచీన ప్రభుత్వం — పన్నులు

విదేశీయులు దేశాన్ని నిరంకుశంగా పాలించేవారనీ, ప్రజాస్వాతంత్ర్యం ఉన్న ప్రభుత్వమే సరియైనదనీ, అప్పుడు అందరికీ స్వాతంత్ర్యం ఉంటుందనీ అందరూ ఎరుగుదురు. ముప్ఫయి ఏళ్ళపైబడింది, మనం స్వాతంత్ర్యం అనుభవిస్తూ.

స్వాతంత్ర్యం రావడానికి ముందు కొందరు తెలియనివారు స్వాతంత్ర్యం వస్తే టిక్కెట్లు లేకుండా ప్రయాణాలు సాగించవచ్చుననీ, డబ్బు ఇవ్వనక్కర్లేకుండానే అన్నీ దొరుకుతాయనీ తప్పు అభిప్రాయంతో ఉండడంలో ఆశ్చర్యం లేదు. దేశాన్ని రాజులు పాలించినా, విదేశీయులు పాలించినా, ప్రజాప్రతినిధులే పాలించినా — ఆ ప్రభుత్వం ధనం లేకుండా సాగదు. ప్రజలవల్ల డబ్బు తీసుకుంటేనే ప్రభుత్వానికి డబ్బు వస్తుంది. ప్రభుత్వం ప్రజలవల్ల డబ్బు రాబట్టడానికి ఉపాయాలాలోచిస్తుంది. వాటిలో పన్నులు వసూలు చెయ్యడం ముఖ్యమైనది.

ప్రజలకు ఎక్కువ సౌకర్యాలు కలిగించే ఉద్దేశంతోనే అనుకోండి. స్వతంత్రభారతంలో కూడా పన్నులకు లోటులేదు. ప్రతిసంవత్సరం అవి పెరుగుతూనే ఉంటాయి. స్థిరమైన నిర్ణయం ఉండదు.

ప్రాచీన కాలంలో రాజులు ప్రజాపాలకులుగా ఉన్నప్పుడు కూడా పన్నులు ఉండేవి. వాటిలో మార్పులేని పద్ధతి ఉండేది. వస్తురూపంగా గాని, ధనరూపంగా గాని వచ్చే ఆదాయంలో ఆరవవంతు పన్నుగా అందరూ రాజునకు ఇవ్వవలసినదే! దీనికి తిరుగులేదు. హెచ్చింపుగాని తగ్గింపుగాని లేదు.

అడవులలో తపస్సు చేసుకుంటున్న మునులుకూడా, తమ వనం ఉన్న దేశపు రాజునకు — తమ తపఃఫలంలోని ఆరవవంతు ధారపోసేవారు. ఆటవికులు అడవులలోని ఫలసాయంలో ఆరవవంతు ఇచ్చేవారు. ఈ విషయంలో మోసం జరిగేదికాదు. పన్ను తీసుకుంటున్న ప్రభువు ప్రతి ఒక్కరి రక్షకూ బాధ్యత వహించేవాడు. అలా రక్షించకపోతే ఎదురు తిరిగేవారు. అప్పుడూ ప్రజలకు స్వాతంత్ర్యం లేకపోలేదు.

ఉత్తానపాదుని పుత్రుడు ఉత్తముడు రాజ్యం చేస్తున్న కాలంలో, అతని నగరంలో సుశర్మ అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. ఒకనాటిరాత్రి అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో అతని భార్యను ఎవరో అపహరించి తీసికొని పోయాడు. సుశర్మ మర్నాడు రాజువద్దకు వచ్చి, సంగతి చెప్పి ఆమెను తెచ్చి తనకు అప్పగించాలన్నాడు. "నీ భార్య ఎలా ఉంటుందో నేనెరుగను. ఆచూకీ కొంచెమయినా తెలియకపోతే ఎలా వెతికేది?" అన్నాడు రాజు. "అది నాకు తెలియదు. నీకు ఆరవవంతు పన్ను ఎందుకు కడుతున్నాం? మమ్మల్ని రక్షిస్తావనేకదా? ప్రజారక్షణ బాధ్యత నీదేకదా!" అని ప్రశ్నించగా రాజు మారు మాటాడక సర్వసాధనాలతో రథం సిద్ధపరచి అడవికిపోయి — ఎలాగైతేనేమి తన బాధ్యతను నెరవేర్చుకొని, బ్రాహ్మణుని భార్యను అతనికి అప్పగించాడు. అప్పుడు ప్రభువుల దర్శనం అందరికీ సులభమే! పనులూ జరిగేవి.

పన్నులు తీసుకుంటున్నవారు ప్రజల కష్టసుఖాలను గమనించాలి. పూర్వకాలంలో అలా జరిగేది. రాజులే పాలకులైనా ప్రజలు తమకుగల హక్కులను అనుభవిస్తూ ఉండేవారు. ఆ హక్కులు న్యాయమైనవిగా రాజులూ భావించేవారు.

ఇళ్ళు నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జర్నలిస్టుల కాలనీకి అన్ని సౌకర్యాలూ కలిగిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉందన్నారు. లెజిస్లేచర్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ రోశయ్య, జర్నలిస్టుల తరపున దక్కన్ క్రానికల్ డిప్యూటీ సంపాదకులు శ్రీ నాగేశ్వరరావు, మున్సిపల్ శాఖామంత్రి శ్రీ వి. నాగేశ్వరరావు, హుడా అధ్యక్షుడు శ్రీ ఎం. బాలయ్య ప్రసంగించారు. కొత్త కాలనీకి 'భాగ్యనగర్' అనే పేరు పెట్టాలని మంత్రి శ్రీ గంగారెడ్డి సూచించారు.

హైదరాబాద్ నోట్ బుక్

ఉగాది వేడుకలు:—

జంట నగరాలలో పెక్కు సంస్థలు ఉగాది వేడుకలు జరిపాయి. గ్రీన్‌లాండ్స్‌లో జరిగిన ఉగాది ఉత్సవంలో పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం జరిగాయి. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ హిందువులు ముస్లిములనుండి సమూహ ప్రార్థనా పద్ధతిని అలవరుచుకోవాలని, కంచి కామకోటి శంకరాచార్యులవారు తనకు సెలవిచ్చారని దానిని తిరుపతిలోని హిందూ ప్రతిష్ఠాన్ వంటి సంస్థలు వ్యాప్తి చేయాలని అన్నారు. వేద ప్రచారం అవసరమన్నారు. శ్రీ ఉప్పులూరి గణపతి శాస్త్రి వేదాశీర్వచనంతో ఉత్సవం ప్రారంభమయింది. శ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి పంచాంగ శ్రవణం జరిపారు.

ఉపశ్రుతి:—

"తమకు ద్రవాలు ఏవి ఇష్టం?" అని అడిగారు డాక్టర్ తూమాటి దోణప్పను ఒక సమావేశంలో ఒకరు. "స్వామి, ఆయన సజ్జనులు, ద్రవాలూ, ఉపద్రవాలూ ఏవీ ఆయనకు గిట్టవు" అన్నారు ఆ ప్రశ్న విన్న డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ.

— తిరుమల రామచంద్ర

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



"ముద్దుల కొడుకు" లో నాగేశ్వర రావు